| **Telugu Literary Association :** | | |
| Essay Writing Competition : | I Prize : | G. Anil Kumar |
| | II Prize : | K. Sridhara Rao |
| Consolation Prize : | | K. Bhimeswara Rao |
| Elocution Contest : | I Prize : | K. Bhimeswara Rao |
| | II Prize : | J. Vema Reddy |
| **Hindi Literary Association :** | | |
| Essay Writing Competition : | I Prize : | S. Anil Kumar |
| | II Prize : | R. Raja Ram Mohan Rao |
| Elocution Contest : | I Prize : | S. Anil Kumar |
| | II Prize : | K. L. Narasimha Rao |
| **Mathematics and Science Association :** | | |
| Science Quiz : | I Prize : | P. Parthasarathi & Team |
| | II Prize : | D. Appa Rao & Team |
| **History, Economics, Politics & Commerce Association :** | | |
| Essay Writing Competition : | I Prize : | P. Raja Kumar |
| | II Prize : | K. S. N. Prasad |
| **Planning Forum :** | | |
| Essay Writing Competition : | I Prize : | V. Badarinath |
| | II Prize : | K. S. N. Prasad |
| Quiz : | I Prize : | M. Soundara Rajan & Team |
| | II Prize : | Y. Rama Gopal & Team |
| **Dramatic Association : Cultural Week :** | | |
| English Drama : | | |
| Jeeves & the hard-boiled egg : | I Prize : | Anoop V. Ambrose |
| Telugu Drama : Chairman : | I Prize : | P. V. Subrahmanyam |
| | II Prize : | C. Rama Mohana Rao |
| Hindi Drama : Beemar-ka-Ilaz : | I Prize : | Ch. Radha Krishna |
| | II Prize : | M. V. R. Gupta |
| Mono-Action : | I Prize : | T. Sylvester Rao |
| Divasasanam : | I Prize : | T. Sita Rama Rao |
| | II Prize : | K. Siva Prasad |

**College Day :**

| | | | |
|---|---|---|---|
| OPERATION 999 : | | I Prize : | K. Chandra Mohan |
| MANCHU TERALU : | | I Prize : | V. Ramachandra Rao |
| | | II Prize : | N. Choudary Babu |
| | | SPECIAL PRIZE : | K. Bhupathi Raju |

**Art Exhibition :**

| | | | |
|---|---|---|---|
| PORTRAITS : | Pencil : | I Prize : | Lal Bahadur Sastri by Ch. D. V. Choudary |
| | | II Prize : | J. F. Kennedy by K. Balaiah |
| | Pen and Ink : | I Prize : | Tagore by A. Dhanamjayudu |
| | Water Colour : | I Prize : | Ram Mohan Roy by D. Appa Rao |
| LANDSCAPE : | Water Colour : | I Prize : | G. Venkatramaiah |
| SKETCHES : | Pencil : | I Prize : | V. Muralidhar |
| | | II Prize : | M. Mahaboob Basha |
| | Pen and Ink : | I Prize : | K. Balaiah |
| | | II Prize : | V. Muralidhar |
| HUMAN FIGURES : | Water Colour : | | Ch. D. V. Choudary |
| CARTOONS : | Pen and Ink : | | V. Muralidhar |
| PHOTOGRAPHS : | Scenery : | I Prize : | M. L. Narayana |
| | | II Prize : | P. Lakshmana Rao |
| SCULPTURE : | Human Figure : | I Prize : | B. S. Appa Rao |

## OLD BOYS' ASSOCIATION AWARDS

**Scholarship to the final year degree student,** who besides excelling in studies, is outstanding in other respects also – ( Rs. 200 ) – awarded to M. Soundara Rajan, III B. A.

**Prize for Good Conduct** to a dayscholar of any class – awarded to G. Rajendra Kumar, P. U. C.

**The P/O Gopinatha Rao Memorial Prize** for the most deserving N. C. C. Cadet during 1967-68 — awarded to Cadet W. O. D. S. Thomasiah.

# REPORT OF THE PHYSICAL EDUCATION 1967-68

*Mr. President, Ladies and Gentlemen,*

I am happy to place before you the Report of the Physical Education Department for the year 1967-68. At the beginning of the year Rev. Fr. Alphonse Miranda, S. J., was appointed President of Games. I welcome him to this Department. I am grateful to Rev. Fr. Principal for the guidance he has given me during the time he was acting President. As usual we started our activities in the month of July. The following players were nominated Captains and Vice-Captains for the various games this year.

| | *Captain* |
|---|---|
| 1. Cricket | N. David |
| *Vice-Captain :* | N. Bose Babu |
| 2. Hockey | A. B. Hoyle |
| 3. Volley-ball | K. George Peter |
| 4. Basket-ball | M. Vasundara Rao |
| 5. Foot-ball | P. K. S. Suvisesham |
| 6. Badminton | Md. Hyder Ali |
| 7. Kho-Kho | M. George |
| *Vice-Captain :* | K. Vasudeva Rao |
| 8. Athletics | N. Samuel Prasad |
| 9. Tennis | P. Pardha Saradhi |
| 10. Table Tennis | V. Jagannathan |
| 11. Weight Lifting | V. Umamaheswram |

P. K. S. Suvisesham of III U. C. was elected as General Captain.

We participated in the Hari Hara Prasad Memorial Hockey Tournament conducted at Guntur and we lost the match in semi final against a team from Kurnool. We entered the Ranga Raya Basket Ball Tournament and were eliminated in the first round. We entered the Vijayawada Cricket League Tournament and we have come up to the finals. I hope that we emerge the winners. Besides these tournaments our college played a number of friendly matches in and around Vijayawada in Basket Ball, Foot Ball, Volley Ball, Hockey, Cricket, Kho-Kho and Table Tennis.

We conducted a Coaching Camp in Cricket in our college for three weeks from 21-10-1967 to 10-11-1967 under Sri R. V. S. Rama Rao, N. I. S. Cricket Coach, who came from the Andhra University, Waltair. With all his experience he was able to give good tips to the 45 students who attended the camp. There was excellent response from both seniors and juniors. Our youngsters especially profited much by this camp, because they were all in the initial stages of cricket. We hope these youngsters will grow up soon and win laurels for this college.

A number of players of our college represented the Andhra University in various games this year. H. Deva Rajan was selected to represent the Andhra University in Table Tennis. G. Singaiah was selected both for the Andhra Ranji Trophy team and the Andhra University Cricket Team (of which he was also Captain.) H. Rama Swamy, N. Bose Babu and J. Narendra Nath were selected both for the Andhra Junior State Cricket Team and the Andhra University Cricket Team. D. G. K. Varma was selected for the Andhra University. S. Ramana was selected as Stand-by. P. Bhimeswara Rao and N. Samuel Prasad were selected to

represent the University in Hockey, while K. Vasudeva Rao, M. George and Y. Gopichand were selected to represent the University in Kho-Kho. Vasudeva Rao was nominated Captain of the Andhra University Kho-Kho Team.

We conducted the Andhra University Cricket selections on 7th, 8th and 9th December, 1967, on our college grounds. After a week's coaching camp in the campus the team left for Mysore to play against Karnataka University in the South Zone Inter-University Cricket Tournament. Mr. P. Rayanna accompanied the team as coach and Manager. Owing to their over-confidence and poor fielding, Andhra University lost the match by 56 runs, even though it had a very good batting and bowling side.

Our college participated in Foot Ball, Basket Ball, Volley Ball, Hockey, Cricket, Kho-Kho, Tennis, Table Tennis and Shuttle Badminton in the Andhra University 'C' Zone tournaments conducted at National College, Machilipatnam from 31st November to 5th December, 1967.

We lost Foot Ball and Shuttle Badminton in the first round. Our Foot Ball players have not been given ample opportunity to practise because the Cricket team monopolises the same ground for practice. From next year onwards when the new Cricket ground is ready the Foot Ball team will be able to prove their real worth.

We were runners up in Basket Ball and Tennis at the zonal level and winners in Cricket, Hockey, Volley Ball, Kho-Kho and Table Tennis. This shows that our college students are no book worms but have the necessary ability and skill in games.

We participated in the Krishna District Tournaments in Kho-Kho and Hockey. We were winners in Kho-Kho and runners-up in Hockey.

The Inter-Zonal University Tournments have still to take place in the last week of January and first days of February. We are looking forward to coming out as university champions at least in some games.

## The following is the list of Ist and IInd Place winners in sports in the year 1967 - 68

### SENIORS

| *Event* | *Ist Place* | *IInd Place* |
|---|---|---|
| 100 mts. | N. Samuel Prasad | S. Shariff Ahamad |
| 200 mts. | N. Samuel Prasad | S. Shariff Ahamad |
| 400 mts. | S. Shariff Ahamad | S. B. R. N. Rao |
| 800 mts. | A. Hoyle | S. Shariff Ahamad |
| 1500 mts. | S. Shariff Ahamad | E. John Suryodayam |
| 5000 mts. | E. John Suryodayam | S. Shariff Ahamad |
| 110 mts Hurdles: | N. Samuel Prasad | S. Shariff Ahamad |
| 400 mts. Hurdles: | S. Shariff Ahamad | N. Samuel Prasad |
| Long-Jump: | S. B. R. N. Rao | N. Samuel Prasad |
| Hop-Step & Jump: | N. Samuel Prasad | M. B. J. R. K. Prasad |
| High Jump: | G Mohana Rao | K. George Peter |
| Pole Vault: | N. Samuel Prasad | D. Venkateswarlu |
| Shot-put: | H. Rama Swamy | N. David |
| Javelin: | S. B. R. N. Rao | P. Bhimeswara Rao |
| Discuss: | H. Rama Swamy | N. David |
| Hammer: | M. R. Mohana Rao | H. Rama Swamy |
| 4 × 100 mts. relay: | M. B. J. R. K. Prasad & Team | S. Shariff Ahamad & Team |
| 4 × 400 mts. relay: | 1. N. Samuel Prasad | 1. S. Shariff Ahamad |
| | 2. M. Bala Ram | 2. Pratapreddy |
| | 3. E. John Suryodayam | 3. G. Ambe Rao |
| | 4. Vijayakumar | 4. P. K. S. Suvisesham |
| 4×100 mts. Open Relay: | Noble College & Team | Vijayawada Greens & Team |

Senior Champion: N. SAMUEL PRASAD.



Table-tenn is
Inter-Collegiate
Champions :
V. Jagannathan
and H. Devarajan



ennis :
I.S.S.V.V.
amesh
. Parthasaradhi
(*Captain*)
nter-Collegiate
unners-up



Sports : Junior Champions (tie.)
K. V. V. Rao &
Aravindhanath Seth.



N. C. C. Infantry B & C Certificate Holders



N. C. C. Under Officers

# ANNUAL REPORT OF THE N. C. C. INFANTRY 1967–1968.

Last summer seven of our senior cadets had the opportunity to learn how an army is managed in peace and in war when they were attached to the regular army for a month. Sgts. P. V. Prasad, P. Jayakumar Babu, P. V. Subba Rao were attached to the Fifth Rajputs, Gwalior; Sgts. N. V. S. Prasad and K. Nageswara Rao to the Eighth Paratroopers, Gwalior: Sgts. Y. Ramalinga Reddy and G. Williams to the Jammu and Kashmir Rifles at Babina. Two of our cadets, C. S. M. Radha Krishna and Cpl. R. Narayana attended the summer training camp at Kodaikanal.

The recruitment to the Infantry began on 15th July 1967. Because the N. C. C. is compulsory only for the P. U. C. and I. U. C. students, we enrolled only 808 cadets on that day in our five companies. The rejects from the Navy and Air Wing then reluctantly joined the Infantry, and our final strength was 862. Very few joined us from the II and III U.C.

Early in the first term, we trained a group of senior cadets at the long rifle-ranges at Kondapalle and Perichertla to enter for the Earl Roberts', and the Bhurdwan shooting competitions. We sent a team of four cadets, Sgts. P.V. Deviprasad, P.V. Subba Rao, K. S. Naidu, and P. Sudhaker, along with one other cadet from K. B. N. College to represent the 15th Batallion to Secundarabad for the competition. Our team won the Bhurdwan trophy, but they were not allowed to enter for the Earl Roberts' competition which we had won for the last two consecutive years.

Our training went on smoothly during the year in spite of the unrest caused in other places by the language issue. Our discipline was up to par. The attendance was 88 per cent for all parades, which is about the percentage of our P. U. C. cadets whom I warmly congratulate. We had our usual annual ceremonial parades: Independence Day, National Solidarity Day, N. C. C. Day, Republic Day. On all these occasions the V. I. P. was our Principal, Rev. Fr. D. Gordon, who took the salute and exhorted the N. C. C. Officers and cadets. A new feature of N. C. C. Day this year was that the C. O. of Loyola College also commanded the parade. We also presented a guard of honour to Dr. Sreenivasa Iyengar, Vice-Chancellor of Andhra University, when he was our guest of honour on College Day.

The annual training camp was held at Nambur as usual, from 22nd to 31st December 1967, under the command of Maj. Sreemannarayana, O.C. 15th Batallion. Only I.U.C. cadets of all the Vijayawada units were asked to attend the camp due to scarcity of funds. The certificate examinations were held on 28th February 1968, and for three weeks before that day we had coached our cadets in special cadre classes. We hope the results are as good as last year's when we had cent percent passes in the "B" certificate and 80 percent in the "C" certificate.

Due to the drop in enrolment this year we had to retrench one company in our college, and consequently Lt. N. Bala Showraiah was a supernumerary. Then Capt. M. D. Ambrose Ananda Rao, Second-in-command of the Batallion, was promoted to the acting rank of Major from 1st July 1967.

I should like to express our deep gratitude to our O.C., Maj. Sreemannarayana who has been with us for the last four years and is going back to his college on the completion of his full term. He has done much to keep up the prestige of our college. My regards also to the Group Commander, Lt. Col. Benerjee. Welcome to Lt. E. Chinnappa the young and energetic new Admin. Officer to our batallion. Thanks also to the P.T. Staff for their unstinted help to our cadets. And thanks to the authorities of the College and the Hostels who have enabled us to have a successful year once again.

Maj. M.D. AMBROSE ANANDA RAO.

*A GENTLEMAN – From Shakespeare and the Bible.*

Since my dear soul was mistress of her choice
And could of men distinguish, her election
Hath seal'd thee for herself; for thou hast been
As one, in suffering all, that suffers nothing,
A man that fortune's buffets and rewards
Hast ta'en with equal thanks; and bless'd are those
Whose blood and judgement are so well comingled
That they are not a pipe for fortune's finger
To sound what stop she please. Give me that man
That is not passion's slave, and I will wear him
In my heart's core, ay, in my heart of heart,
As I do thee.

—*Hamlet III, ii, 68-79*

* * *

Yahweh, who has the right to enter your tent,
or to live on your holy mountain ?

The man whose way of life is blameless,
who always does what is right,
who speaks the truth from his heart,
whose tongue is not used for slander,

who does no wrong to his fellow,
casts no discredit on his neighbour,
looks with contempt on the reprobate,
but honours those who fear Yahweh ;

who stands by his pledge at any cost,
does not ask interest on loans,
and cannot be bribed to victimise the innocent.
— If a man does all this, nothing can ever shake him.

— *Psalam 15*

# ANNUAL REPORT OF THE N. C. C. AIR WING 1967–1968.

At the begining of the academic year Sqn. Ldr. I. G. Krishna V. S. M. of the Indian Air Force took over the command of the No 3 (A) Air Sqn. N. C. C. Thus the parent formation of the Senior Air Wing Division again got an officer from the regular service after four years without. In the month of May 1967 Cdt. Cpl. K. Harikumar attended the All India Nau Sainik Camp at Bangalore. In the same month, Pilot Officer K. Gangadhara Rao relinquished his part-time appointment on medical grounds. Later on, Sri K. Nageswara Rao of the Physics Department filled the vacancy. In the course of the year some of the P. I. Staff were also replaced.

As usual we had to select our cadets from a large number of applicants for the Air Wing. This year the site for glider hangars at Gannavaram Air Field has been acquired. Blue prints and estimates have been drawn up, but due to paucity of Government funds their construction has not yet been begun. As gliders are readily available, we hope that gliding may commence at the end of the next academic year. Despite this lack of flying facilities, our squadron continues to be one of the best in the State. Selected cadets have been given intensive training in aero-modelling. Two cadets, V. V. Nageswara Rao and K. Sreemannarayana, have competed in the All India Aero-modelling Rally held at Behala Airport, Calcutta. Cdt. Sgt. Joseph Anselm was selected for the Republic Day Parade at Delhi. He was the only Senior Division cadet selected from Vijayawada. Cdt Warrant Officer D. S. Thomasaiah was adjudged the best cadet of the year and awarded the late Pilot Officer Gopinath Prize. He has also been recommended for the Best Cadet Trophy for attendance and smartness.

Our cadets took part in a number of combined parades of all air wings : Independence Day Parade, National Solidarity Day, N. C. C. Day, and Republic Day. All these were held on our College parade ground, and on each day Rev. Fr. Gordon gave fresh and interesting talks to the cadets. The combined annual training camp was held at Gannavaram Aerodrome from 26th December to 4th January. Eighty-six of our cadets attended the camp. Wing Cmdr. Subbaramaiah conducted the camp. Five squadrons from all three Universities of the State attended the camp. As in previous years, our cadets were the best in discipline, kit layout, and drill. "B" and "C" certificate examinations were held on 24th February, 1968. 33 out of 35 appearing passed the "B" Certificate examination and 4 out of 5 cadets passed the "C". Wing Cmdr. M. Venkata Rao who conducted the examination was much impressed by the standard of the cadets appearing. Long-range shooting exercise with 303 rifles was conducted at Kondapalli at the end of the year.

I must express my deep thanks to Rev. Fr. Principal for his help and guidance, to the Hostel Wardens for their kind cooperation, to Sqn. Ldr. I. G. Krishna for his affection towards the cadets, to the P. I. Staff for the excellent training they give our cadets.

*Flying Officer*: K. GOPALA RAO.

# N. C. C. REPORT OF THE NAVAL WING 1967-1968.

Once again the Navy flag flies aloft. The year began on a pleasant note when we learned of the success of our cadets of the previous year in their examinations. Of those who appeared for the "B" Certificate 80 percent passed, and in the "C" Certificate all passed. In addition to this, six of our smartest men were selected to attend the Nau Sainik Camp at Bangalore from 3rd to 13th May 1967. There they had the pleasure of listening to Admiral Chatterjee, Chief of Naval Staff, who was their guest of honour. Cadet Captain P. Joseph was selected for the boatpulling competition there.

Two other cadets were selected to attend the summer cruise exercise conducted on board the I. N. S. BETWA from 30th June to 9th July. Sub. Lt. P. Ramakrishna accompanied the cadets as C. O. of the Circars Unit of Andhra Pradesh. They boarded the BETWA at Bombay and sailed to Cochin. The cadets worked with sailors of the regular Indian Navy, and learnt at first hand how a warship is run. They also saw how the 3·5 inch guns are fired. From 8th July there were fleet manoeuvres for all ships of the Indian Navy. The British submarine ONSLAUGHT had joined in the manoeuvres and for the first time our cadets saw a real submarine with the naked eye.

Well begun is half done, and we began this year well. The selection and enrolment of cadets was complete by 14th July, and after that the parades were well attended and the new cadets showed keen interest in their exercises.

The next high point was Independence Day. By that time our cadets had learned to march, and they took part in the parade. Rev. Fr. D, Gordon S.J., our Principal hoisted the flag, took the salute, and addressed the cadets. Later on National Solidarity Day, our unit was solidly there and solemnly pledged to serve the country.

On 21st November all units from Vijayawada assembled on our parade ground to take part in the N.C C. Day celebrations. The men selected from our unit turned out in ceremonial uniform and added colour to the whole parade. Their smart turn-out impressed the spectators considerably, and our unit marched past the reviewing stand to a thunderous ovation.

The annual camp was held at Mogalthur near Narsapur from 18th to 27th December 1967. There the cadets received intensive coaching in all branches of naval science. Our unit won the first prize for the 'best turn-out' and the second prize in boat-pulling.

In January 1968 we had to part with our beloved Commanding Officer Lt. K. Chandran I.N., when he was drafted to the I.N S. TIR. Lt. Chandran had been with us for more than three years, and during that time he had endeared himself to all who came in contact with him by his charming and handsome ways. He was always a source of inspiration to both his colleagues and his cadets. His place has been taken by Sub. Lt. V. K. John, an efficient officer.

Our activities for the year concluded with the Republic Day Parade in which our cadets took part enthusiastically. Our Principal was once again the guest of honour and took the salute.

In conclusion, I should like to thank all the College and Hostel authorties for their grand co-operation. I likewise thank my brother-officers for their unstinted help and the sailors of the regular Navy who have been always at our service and have kept the morale of our unit high by exacting high standards from our cadets

Sub. Lt B. KOTESWARA RA

# Outgoing Students



III B. Sc., C. B. Z. Section 2



III B. Sc., M. M. P.

PHOTO PLA



The resounding catara
(*Ethipothala Falls at Mach*
*by P. S. Kumar* )



A poem lovely as a tre
( *M. S. R*



The gallant fisher's lif
( *N. Lalitha Pras*

ఆంధ్ర భారతి

# ఇందులో


| | |
|---|---|
| కర్తవ్యం | 1 |
| సౌరకుటుంబం | 2 |
| విహారయాత్ర | 5 |
| పశ్చాత్తాపం | 8 |
| నిజాయితీ | 11 |
| కాలాయతస్మైనమః | 13 |
| కళాపూర్ణోదయము—పింగళి సూరన | 14 |
| నిర్భాగ్యులు | 18 |
| తీగతెగినవీణ | 20 |
| ఒక్కక్షణం | 23 |
| మహాకవి షేక్స్పియర్ | 25 |
| 1967 అక్టోబరు 18, వీనస్–4 | 26 |
| మోడరన్ యమలోకం | 28 |
| త్యాగమూర్తి | 30 |
| పరంజ్యోతి | 33 |
| భారతదేశము – అధికార భాషా సమస్య | 34 |
| పలితకేశము | 37 |
| చెప్పండిచూద్దాం! | 40 |
| దివ్యరేఖ | 41 |
| భారతదేశము – అధికార భాషా సమస్య | 43 |
| సుభాషితనీవి | 46 |



ఇద మంధం తమఃకృత్స్నం జాయేత భువనత్రయమ్
యది శబ్దాహ్వయం జ్యోతి రాసంసారం నదీప్యతే.

★

గురు ర్బ్రహ్మా గురు ర్విష్ణుః
గురు ర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షాత్ పరబ్రహ్మా
తస్మై శ్రీ గురవే నమః.

★

కేయూరాణి న భూషయన్తి పురుషం హారా న చన్ద్రోజ్జ్వలా
న స్నానం న విలేపనం న కుసుమం నాలంకృతా మూర్ధజాః
వాణ్యేకా సమలఙ్కరోతి పురుషం యా సంస్కృతా ధార్యతే
క్షీయన్తేఽఖిలభూషణాని సతతం వాగ్భూషణం భూషణమ్.

# కర్తవ్యం

DAVID ROY B. Sc. I st year

తే. గీ. కష్టములు కాలదన్నుట కఠినమయ్యు
వానిదగు దాల్మినోర్చెడివాడు ఘనుడు;
కల్ల బొల్లులఁగాలము గడుపరాదు
తిరిగి చూడుము ప్రజవంక తేరిపార

తే. గీ. నిజము తెలుపుట జనులందు నీరసించె
గొల్లగొట్టుట మెండాయె కోట్ల కొలది
నీతి నియమాలు సున్నలౌ నేటి ప్రజకు
తిరిగి చూడుము ప్రజవంక తేరిపార

తే. గీ. వచ్చుచున్నవి రోగముల్ బహుళముగను
క్షామ దేవత నాట్యముల్ సలుపుచుండె
పూట గడపుటె బరువయ్యె నేటివరకు
తిరిగి చూడుము ప్రజవంక తేరిపార

తే. గీ. విలువ నుంచుము తప్పక విద్యయెడల
ధర్మమును సత్యమును మది తలపు మెపుడు
లంచగొండి తనమ్ము మన్నించబోక
ఉద్ధరింపుము దేశంబు నుచితరీతి

తే. గీ. శాంతి సౌఖ్యముల్ దేశాన శాశ్వతముగ
పాదు కొల్పంగ శత్రుల పారద్రోల
దీక్షఁబూని కష్టించి సాధింపవలయు
నొక నిముసమేని వితసేత యొప్పగాదు.

# సౌ ర కు టుం బం

కంభంపాటి లక్ష్మీనరసింహారావు,
బి. యస్. సి. 2

సూర్యుడు, సూర్యుని చుట్టూ తిరిగే గ్రహాలు, వాని చుట్టూ తిరిగే ఉపగ్రహాలు, తోకచుక్కలు వీటన్నిటిని కలిపి సౌరకుటుంబ మంటారు.

సూర్యుడు : సౌరకుటుంబంలో కెల్ల ప్రధానమైనది సూర్యుడు. ఇది ఒక నక్షత్రం. అంటే అతి వేడితో మండే వాయుగోళం అన్నమాట. ఇందులో 99% ఉదజని (Hyrogen) హీలియం అనే వాయువులు. ఉదజని హీలియంగా మారడం వల్ల వచ్చే ప్రచండమైన శక్తి వల్లే సూర్యునికి వేడి, వెలుతురు మొదలైనవి వస్తున్నాయి. ఉదజని బాంబులలో ఉపయోగించే సూత్రం ఇదే. సూర్యుడి వేడి, వెలుతురుతో పాటు X- కిరణాలు, కాస్మిక్ కిరణాలు మొదలైన వెన్నో విడుదల చేస్తుంది. సూర్యుని చుట్టూ గ్రహాలు దీర్ఘవలయాకార (Elliptical) కక్ష్యలలోను తోకచుక్కలు పరావలయ (parabola) లేక అతిపరవలయ (Hyperbola) కక్ష్యలలోను తిరుగుతాయి.

మన జీవానికి సూర్యుడే ఆధారం. సూర్యుడు వేడివ్వకపోతే ఉష్ణోగ్రత – 273° కి పడిపోతుంది. ఈ స్థితిలో గాలితోసహా అన్నీ ఘనీభవిస్తాయి. ఇంతకన్న చాలాముందే అన్నిప్రాణులు మరణిస్తాయి. చెట్లు పిండిపదార్థాన్ని తయారు చేసుకోవడానికి సూర్యరశ్మి తప్పనిసరిగా కావాలి. అన్ని జంతువులు, పక్షులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తమఆహారం కోసం చెట్లమీద ఆధార పడతాయి. భూమి పై పొరలో వచ్చిన మార్పులవల్ల చచ్చిన ప్రాణులు భూమి లోపలికి వెళ్ళి, అక్కడ కొన్ని వేలసంవత్సరాలుండి, వత్తిడి, వేడివల్ల, బొగ్గుగాను, పెట్రోలియంగాను మారుతాయి. వాటిని మనం ఇంధనాలుగా వాడుతుంటాము. వర్షానికి కారణం సూర్యుడే. ఎందుకంటే, సూర్యునివేడికి సముద్రపు నీరావిరిగామారి, మేఘాల రూపం పొంది, చల్లనిగాలితగిలి ద్రవీభవించి వానగా క్రిందకివస్తుంది. ఈ వానవల్లే నదులు ఏర్పడుతాయి. ఈ నదులమీద ఆనకట్టలుకట్టి విద్యుత్పత్తిచేస్తారు. 200 చ. గజాల స్థలంలో ఒకరోజులోపడే సూర్యుడి శక్తి 2,700 యూనిట్లవిద్యుచ్ఛక్తికి సమానమవుతుంది. మనంవాడే విద్యుచ్ఛక్తికి యూనిట్‌కి 32 పైసలు చెల్లిస్తున్నాము. యూనిట్‌కి 5 పైసలచొప్పున 2,700 యూనిట్లకి 135 రూపాయలవుతుంది. మనకు రశ్మి నిస్తున్నందుకు ఈ లెక్కన సూర్యుడికి డబ్బుచెల్లించవలసివస్తే 200 చదరపు గజాల ఇంటికి నెలకి 4,050 రూపాయలవుతుంది. సూర్యుడు భారతదేశానికి ఒక్కపూటలో అందజేసే శక్తి 53 వందల కోట్లయూనిట్లు. దీనికి విలువ కడితే 2700 కోట్ల రూపాయలవుతుంది. ఒకపూటలో భూమిమీదపడే సూర్యరశ్మి $8.2 \times 10^{15}$ యూనిట్లకి సమానము. ఈ శక్తి సూర్యుడు విడుదల చేస్తున్న శక్తిలో 200 కోట్ల వంతు మాత్రమే.

సూర్యుని వ్యాసం 8,65,400 మైళ్ళు. భూమినుంచి సూర్యుని దూరం 930 లక్షల మైళ్ళు. సూర్యుని ఉపరితలం మీది ఉష్ణోగ్రత 11,000°F కేంద్రం దగ్గర 350 లక్షల డిగ్రీలు. సూర్యుడు వాయు పదార్థమవడం వల్ల తనచుట్టూ ఒకసారి తిరగడానికి సూర్య మధ్య రేఖ వద్ద 25 రోజులు, ధృవాల దగ్గర 30 రోజులు పడతాయి.

గ్రహాలు, ఉపగ్రహాలు : సూర్యుడు తనచుట్టు తాను తిరిగే ప్రచండ వేగంవల్ల ఒక చిన్న భాగం విడిపోయింది. క్రమంగా అది పదిముక్కలుగా మారింది. అందులో ఒకటి తక్కిన గ్రహాల ఆకర్షణ వల్ల ముక్కలు ముక్కలుగా విరిగిపోయింది. అవే అస్టిరాయిడ్లు. తక్కిన తొమ్మిదీ గ్రహాలు. ఈ గ్రహాల

లోనించే కొన్ని భాగాలు విడిపోయి వాటిచుట్టూ తిరుగుతున్నాయి. అవే ఉపగ్రహాలు – గ్రహాలని గురించిన క్లుప్తమైన సమాచారం క్రింద ఇవ్వబడింది.

బుధుడు అన్నిటికన్న చిన్న గ్రహం. సూర్యుడి కన్నిటికన్న దగ్గరగా నున్నదికూడ ఇదే. దీనివ్యాసం 3,010మైళ్ళు. సూర్యునికి 360లక్షల మైళ్ళ దూరంలో ఉంది. దీని పరిభ్రమణ, ప్రదక్షిణ వేగాలు సమానమే. ఒక్కొక్క దానికి 88 రోజులు పడతాయి. ఇందువల్ల ఎప్పుడు దీని ఒకవైపు మాత్రమే సూర్యునివైపు తిరిగి ఉంటుంది. ఉష్ణోగ్రత ఆ వైపు 760°F — రెండవ వైపు 450°F ఉంటుంది. దీని సాపేక్ష సాంద్రత 5.5. ఇందులో నీరు వాతావరణము లేవు

శుక్రుడు సూర్యునికి 670 లక్షల మైళ్ళ దూరంలో ఉండి 225రోజులకొక ప్రదక్షిణ చేస్తుంది. దీని వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని, నీటిఆవిరి ఉంటాయి. దీని వ్యాసము 7,650 మైళ్ళు. సాపేక్షసాంద్రత 5.1.

భూమి సూర్యునికి దగ్గరగానున్నప్పుడు 914లక్షల మైళ్ళు, దూరంగా నున్నప్పుడు 9,45,10 00 మైళ్ళ దూరంలోఉంటుంది. అంటే సగటుదూరం 9 29 55 000 మైళ్ళు. వ్యాసము 7,900మైళ్ళు. తనచుట్టు తాను తిరగడానికి ఒక రోజు. సూర్యునిచుట్టు తిరగడానికి 365 రోజులు పడతాయి. సగటు సాపేక్షసాంద్రత 5.52. ద్రవ్యము (Mass) 5 35 × 10.27 గ్రాములు. దీనికి నీరు, వాతావరణము ఉన్నాయి. వాతావరణంలో నత్రజని, ప్రాణవాయువు Oxygen), కార్బన్‌డయాక్సైడ్, నీటిఆవిరి మందకొడి వాయువులు (Inert gases) ఉన్నాయి. ప్రాణుల కనుకూలమైన పరిస్థితులు భూమి మీదఉన్నాయి. 0 నుంచి128°F వరకు ఉంటుంది. భూమి చుట్టూ చంద్రుడనే ఉపగ్రహం 24 0000మైళ్ళ దూరంలో 27–37 రోజులకొక ప్రదక్షిణ చేస్తు తిరుగుతుంది. చంద్రునికి తన చుట్టు తాను తిరగడానికి కూడ ఇంతే సమయం పడుతుంది. అందువల్లనే మనం ఎప్పుడు చంద్రునియొక్క ఒక్కవైపునే చూడ గలుగుతాము. చంద్రుని ఉష్ణోగ్రత 250°F(—273°c) నుంచి212°F (100°c) వరకు ఉంటుంది.

అంగారకుడు సూర్యునికి 1420 లక్షల మైళ్ళ దూరంలో ఉంది. వ్యాసము 4,140 మైళ్ళు. సగటు సాపేక్ష సాంద్రత 4 1 ఈ గ్రహాన్ని టెలిస్కోపుల ద్వారా చూస్తే (1877లో) కొన్ని గీతలు, వాటిపక్క నీడలు కనిపించాయి. కొందరు శాస్త్రజ్ఞులు ఆ గీతలని నీటి కాలువలని, వాటి ప్రక్కనున్న నీడలను పంటభూములని భావించారు. కాని తరువాత ఇంకా పెద్ద టెలిస్కోపులతో చూస్తే అవి గీతలు కావని, మచ్చలే వరుసగా ఉన్నాయని తెలిసింది. అంటే అవి కాలువలు కాదన్నమాట. దీని వాతావరణం చాల పలుచగా ఉంది అందులో నత్రజని, కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటాయి. ఒకప్పుడందులో కొద్దిగానున్న ఆక్సిజన్ నేలలో ఉన్న ఇనుముతో కలిసి తుప్పుగా మారింది. ఉష్ణోగ్రత 80°F నుంచి 212°F వరకు ఉంటుంది. (చాల తక్కువ) ధృవాల దగ్గర మంచు అంగుళం ఎత్తున పేరుకొని ఉంటుంది. ఇది కరిగినప్పుడు వచ్చే నీరు చాల తక్కువ. అందువల్ల భూమిమీద ఉండేలాంటి ప్రాణులిక్కడ ఉండవు. ఇతర ప్రాణులు ఉన్నాయో లేవో ఇంకా ఖచ్చితంగా తెలియదు దీనికి ఫోబోస్, డీమోస్ అనే రెండు ఉపగ్రహాలున్నాయి. ఇవి సౌరకుటుంబంలోని ఉపగ్రహా లన్నిటికన్న చిన్నవి. ఫోబోస్ వ్యాసము పదిమైళ్ళు. డీమోస్ వ్యాసము ఐదుమైళ్ళు.

గురుడు అన్నిటికన్న పెద్దగ్రహము, దీనివ్యాసము మధ్యరేఖ దగ్గర 88 700 మైళ్ళు, ధృవాల దగ్గర 83 800 మైళ్ళు. ఇది ఘనపరిమాణంలో భూమికన్న 1,300రెట్లు పెద్దది. తనచుట్టు తాను తిరగడానికి మధ్యరేఖ దగ్గర 9 గంటల 50 నిముషాలు, ధృవాల దగ్గర 9 గంటల 59 నిముషాలు పడుతుంది. దీని కేంద్రంలో లోహాలు వాటిచుట్టూ పలుచని మంచు పొర, దానిచుట్టు ద్రవీభవించిన ఉదజని, దానిచుట్టు అమ్మోనియా, మీథేన్ వాయువులు ఉన్నాయి. దీని సాపేక్ష సాంద్రత 1.35 సూర్యునినుంచి 4838 లక్షల మైళ్ళ దూరంలో ఉంది. దీనికి 12 ఉపగ్రహాలున్నాయి. వాటిలో ముఖ్యమైనవి, యూరోపా (europa), గేనిమీడ్ (ganymede) కలిస్టో (callisto) తక్కిన వాటికి I, II, III, IV వగైరా రోమన్ అంకెలని ఏర్పరిచారు. సూర్యునినుంచి గురుడిదూరం 4838 లక్షలమైళ్ళు.

శని సూర్యునికి 8860 లక్షల మైళ్ళ దూరంలో వుండి 29 1/2 సంవత్సరాల కొక ప్రదక్షిణ చేస్తుంది ఉష్ణోగ్రత —300°F లేక —184°C నీటి కన్న

తక్కువ సాంద్రతగల గ్రహము సౌరకుటుంబములో ఇది ఒక్కటే (0 71) దీని చుట్టు దేవతల బొమ్మల తలలచుట్టూ ఉండే కాంతి వలయంలాంటి వలయం కనిపిస్తుంది. సౌరకుటుంబములో ఇంకదేనికీఇలాంటిది లేదు. దీని ఉపగ్రహాలలో ఒకటి దీనికతి దగ్గరగా రావడం వల్ల దీని ఆకర్షణ శక్తిని తట్టుకోలేక చిన్న చిన్న ముక్కలుగా పగిలిపోయింది. ఆ ముక్కలే ఈ వలయాల లాగా కనుపిస్తున్నాయి. శని గ్రహానికి తొమ్మిది ఉప గ్రహాలున్నాయి. అన్నిటికన్నా చిన్న దాని వ్యాసము 150 మైళ్ళు అన్నిటికన్నా పెద్దదాని వ్యాసము 3 వేల మైళ్ళు. ఇందులో ఒకటైన టైటాన్‌కి మీథేన్ వాతావరణం వుంది. సౌరకుటుంబంలో ఇంకే ఉపగ్రహానికీ వాతావరణంలేదు.

యురేనస్ తప్ప తక్కిన గ్రహాలన్నీ పడమటి నుంచి తూర్పుకి తిరిగితే, ఇది ఒక్కటి తూర్పు నుంచి పడమటికి తిరుగుతుంది: పది గంటల నలభై నిముషాలలో తన చుట్టు తాను ఒక సారి తిరుగుతుంది దాని వ్యాసము మధ్య రేఖ దగ్గర 29 600 మైళ్ళు ధృవాల దగ్గర 27,700 మైళ్ళు. ఇది సూర్యుడికి 178,40 00,000 మైళ్ళ దూరంలో ఉంది, 84 సంవత్సరాలకొక ప్రదక్షిణ చేస్తుంది. దీని నగటు ఉష్ణోగ్రత − 346 F లేక − 210°C దీని సాపేక్ష సాంద్రత 1.3 దీనికి 5 ఉపగ్రహాలున్నాయి.

నెప్ట్యూన్ సూర్యునికి 2,793 మిలియన్ల మైళ్ళ దూరంలో ఉంది, 165 సంవత్సరాల కొక ప్రదక్షిణ చేస్తుంది. తనచుట్టు తాను తిరగడానికి 14 గంటల 10 నిముషాలు పడుతుంది. దీని వ్యాసము మధ్యరేఖ దగర 27.700 మైళ్ళు. ధృవాలదగ్గర 27,100 మైళ్ళు. దీని సాపేక్ష సాంద్రత షుమారు 1.2 నగటు ఉష్ణోగ్రత−223°C దీనికి టైటాన్, నీరీడ్‌లనే రెండు ఉపగ్రహాలున్నాయి. టైటాన్ అన్నిఉపగ్రహాలకన్న పెద్దది. దీని వ్యాసము 3 వేల మైళ్ళు.

ప్లూటో సూర్యునికి 367 కోట్ల మైళ్ళ దూరంలో ఉంది 248 సంవత్సరాలకొక ప్రదక్షిణ చేస్తుంది. ఇంత దూరంలో ఉండడం వల్ల అక్కడినుంచి సూర్యుడు చాల ప్రకాశవంతమైన ఇతర నక్షత్రంలాగ మాత్రమే కనుపిస్తుంది. దీని వ్యాసము 3.600 మైళ్ళు. సాపేక్ష సాంద్రత షుమారు 5. ఇది ఒకసారి తన చుట్టు తాను తిరగడానికి 6⅓ రోజులు పడతాయి

గురుడు, శని, యురేనస్, నెప్ట్యూన్ పెద్దగ్రహాలు బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, ప్లూటో చిన్న గ్రహాలు. ఈ రెండు రకాలకి చాల భేదాలు న్నాయి. ఉదాహరణకి వ్యాసము పెద్ద గ్రహాలకి 27, 100 నుంచి 88 800 మైళ్ళవరకు ఉంటే చిన్నగ్రహాలకి 3 010 నుంచి 7 900 మైళ్ళవరకు ఉంది. తనచుట్టు తాను తిరగడానికి పట్టేకాలం పెద్దగ్రహాలకు 9 గంటల 39 నిముషాలనుంచి 14 గంటల 10 నిముషాల వరకు ఉంటే, చిన్న గ్రహాలకి 1 నుంచి 88 రోజులవరకు పడుతుంది. సాపేక్ష సాంద్రత పెద్ద గ్రహాలకి 0.8 నుంచి 2 వరకు అయితే,చిన్న గ్రహాలకి 4 నుంచి 5.5 వరకు ఉంటుంది.

తోకచుక్కలు: అనేక శతాబ్దాలనుంచి మానవులు తోకచుక్కలని చూసి భయపడుతున్నారు అన్ని నక్షత్రాలు, గ్రహాలు గోళాకారంలో ఉండి,నియమిత కాలంలో కనిపిస్తుండగా, ఇవి మాత్రం చాలా పొడుగ్గా ఉండి ఏ నియమం లేకుండా కనుపించడం దీనికి కారణం. రక రకాల రాళ్ళు, ఖనిజాలు, దుమ్ము, వాయువులు, కలిసి తోకచుక్క ఏర్పడుతుంది. ఈ పదార్థం దూర దూరంగా వదులుగా ఉండడంవల్ల వీటి పరిమాణం భూమికన్న ఎక్కువగా ఉన్నా, బరువు మాత్రం భూమిలో లక్షో వంతు మాత్రమే ఉంటుంది. ఇది సూర్యుడికి దగ్గరగా వచ్చినప్పుడు ఇందులో వదులుగా ఉన్న పదార్థం సూర్యుని తేజో శక్తి వల్ల కొన్ని లక్షల లేదా కోట్ల మైళ్ళదూరం వెళుతుంది. ఇదే తోక. తోక ఎప్పుడూ సూర్యుడికి వ్యతిరేక దిశలో ఉంటుంది. తక్కిన దానిని తల అంటారు. తల యొక్క నగటువ్యాసం 80 000 మైళ్ళు. అన్నిటికన్న చిన్నదాని వ్యాసం 30 000 మైళ్ళతే, పెద్దదాని వ్యాసం 1225000 మైళ్ళు. 1843 లో కనుపించిన దానితోక ఇరవైకోట్ల మైళ్ళ పైగా పొడుగ్గా ఉంది. ఇది సూర్యుడికి, భూమికి మధ్య దూరానికి రెట్టింపు కన్న ఎక్కువ. ఎడ్మండ్ హాలే అనే శాస్త్రవేత్త 1531, 1607, 1682 సంవత్సరాలలో కనపించిన తోకచుక్కలన్నీ ఒకే మార్గంలో ప్రయాణించాయని గమనించారు. ఒకే తోకచుక్క 76 సంవత్సరాలకొక ప్రదక్షిణ చేస్తోందని, మళ్ళీ 1758 లో కనుపిస్తుందని చెప్పారు. దానికి హాలే తోకచుక్క అనే పేరు పెట్టారు. ★

# విహారయాత్ర

పి. శేషశాయి, P. U. C.

ఆంధ్ర లయోలా కాలేజీ, విజయవాడ నుండి మద్రాసు విహారయాత్రకు పోవుటకు కొందరు పూనుకొనిరి. వారు మద్రాసు మాత్రమేగాక కంచి, మహాబలిపురములు కూడ వెళ్ళుటకు నిశ్చయించిరి. విహార యాత్రకు వెళ్ళదలచిన వారి నాహ్వానించిరి. ఆ విహార యాత్రలో నేనును పాల్గొంటిని. ఒక్కొక్కరము 45 రూ॥ల చొప్పున ఇచ్చితిమి. విహారయాత్రా నిమిత్తము ఒక టూరిస్టు బస్సును మాట్లాడిరి. Vice Principal & Asst. warden అయిన Fr. Kadavil నాయకత్వమున, ముప్పది యెనిమిదిమంది విద్యార్థులము 9-9-'67 మధ్యాహ్నము 2-30 గం॥లకు లయోలా కాలేజీ నుండి యుత్సాహముతో కేకలు వేయుచు బయలుదేరితిమి. గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, గూడూరుల మీదుగా ప్రయాణించి, 10-9-67 ఉదయము 5-30గం॥లకు మద్రాసును సమీపించితిమి. నెల్లూరు సమీపమున గల థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రమును, పెన్నానది వంతెనను చూచితిమి. 6-00 గం॥లకు మద్రాసు లయోలా కాలేజీని చేరుకొంటిమి. అచ్చట "వార్డెను" అనుమతితో "Visitors waiting-room" లో బస చేసితిమి. అక్కడ, పెద్దచర్చి, హాస్టలు, విశాలమైన మైదానములు గలవు. ఆ కాలేజీ హాస్టలులో ప్రాతరాశమును ముగించి, 9-30గం॥లకు బస్సులో బయలుదేరి 11 గం॥లకు కంచిని చేరితిమి.

కంచిలోని విశేషములు : కంచిలోని ఏకాంబరేశ్వర దేవాలయ గాలిగోపురమును శ్రీకృష్ణ దేవరాయలు నిర్మించెనట. లోపల, గుడిచుట్టును 1008 శివలింగములు గలవు. మార్చిలో బ్రహ్మోత్సవము జరుగునట. ఆ దేవాలయ ఆవరణలో గల మామిడి చెట్టు 3500 సం॥ల నాటిదని లిఖింపబడి యున్నది. దానికినాలుగు పెద్దకొమ్మలుగలవు. ఆ నాల్గింటికీకాయు మామిడిపండ్ల రుచులు నాలుగు విధములుగా నుండును. మఱియొకచోట నొక పెద్ద శివలింగముగలదు. దానిపై వేయి చిన్నలింగములు మలచబడియున్నవి. గర్భాలయములో నొక సైకత లింగము గలదు. దాని వెనుక పార్వతీ పరమేశ్వరుల విగ్రహములు గలవు. సంతాన గణపతి, సౌభాగ్య గణపతి శక్తిగణపతి యను మూడు పెద్ద విగ్రహములు గలవు. దేవాలయ ప్రాంగణము నందొక యేనుగుగలదు. దానిముందు శిరస్సును వంచిన యెడల తొండముతో నిమురును. చోళులు నిర్మించిన పెదకోనేరును, ముస్లిములచే శిథిల పరచబడిన వేయి స్తంభముల మంటపమును గాంచి చకితుల మైతిమి. మధ్యాహ్నము 12-30గం॥లకు శిథిలావస్థయందున్న కైలాసనాథ దేవాలయమును దర్శించితిమి. దేవాలయపు గోడలపై రామాయణ, భారత కథలు బొమ్మలరూపమున మనోహరముగా చెక్కబడియున్నవి. 1-0 గం॥లకు కామాక్షమ్మ హోటలులో భోజనముచేసి మహాబలిపురమునకు బయలు దేరితిమి.

3-00గం॥లకు మహాబలిపురమును చేరితిమి. అచ్చటగల "అర్జునుడు" తపమొనర్చిన స్థలము, మహిషాసురమర్దని విగ్రహము, కృష్ణమంటపము, పంచశిలా రథములు మున్నగు ననేక శిల్పములను జూచి చకితుల మైతిమి. తర్వాత, పేరుపొందిన "తీరదేవాలయము" (shore temple)ను దర్శించితిమి. అదికొంత శిథిలమైనది. ఆ ఆలయమును సముద్రపు టలలు స్పర్శించు చుండును. ఈ దేవాలయ శిల్పములు అత్యద్భుతముగ నుండి యానాటి పల్లవుల శిల్పచాతుర్యమును ప్రదర్శించు చున్నవి. లైట్‌హౌసు, శిల్పశాస్త్ర కళాశాల (archeologic institution)

లను చూచితిమి. తిరిగి 6.30 కు మహాబలిపురమును వీడి 7-30 పి.యం. కు మద్రాసును చేరితిమి.

11-9-67 ఉదయము 7.30 గంటలకు ప్రాతఃకాలకృత్యములను ముగించితిమి. తర్వాత 8-30 గంటలకు బయలుదేరి 9 గంటలకు Buckinghaam carnatic Textiles' mills (Binny Company)ను చేరితిమి. ఇక్కడకు ముడిసరుకైన ప్రత్తి ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చును. ఆ ప్రత్తినుండి మిషనుల సహాయమున గింజలను విడతీసి మెత్తని దూదినిగా చేయుదురు. ఆ దూదిని సిలిండరు (స్థూపకము) ఆకారములుగా అమర్చెదరు. ఆ సిలిండర్ల ఆకారముగానున్న దూది నుండి దారమును తీసి కండెలకు చుట్టుదురు. ఈ దారమును సన్నముగను, యూనిఫారముగను తీసి పెద్దరీళ్ళను చేయుదురు. వాని ఆకారము. వీనిని ఈ విధముగా అమర్చి గంజి పెట్టుదురు. ఈ విధముగా గట్టిపడిన దారమును మిషనుల సహాయమున నేయుదురు. అప్పుడు గట్టిగుడ్డ తయారగును. కొందరు నిపుణులు (Experts) గుడ్డ నాణ్యతను పరిశీలించెదరు. తదుపరి ఆ గుడ్డలకు, కావలసిన రంగులను వేసి వానిపై డిజైన్లు అద్దుదురు. రక రకముల బట్టలను నేయుటను కూడ చూచితిమి.

విశేషములు : 1. ఉత్పత్తి = 2 40 000 గజములు రోజుకు.

2. మగ్గములు = 3000

3. కావలావాళ్లు (watch & ward) = 600

4. కార్మికులు (workers) = 1100.

మేనేజరుపేరు - Mr. Rangachariar; Asst manager Mr. Ramani 10 a. m. నకు ఫ్యాక్టరీని వదలి 10-30కు "ఎగ్మూరు మ్యూజియము" (Egmore Museum)ను చూచితిమి. ఇది చాల పెద్ద భవనము. దీనిలో పురాతన శిల్పములు, వృక్ష విభాగము (Botany section) జంతువిభాగము (Zoology section), శిలాజ సేకరణ విభాగము, బాలల వినోద విభాగము, చిత్రలేఖన విభాగము మొ॥లగు అనేక విచిత్రమైన వానిని చూచితిమి వానిలో వస్తువులను కళ్ళార చూడవలయునే గాని వర్ణింప శక్యము గాదు. ఆ మ్యూజియమును వదలి బయటకు వచ్చుటకు మన స్సంగీకరించలేదు. ఎట్టకేలకు 1 p. m. కు మ్యూజియమునువదలి ప్రక్కనే యున్న "కన్నెమెరా లైబ్రరీ" ని చూచితిమి. తర్వాత హాస్టలుకువెళ్ళి భోజనము చేసితిమి.

మధ్యాహ్నం 2-30 గం॥ లకు "వాహినీ స్టుడియో" కు వెళ్ళితిమి. అక్కడ అనేక "ఫ్లోర్ (floors) లను చూచితిమి. వీనిలో అనేక "సెట్టింగు" లు గలవు. తర్వాత నటుల (Actors) యొక్క దుస్తులుగల గదిని "మేకప్‌రూమ్మును" చూచితిమి. "చిక్కడు-దొరకడు చిత్రము షూటింగునకు సెట్టుపై మేకప్‌లో యున్న కాంతారావు, బాలకృష్ణ, కృష్ణకుమారి, మీనాకుమారీ, లను చూచితిమి. 4 p. m కు స్టుడియోను వదలి ప్రక్కనేయున్న "ప్రసాద్ ప్రెస్" ను చూచితిమి. ఇచ్చట సినీ వాల్‌పోస్టర్లు క్యాలండర్లు, రకరకముల చిత్రములను ప్రింటు చేయుటను గమనించితిమి. "ప్రింటింగ్ మెషిను" ను గూడా చూచితిమి. 5 గం॥ లకు "మెరీనాబీచ్" కి వెళ్ళితిమి. అక్కడ సముద్రపు ఒడ్డున గ్రీకుల ఓడయైన stamalis అను ఓడగలదు అది రెండు సంవత్సరముల క్రిందట తుఫాను వలన ఒడ్డుకు కొట్టుకొని వచ్చెనట. ఆ ఓడను చూచితిమి. 7 గం॥ లకు హాస్టలుకు వెళ్ళి భోజనము చేసి విశ్రమించితిమి.

12-9-67 ఉదయము 10-00 గం॥లకు "standard motor comPany" చూచితిమి. ఇది రెండు వేల మంది కార్మికులుగల పెద్దకంపెనీ. ఒక్కొక్క చిన్న కారు 17000 రూ॥ లు ఖరీదు చేయును. కంపెనీ మేనేజరు పేరు Mr K. B. కృష్ణస్వామి. ఒకచోట బాడీలను నిర్మించుచుండిరి. మరియొకచోట ఇంజన్లను, సీట్లను అమర్చుచుండిరి. తర్వాత బాడీలకు, కావలసిన రంగునువేసి "ఇన్‌స్పెక్షన్"కు పంపుదురు. visitors తెలిసికొను నిమిత్తముఒక ప్రత్యేకమైన గదిలో టాక్సీ యొక్క భాగములు వాని వివరములను దెల్పు కార్డులనుచక్కగా ఏర్పాటుచేసిరి.

11-30 A. M. కు మీనంబాకం విమానాశ్రయమునకువెళ్ళి చూచితిమి. ప్రక్కనేగల 'The Hindu News Paqer' వారికిగల నాలుగు పెద్ద విమానములను చూచితిమి. వానిలో ఒకదాని లోపలకువెళ్ళి భాగములన్నింటిని పరికించితిమి.

మధ్యాహ్నము కొన్ని అనివార్య కారణములవలన Wimco Match Factory ని చూడలేకపోతిమి. సాయంత్రముSafire Theatre(Airconditioned) కు వెళ్ళి 'It is a mad mad mad mad world' ( 70 m. m. )
అను ఇంగ్లీషు చిత్రమును చూచి ఆనందించితిమి.

13-9-67 ఉదయము 8గం॥లకు ప్రాభాతికమును ముగించుకొని సిటీని చూచుటకు బయలుదేరితిమి. మూర్‌మార్కెటు, చైనాబజారు, హైకోర్టు, లాకాలేజీ L-I. C. బిల్డింగు, జూ (zoo) లను చూచితిమి. "జూ" (zoo) లో అనేక విచిత్రములైన జంతువులను చూచి ఆనందించితిమి. తిరిగి 3-30 P. m, కు మాజీరాష్ట్రపతియైన డా॥ రాధాకృష్ణన్‌కు చూచి, ఆయనతో మాట్లాడితిమి. మద్రాసు లయోలాకాలేజీఫాదర్సు వద్ద సెలవు తీసుకొని 4-30 P. m కు విజయవాడకు బయలుదేరితిమి. రాత్రి ప్రయాణమును సరదాగా గడపితిమి. 14-9-67 ఉదయము 6-45 గం॥లకు విజయవాడ లయోలాకాలేజీ హాస్టలును చేరితిమి. ఈ విధముగా మా విజ్ఞాన యాత్ర విజయవంతముగా ముగిసినది. మాకు ఈ సదవకాశమును కల్పించిన ఆంధ్ర లయోలాకాలేజీ అధికార వర్గమునకు మా కృతజ్ఞతలు.



# పశ్చాత్తాపం

ఎన్. చౌదరిబాబు, II B. Sc.,
D. No: 1608.

రామచంద్రాపురం,
26-9-67.

బాబూ !

ఆస్తులు పోయినా, అంతస్తులకోసం ప్రాకులాడుతూ అనుక్షణం అవస్థలలో మునిగితేలే కుటుంబాలలో మనదీ ఒకటి. మీ తాతగారిచేతికి అందకుండానే మన జమీందారీలు అంతరించాయి. ఇక మీ నాన్న ఆస్తికి తగ్గ అప్పులు మిగిల్చి పోయారు. అయినా ఇన్నాళ్ళూ నీకు బాధకలుగకుండా ఉండడానికి గుట్టుగా సంసారాన్ని నడుపుకొస్తూ ప్రతినెలా నీ వడిగినంత డబ్బు నీచదువుకు పంపిస్తున్నాను. జమీందారీలు పోయినా ఆ దర్పాలు నీకుఅలవడ్డాయి. చిన్నతనంనుంచి నీ ప్రతి కదలికలో ఆ డాబు, గర్వం అన్నీకన్పించేవి. అది చూసి మీ నాన్నగారు ముసి ముసి నవ్వులు నవ్వేవారు. ఆయన మీసం ఆ నవ్వుకు గాలిలో లతలా కదలాడుతుంటే నా హృదయం పువ్వులా విల విల లాడేది. నీ హాయిందా తనంతోబాటు నీ దర్పం కొమ్మల వేసే వయసులో మీ నాన్నగారు పోయారు. ఆనాటినుంచీ నేను ఆ దర్పాన్ని దర్పాలను అణచాలనే ప్రయత్నించాను. కాని అవి నాకు లొంగకుండా మోడువారి పోయాయని ఇప్పటివరకు గ్రహించలేదు.

ఇన్నాళ్ళనుంచీ నీ వడిగినంత డబ్బు పంపిస్తూ నిన్ను చెడగొట్టానేమోనని బాధ కల్గుతున్నది. నీది బాధ్యత తెలుసుకొనే వయసు. ఇది జీవితంలో మొదటి దశ. నా మాట విను బాబూ. అర్థంలేని అహంకారాలు, అనవసరమైన దర్పాలుమాని, వినయంతో, అణకువతో విద్య నేర్చుకొనవలసిన వయస్సు యిది. జీవితంలో బాల్య, యౌవన, కౌమార, వార్ధక్యాలు తిరిగి చూసేంతలో నీ మీదుగ ఒకదాని వెనక ఒకటి దాటిపోతూ వుంటాయి. నీవు యౌవన, కౌమారాలలో ఎన్ని బంగారు హర్మ్యాలు నిర్మించాలని కలలుగన్నా, వాటికి పునాది బాల్యంలోనే నిర్మించాలి రాజా! ఇది మరచిపోతే జీవితం అంతా అందరాని తారల్లా కనిపించే ఆశా జ్యోతుల కోసం పడుతూ లేస్తూ సాగిపోవాలి. అది రాజదర్పం అనిపించుకోంటుందా ?

ఇదంతా నేను ఎందుకు వ్రాస్తున్నానో అర్థమయిందా రాజా? మొన్న మన వీధి బడి పంతులు రామయ్యగారు పట్టణం వచ్చారు. అప్పుడు నీ పాత స్నేహితుడు రమణ కన్పించి నీ గురించి అన్ని విషయాలు చెప్పాడట. అంతమంచి స్నేహితుణ్ణి నీరూము నుంచి వెళ్ళగొట్టిన నాడే నీ పతనం ప్రారంభ మయిందనుకుంటాను. పేకాట, సిగరెట్లు మొదలైన అన్ని వ్యసనాలు, దర్పాలు నీకు అలవడిన వని విన్న దగ్గర్నుంచీ కుమిలి పోతున్నాను. ఆ పేకాట మానివెయ్యి బాబూ! నీ చరిత్ర ఒక్కసారి వెనకకు త్రిప్పి చూస్తే ఈ జూదాలవల్ల ఎన్ని ఘోరయుద్ధాలు జరిగినవో అర్థమవుతుంది. అదంటే నా కెంత అసహ్యమో అంత భయం. ఆ పేకాట పేచీలోనే మీ తాత గార్ని రౌడీలు దారుణంగా హత్య చేశారు. ఆ వారసత్వం, ఆవ్యసనం నీకు సంక్రమించ కూడదనే ఇన్నినాళ్ళ నుండీ అన్ని దేవతలకూ మ్రొక్కుకుంటున్నాను. ఇక పొగ త్రాగటం మంచి విద్యార్థి లక్షణంకాదు రాజా ! నీ నోటి పొగతో బాటు సరస్వతిగూడ ఖిన్న వదనంతో నీ నుంచి దూరంగాఅందని అంతరిక్షంలోకి ఎగిరిపోతుంది. పదిమందికి చెప్పి మాన్పించి, అందరికీ ఆదర్శంగా నిలవవలసినమంచి విద్యార్థిగా నీ కిది తగదు రాజా!

మా ఆస్తి పోయినా, మా అంతస్తు, మా ఘనత ఇదిగో అని చాటి చెప్పడానికి ఇది మార్గం కాదు నాయనా! మానవాళికి సందేశాన్నిచ్చే మంచితనం పెంపొందించుకోవాలి. నేనెంత చెప్పినా, ఏది చెప్పినా ఒక్కటే. మనం సంఘంలో తల ఎత్తుకు తిరగటానికి అటంకం వచ్చేపని ఏదీ చేయకు. పదిమందీ నొచ్చుకోకుండా మెచ్చుకొనే పనిచెయ్యి.

ఈ నెల డబ్బు పంపడానికి ఎందుకింత ఆలస్యం అయిందో తెలుసా? నీ చదువుకొరకు ఈనాటివరకూ మన భూములు ఒకటిఒకటి తరిగిపోతూ వస్తున్నాయి. మనకు మిగిలివున్న వాటిలో ఇంకొంచెం అమ్మి పంపించవలసిన అవసరం ఏర్పడింది. అందుకే డబ్బు సమయానికి చేతికిరాక నెలనెలా ఒకటవ తారీఖునకు ముందే నీకు అందేట్లు పంపించే డబ్బు ఈసారి కొంచెం ఆలస్యంగా పంపవలసి వచ్చింది. ఇదీ మన పరిస్థితి. అర్థం చేసుకొని ప్రవర్తించు.

ఇట్లు
ఆశీస్సులతో
మీ అమ్మ
జానకీదేవి.

విజయవాడ,
30-9-'67.

అమ్మా!

నాలుగురోజులు నీడబ్బు చేతికి అందకపోవడం ఎంతో మంచిదయిందమ్మా. నాకు నిజమయిన స్నేహితులెవరో, ఆప్తులెవరో సరిగా అర్థం అయింది. ఒకప్పుడూ నాచుట్టూ తిరుగుతూ, నన్ను ఇంద్రుడు చంద్రుడు అని పొగడుతూ, నేను విదిలించిన ఎంగిలి మెతుకుల కోసం కుక్కల్లా కొట్లాడుకుంటూ తిని తిరిగే వెధవలే, నాచేతిలో నాలుగురోజులు డబ్బులేకపోతే తప్పుకొని తిరుగుతున్నారమ్మా. కావాలని స్నేహితులని వాళ్ళదగ్గరకువెళ్ళినా పురుగు కన్నా హీనంగా విదిలించి పారేస్తున్నారమ్మా. ఇకనాకు సిగ్గెందుకు అన్ని విషయాలు దాచకుండా చెప్తాను.

నీవు నేనేమి చదువుతున్నానో, దానికి ఎంతఖర్చు వుతుందో తెలుసుకోకుండా మొదటి నుండీనే కోరినంత డబ్బు పంపిస్తూ వచ్చావు. నేనుమొదట క్లాసులకు వెళ్ళినప్పుడు వెనక బెంచీలలోచేరి మాష్టారి పాఠం వినకుండా కేరింతలుకొట్టే వాళ్ళచే బాగ ఆకర్షింప బడ్డాను. క్రమంగా నాదగ్గర డబ్బుచూసి నాచుట్టూ తిరగడం మొదలుపెట్టారు. కొద్దిరోజుల లోనే నేనిక్కడకు ఎందుకు వచ్చానన్న విషయం మరిచిపోయాను. నా రూముని ఒక చీట్లాట క్లబ్బుగా తయారు చేశాను. మేముకేరింతలుకొడుతూ కాలేజీకి ఎగ్గొట్టి రూములో పేకాటఆడుతూ, సిగరెట్లు త్రాగుతూ వుంటే రమణ ఎన్నోసార్లు హెచ్చరించాడు. అందుకనే ప్రతిసారి నా చేతలకి అడ్డు తగుల్తున్నాడని వాణ్ణి రూములోనుంచి వెళ్ళగొట్టాను. ఆనాటినుండీ ఒక్కొక్క మెట్టూ దిగజారుతూ అంతు తెలియని అగాధాల్లోకి జారిపోయానని ఇప్పుడు తెలుస్తున్నది.

ఇప్పుడు కుత్తుకవరకు నీళ్ళలో మునిగి, ఈతచేతగాని వాడిలా వున్నానమ్మా నేను. ఏ అలో వచ్చి ఒడ్డుకు చేర్చుతుందని తప్ప వేరే ఆశలేదమ్మా. నీవు, ఇది నందనోద్యాన వనాలకి దారిచూపే పూలబాట అని చెప్పినప్పుడు విన్పించుకోక, అడుగడుగు ముళ్ళతో, బాధలతో కూడిన గమ్యంలేని మార్గాన్ని ఎన్నుకున్నాను కాని నేడు నేను తిరిగిచూసేసరికి ఆ ఉద్యానవనాల దారులన్నీ మూసుకుపోయాయి. ఇప్పుడు నా గమ్యం, అగమ్యం కాని ఎప్పటికో ఏనాటికో ఒక్క గమ్యానికి చేరుకుంటామనే ఆశ. అది ఒక్కటే నాకుమిగిలింది.

నన్ను ఈ స్థితికి దిగజార్చి ఈనాడు తప్పుకు తిరుగుతున్న వాళ్ళన్నా నాకుకోపం లేదమ్మా. ఎందుకని ఆశ్చర్యంగా వుందా? అది త్రాగుడుఅని వాళ్ళు అన్నప్పుడు అది త్రాగుడో పాపమో అని విచారించే విచక్షణా జ్ఞానాన్ని వదలి చెడుకోరి కౌగలించుకున్న నాతప్పును మించిన నేరమా వాళ్ళది? డబ్బుతో వచ్చే అప్యాయత. డబ్బుతోనే పోతుందని హెచ్చరించిన రమణమాటను పెడచెవిని బెట్టి అతనిని రూము నుంచి వెడలగొట్టిన నా నేరంకన్నా గొప్పతప్పు

చేశారావాళ్ళు? నేనుమంచిచెడు విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయిన స్థితిలోగూడ ఇదిమంచి, ఇదిచెడుఅని నాకు విడమరచి చెప్పే రమణను, రత్నమో, రాయో తెలుసుకోలేని గ్రుడ్డివాడిలా రూమునుంచి వెళ్ళగొట్టాను. ఇప్పుడునాది చేతులు కాలిన తర్వాత ఆకులుపట్టుకున్న పరిస్థితి. నన్ను క్షమించవమ్మా, నన్నుక్షమించు.

ఇన్నాళ్ళూ నేను చేసినదానికి, నా పతనానికి నేను వివరించలేనమ్మా. ఇన్నాళ్ళు నామీద ఆశలు పెట్టుకొని బ్రతికిన నీవు ఇకముందు ఏ ఆశతో బ్రతకగలవమ్మా? కాని ఇది తప్పని సరి. ఇది ఒక్కటే నాకు తెలిసిన మార్గం. నే నాలోచించిన మార్గం. నేను మన ప్రాంతాలను వదిలిపెడుతున్నాను పరిపూర్ణత కోసం చాలా దూర తీరాలకు వెళుతున్నాను ఈ నాటివరకూ నా పతనానికి కారణమై, ఈ నాడు తప్పించుకు తిరుగుతున్న వ్యక్తులు నాకు మిగిల్చిపోయినవెల లేని ఆస్తి ఒకటేనమ్మా. అదే అనుభవం. విద్యనేర్వాల్సిన వయసులో అది విస్మరించి తిరిగే జీవితంలో చివరకు మిగిలేది దుఃఖమే. క్షణికానందం ఇచ్చే జూదం, సిగరెట్లలాంటి వ్యసనాలు శాశ్వత పతనానికి దగ్గరి మార్గాలు. మనుషులను మనసుతో కొనాలి. కాని డబ్బుతోకాదు. డబ్బువలన వచ్చినది ఏదయినా డబ్బుతోటాటే తిరిగి పోతుంది. ఇది గ్రహించి అని వాళ్ళంతా వెన్ను చరచిచెప్పారమ్మా. అందుకే వాళ్ళంటే నాకు కోపంలేదు. ఈ నాడు నా బుద్ధి తుప్పుపట్టిన కొరముట్టులా వుంది. దానికి అనుభవం అనే ఆకురాయితో పదునుపెట్టి తిరిగి ప్రయోగించడానికి ప్రయత్నిస్తాను. అనుభవం అనే గ్రుడ్డి వెలుతురులో నా మార్గాన్ని వెదుక్కుంటూ పోతాను. పరిపూర్ణమయిన వ్యక్తిగా మన దేశంలో తిరిగి అడుగు పెట్టడానికి అవసరమైన పనులన్నీ అక్కడ చేయడానికి ప్రయత్నిస్తాను. ఇప్పుడు మిగిలి వున్న ఆస్తి జీవనానికి సరిపోకపోదు. నాకోసం దిగులుపడకమ్మా, ఈ నాటికైనా కన్నుతెరచి ప్రపంచాన్ని దాని నిజరూపంలో గుర్తించినందుకు సంతసించు.

నీలో ఇంతమార్పు కలిగినతర్వాత నీవు ఇక్కడే వుండి నీ విద్యను కొనసాగించ వచ్చునని నీవనగ వచ్చు. కానీ నీవన్నట్లు పునాదిలేక మేడ ఎలా నిలుస్తుందమ్మా? అందుకే నన్ను నేనుగా గుర్తించే ప్రాంతాలకు వెళుతున్నాను. నీ కొడుకు నవ్యతను సాధించి మనసులో దివ్యత్వాన్ని నింపుకు రావాలని ఆశీర్వదించమ్మా.

ఇక సెలవు.

ఇట్లు,

నీ కుమారుడు,

రా జు.





III B. Sc., M. P. C. Section I



III B. Com.,

# Outgoing Students



III B. Sc., C. B. Z. Section I



III B. A.

# నిజాయితీ

కె. రవీంద్రనాథ్,
II B Sc (M. P. C. - I)

"ఏం బాబూ! రిక్షా కావాలా?" దీనంగా అడిగాడు రంగయ్య. "అఖ్ఖర్లేదు" నిర్లక్ష్యంగా అనేసి తనదారిన వెళ్ళిపోయాడా పెద్దమనిషి. రంగయ్యకు విసుగు, కోపంతోబాటు కళ్ళల్లో నీళ్ళుకూడా పొంగుకువచ్చాయి. ప్రొద్దుటినుండి ఒక్క బేరంకూడా తగలేదు. ఎఱ్ఱటి ఎండ నెత్తిన నాట్యంచేస్తున్నా కూడా లెక్కచేయకుండా ఒకచోటయిన తిరుగుతూనే ఉన్నాడు కానీ ఒక్కళ్ళకీ తన రిక్షా అవసరం కలుగలేదు. కనీసం రిక్షా యజమానికి ఇవ్వాల్సిన కిరాయి కూడా గిట్టలేదు ఏం చేయటానికి తోచలేదు రంగయ్యకు. కళ్ళ ముందు తన రంగి, పిల్లలు దీనంగా కనబడ్డారు. తనేదయినా తీసికెళితేనే పొయ్యిలో పిల్లి లేస్తుంది. లేకపోతే పస్తే. తన అసమర్థతకు తనను తానే నిందించుకున్నాడు రంగయ్య. కాని ఏం చేయగలడు?

అంతవరకు స్వైరవిహారం చేస్తున్న సూర్యుడు రంగయ్య కోపంచూచి భయంతో మబ్బులచాటుకెళ్ళిపోయాడు. నల్లటి కారుమేఘాలు సముద్రాలలా క్రమ్ముకోసాగాయి. ఒక్కసారిగా పెదపెద్దచినుకులతో వర్షం మొదలయింది. వెచ్చటి భూమిమీద చల్లటి వర్షపుబిందువులుపడి, ఆవిర్లు వెలువడసాగాయి. ఒక విధమైన సువాసన అంతటా వ్యాపించసాగింది. రంగయ్య పూర్తిగా తడిసిపోయాడు. రిక్షాలోపల కూర్చోవాలన్న ఆలోచనకూడా రాలేదు. ఆ వానలోనే తడుస్తూ తనబాధనంతా తాను మరచిపోయి ఏదోహాయి ననుభవించసాగాడు చిన్న పిల్లవాడిలా.

"ఏయ్ రిక్షా!" అమృత ధారలా సోకింది తనకా పిలుపు. ఎవరో చెట్టుక్రిందనుండి పిలుస్తున్నారు. సంతోషంతో ఆవైపుకు మళ్ళించాడు తన రిక్షాను. రిక్షా ఆగగానే చటుక్కున రిక్షాలోకెక్కి కూర్చున్నాడతడు. ఏదో హోటల్ పేరుచెప్పి పోనిమ్మన్నాడు. రంగయ్య బేరం ఆడలేదు. ఆడదలచుకోలేదు. 'అతను' ఎంతయిస్తే అంత తీసికోవాలనుకున్నాడు.

హోటల్ ముందాగింది రిక్షా. రంగయ్య చేతిలో రూపాయనోటు క్రుక్కి మీదపడుతున్న చినుకులను చేతులతో అదుకుంటూ హోటల్లోకి గబగబా వెళ్ళిపోయాడతడు. చిల్లర లేదంటున్న రంగయ్యమాట వినకుండా. అకాన దూరానికే రూపాయి యిచ్చాడేమిటా అని నోరు తెరుచుకొని చూస్తూండిపోయాడు రంగయ్య. అప్పటికే రంగయ్య పూర్తిగా తడిసిపోయాడు. పీచు, పీచుగా ఉన్న జుట్టులో నుండి నీళ్ళు కారి మొహంమీద పడసాగాయి. నీళ్ళను తుడుచుకుంటూ రిక్షాలోకి వంగి సీటును సరిసాగాడు. నల్లటి 'బాగ్' మూలనుండి అతనికి పలకరించింది. గబుక్కున ఆ సంచిని చేతిలోకి తీసికొని పరీక్షగా చూడసాగాడు. దాన్ని తెరవాలన్న ఆరాటం అతనిలో అధికమయింది. ఎదురుగా నున్న హోటల్ వైపు చూచాడు. జనంతో కిట కిట లాడుతోంది. పని పూర్తయిన వాళ్ళు కూడా వానవల్ల బయటకు రాలేకపోతున్నారు.

ఇంతకుముందు తన రిక్షాలో వచ్చినతనిది ఈ సంచి అని గ్రహించాడు రంగయ్య. అతని కిచ్చి వేద్దామని అడుగుముందుకు వేశాడు. మళ్ళీ ఆత్రుతను చంపుకోలేక తెరచి చూశాడు!! తన కళ్ళను నమ్మలేకపోయాడు. రంగయ్య దాన్నిండా కరెన్సీనోట్లు. అంత డబ్బు చూశాక మరి అతని అడుగు ముందుకు పడలేదు. ఏదోతెలియని రాక్షసత్వం అతన్ని ఆవేశించింది. దొంగచూపులు చూస్తూ రిక్షాను ముందుకు పోనిచ్చాడు. నిర్మానుష్యంగా ఉన్న రోడ్డుప్రక్కన ఆగింది రిక్షా. రిక్షాలోపల కూర్చుని మళ్ళీ సంచితెరచి చూశాడు రంగయ్య. లెక్కలేనన్ని నోట్లు!!! కట్టలుగా కట్టి వున్నాయి రంగయ్యకళ్ళు చెదిరిపోయాయి. తన

జీవితంలో ఎప్పుడూ ఒక్కసారిగా అంత డబ్బు చూడలేదు. దానివాళ్ళ లేచి ఎవరి మొహం చూశాడో గాని.... అబ్బా! ఏ మదృష్టం తనికి రిక్షా త్రొక్కి బతకక్కర్లేదు. ఈ డబ్బుతో తను, తనరంగి, పిల్లలు హాయిగా మిగ కాలేసుకుని హాయిగా కొన్నాళ్ళపాటు బతకొచ్చు. ఖాళీజీవితాన్ని తలచుకొని ఒకటే మయిన మురిసిపోతున్నాడు రంగయ్య

ఒక్కసారి అతనిలో ఏ మూలో దాగున్న మానవత్వం పీపమీద చరిచింది. ఉలిక్కిపడ్డాడు రంగయ్య. తన రిక్షాలో వచ్చినతని మొహం కళ్ళముందు మెదిలింది. ఇంత డబ్బు పారేసుకుని ఎంత బాధ పడుతూంటాడో!! చివుక్కుమంది రంగయ్య మనసు. అయినా మనస్సును అదుపులో పెట్టుకుని పరిపరి విధాల ఆలోచించసాగాడు. అరు గోపోళ్ళు. ఈ కాస్త డబ్బు పోయినా ఫర్వాలేదు. ఏమో! అతనిది కాదేమో యీ డబ్బు. ఎవరికైనా వప్పచెప్పమని వాళ్ళ యజమాని పంపించాడేమో. అయినా తనకీ డబ్బువల్ల వచ్చే సౌఖ్యంకంటే అతనికి పోయినందువల్ల వచ్చే దుఃఖం వేయిరెట్లు ఎక్కువగా ఉంటుంది. ఛీ! ఛీ! తనెంత పాపమని చేశాడు. పాపం! అతను ధర్మాత్ముడు. ఈ రూపాయి యిచ్చేసి వెళ్ళిపోయాడు అతనికి పాపం కాస్తంత మతిమరుపుకూడా వుందేమో!!

అయినా ఇంత డబ్బువుంటే కళ్ళు నెత్తికెక్కుతాయి తనకు. ఇంక రంగిని, పిల్లలను సుఖపెడతానని నమ్మకం ఏంటి? ఏమో! డబ్బు పాపిష్టిదంటారు. ఇది తనను దేంట్లోనైనా దింపొచ్చు ఈ డబ్బుతో తను ఎన్నాళ్ళని బతగ్గలడు? డబ్బుంటే ఖర్చుచేసే వరకు నిద్రపట్టదు. ఛా! ఇన్నాళ్ళు ఏ ఒడుదుడుకులు లేకుండా బ్రతుకుతున్నాడు తను. ఇప్పుడీ డబ్బువల్ల ఏమయినా జరగవచ్చు. అతని డబ్బు అతనికి వప్పచెప్పి ఒక మంచిపని చేశామన్న తృప్తయినా మిగులుతుంది. యీతను ఈ జన్మలో రిక్షాత్రొక్కి అంత డబ్బు సంపాదించలేకపోవచ్చు. కానీ అసంతృప్తినికూడా సంపాదించలేకపోవచ్చు. ఏది ఏమయినాసరే ఈ డబ్బు 'అతనికి' తిరిగి ఇచ్చివేయ వలసిందే. ఈ నిర్ణయానికి వచ్చేసరికి అప్పటివరకు అనేకమయిన ఆలోచనలతో మొద్దుబారిన అతని మనస్సు తేలికయింది.

వర్షం ఉధృతంగా పెరిగిపోతోంది. రిక్షా వెనక్కు తిరిగింది. అతడీ వర్షంలో ఎక్కడికీ వెళ్ళలేడన్న ఆలోచన వచ్చేసరికి రంగయ్య రిక్షా వడివడిగా త్రొక్కసాగాడు.

హోటలంతా కోలాహలంగా ఉంది. హోటల్ వరండాలో సంధానికి అనుకుని దిగులుగా నిలబడ్డాడు 'అతను'. అతని మొహం కళావిహీనంగా ఉంది. కళ్ళు నీటితో పెద్దవిగా ఉన్నాయి. ఏ నిముషంలోనైనా కట్టలు తెంచుకుని ప్రవహించటానికి సిద్ధంగా ఉన్నాయి.

రిక్షాను అంతదూరంలోనే ఆపి, చేతిలో 'సంచి' పట్టుకుని 'అతని' వైపు పరుగెత్తాడు రంగయ్య. రంగయ్యను చూడగానే 'అతని' కళ్ళు మిలమిల మెరిశాయి.

"బాబూ! మీ........" రంగయ్య వాక్యం పూర్తి చేయకముందే 'బాగ్' తీసుకుని తెరిచి చూసుకున్నాడు. తృప్తిగా నిట్టూర్చాడు 'అతను.' 'అతని'కి నోటివెంట మాట రావటల్లేదు. చెంపల మీదుగా జారిపోతున్న కన్నీటిని అద్దుకున్నాడు. చివరకు గొంతు పెగుల్చుకొన్నాడు.

"నిజంగా నీమేలు నేను మరి పోలేనోయ్. ఈ డబ్బే కనకపోతే నా ఉద్యోగం ఊడేది. నిజంగా.... నిజంగా నీవునాకు ఎంతో సహాయం చేశావు. ........ ఇంద – ఇది తీసికో." జేబులోనుంచి పది రూపాయల కాగితం తీశాడు.

"ఉంచండి బాబు........" ఏదో తెలియని తృప్తితో వెనుదిరిగాడు రిక్షా రంగయ్య.

డబ్బుకు కటకటలాడుతున్న ఈ రోజుల్లో కూడా ఇంత నిజాయితీగా బ్రతికే వాళున్నారా? అని ఆశ్చర్యపడుతూ ఏమీ మాట్లాడలేక రంగయ్య వెళ్ళిన వైపుకే చూస్తూ నిలబడి పోయా'డతడు'.

# కౌలాయుత స్త్రైనవము:


బి. యస్. అప్పారావు,
I బి. యస్సి.


పచ్చని సంసార - మప్పులకు నెరయగన్
పట్టమున్ పొందిన - పల్లెటూ రబ్బాయి
ఉద్యోగమున్‌జూడ - ఊర్లన్ని తిరిగాడు
నిష్ప్రయోజకుడై - నీళ్లు నమిలాడు

ఏదకొక నాడొక - సుముహూర్తంబందు
అధికారుల మెప్పు - అధికంగ పొందాడు
ఉద్యోగమిచ్చారు - ముదముతో నిండగ
వద్దు పొమ్మన్నారు - మూర్ఛపోవంగ

"అధికార మత్తుడొక - డల్లునకు పనిజూడ
ఆదేశమంపగ - నాజాబు జూచుకొని
నిరాయుధులమై - నిన్ను నిరసించితిమి
సత్ప్రవర్తనశీల - సద్గుణీ అనగ"

ఆవేశ ముప్పొంగి - ధైర్యంబు దిగజార
అధికార వర్గముల - అవినీతి నూహించి
మతి భ్రమింపగ - మంత్రిగారింటిలో
మనుమడై పుట్టుటకు - పరలోకమేగాడు

అడుసునన్ నాటిన - స్తంభంబురీతిగ
రాజ్యాంగ మంతయు - రాణించుచుండగ
విద్యావిహీనుడె - విద్యార్థి కారవగ
కాళిదాసాదులకు - తావెక్కదుండు.

★

# కళాపూర్ణోదయము – పింగళి సూరన

జొన్నల వేమా రెడ్డి,
మొదటి సంవత్సరము. బి. యస్‌సి.

ఇప్పటివరకు తెలుగు సాహిత్యమునందు మనకు లభించు ప్రక్రియలను పరిశీలించినచో వానిని రచించిన వారిలో ఎక్కువమంది కథా మూలములను రామాయణ, భారతాది ఇతిహాసములనుండి పురాణములనుండి గ్రహించి, సంఘటనలను, వర్ణనలను కల్పించి వానిని వృద్ధిపఱచి గ్రంథములను రచించిరి. కాని కొలదిమంది కథా వస్తువులను ఊహించి గ్రంథ రచన గావించిరి. అట్టి వారిలో ప్రప్రథముడు పింగళి సూరన. పూర్వకవులు తమ గ్రంథములందు రంభా నలకూబరులు, ఊర్వశీ పురూరవులు, పార్వతీ పరమేశ్వరులు, లక్ష్మీనారాయణులు మొదలగు జంటల యొక్క ప్రణయమును గురించి వర్ణించిరే కాని సరస్వతి చతుర్ముఖుల జోలికెవ్వరును పోరైరి. సూరన తన మేధావిభవముచే బ్రహ్మసరస్వతుల ప్రణయ చేష్టలనే కథగా 'కళా పూర్ణోదయము' రచించెను. ఇది మూడు జన్మలకు సంబంధించిన కథ. ప్రబంధ కవులెవ్వరి యందును కనబడని ప్రతిభయు, భావనాశక్తియు, సందర్భ శుద్ధియు, పాత్రోచిత పద్య రచనయు ఇందు సుప్రసిద్ధములు. సూరనకు ముందు గాని పిదపగాని ఇటువంటి మహోత్తమమైన గ్రంథమును రచించినవారు లేరు.

తెలుగు సాహిత్యమును బాగుగా పరిశీలించినచో పెక్కు కవులు తమకు పూర్వ కవుల ననుసరించి రచన గావించుట తేటతెల్లమగును. ఉదాహరణమునకు ఆంధ్ర కవితా పితామహుడైన అల్లసాని పెద్దనయే శ్రీనాథుని అనుసరించి కొన్ని పద్యములను వ్రాసెను. కాని సూరన పూర్వుల ననుసరింపక స్వతంత్ర రచనను గావించి తన ప్రతిభను చాటుకొనెను. "సూరనార్యుడు కొన్ని చోట్ల నన్నెచోడుని అనుకరించియున్నా"డని శ్రీ మానవల్లి రామకృష్ణ కవి గారు వ్రాసి యున్నారు; కాని సందర్భము భిన్నములుగ నుండుచోట్ల భాషయు కొంత సాదృశ్యముండొచ్చుట యప్రకృత్యముగాదు. కావున పోలికలుబట్టి చౌర్యము నాపాదించుట తగదు. పూర్వకవులు తమ గ్రంథములందు ముఖ్యముగా శృంగారమునకే ప్రాధాన్యతనిచ్చిరి. వారి గ్రంథములందు శృంగారము దక్క మిగిలిన రసములు మృగ్యమనియే చెప్పవచ్చును. కాని సూరన అట్లుగాక కళా పూర్ణోదయము నందన్ని రసములను బాగుగా పోషించెను. శృంగార రసమును పోషించు సమయమున ఈయన ఔచిత్యమును పాటించి పాత్రలచే సందర్భోచితవాక్యములు పలికించెను. పూర్వకవుల వలె కథాహ్రస్వత, వర్ణనాధిక్యములతో తన గ్రంథము ప్రబంధమార్గమున రచింపక తగినంత కథ యుండునటుల చూచుకొనెను.

కల్పనా సామర్థ్య మీతనికిబోలె నాంధ్రులలో మరెవ్వరికిం గానము; తిక్కనాదుల కుండవచ్చునేమో! సూరనయందు ప్రబంధ కవులకుండగల వర్ణనాశక్తితోడ వారికిలేని కథా కల్పనా శక్తియు, వివిధములైన సందర్భములను సంధానమునకుం దెచ్చు ప్రతిభయు, సహజవాసనలు, మరియు భావనా శక్తితోడు భాషా శక్తియు నీతనికి కలదు. కవితా స్వరూపమును, ప్రభావమును వర్ణించుచు వ్రాసిన యీ పద్యమిందులకు నిదర్శనము.

లయ విభాతి—

చలువగల వెన్నెలల చెలువునకు సౌరభము
కలిగినను సౌరభముఁ జలువయుఁ దలిర్పం

పొలుపెసగు కప్పురపుఁబలుకులకు గోమంత
నెలకొనిన సౌరభముఁ బలుకు పద్యముంగో
మలతయును గలిగి బనముల మిగుల బెంపెసగు
మలయ పవనంపుఁగొదమలకు మధురత్వం
బలవడిన సీధువుని కలదనగవచ్చు గను
వెలయఁగల యీ సుకవి పలుకులకు నెంచన్.

భావము శైలిని మించినదా! శైలి భావమును మించినదా? యని వెఱగొనందగు నగ్రగణ్య పద్యములలో నిదియొకటి. మఱియు సూరన తన సమకాలికుడయిన షేక్స్పియర్ వలె నందందు ప్రశంసింగూర్చిన విచారములను తన కథకును భంగములేని మాడ్కి పాత్రములచే యనఁ జేసియున్నాడు. దృష్టాంతము: మణికంధరుడు చేసిన దండక యాపమగు కృష్ణ స్తవమును గూర్చి కలభాషిణి ప్రశంసించిన తెఱగు —

సీ॥ పొసగ మున్నెప్పుడున్ బోహళించినరీతి
దమలోన దొరయు శబ్దములు గూర్చి
యర్థంబు వాచ్యలక్ష్య వ్యంగ్య భేదంబు
లెరిగి పర్యోషత నెసగఁజేసి
రస భావములకు నర్హంబుగ వైదర్భి
మొదలైన రీతులిమ్ముగ సమర్చి
రీతుల కుచితంబులై తనరారెడు
ప్రాణంబులింపుగా బాదుకొల్పి
తే॥ యమకానుప్రాసములును యమకాదులునగు
నట్టి యర్థ శబ్దాలంక్రియలు ఘటించి
కవిలఁ జెప్పఁగ నేర్పు నతనికి వసునకు
వాంఛితార్థంబు లొసగనివారు కలరె॥

పాత్ర పోషణ యందు సూర్య అద్వితీయమైన ప్రతిభను ప్రదర్శించెను. ఈయన రంభా నలకూబరద్వయంబులను సృష్టించి వారిమధ్య వివాదముల నేర్పరచిన ఘట్ట మత్యద్భుతము; మరువ దలచినను మఱువ రానిది. ఈ విధముగా ఇద్దరు నాయికలను, ఇద్దరు నాయకులను ప్రఖ్యాత ఆంగ్లకవియైన షేక్స్పియరు మహాశయుడు తన గ్రంథమైన 'కామెడీఆఫ్‌యరర్స్' (Comedy of errors) నందుసృష్టించెను. సూరనయు షేక్స్పియరును సమకాలికులైనను వీరిరువురి నడుమ ఒకరి పేరొరికిగూడ తెలియజాలనంతటి దూరము. అయినను ఒకేరకమయిన భావము ఇరువురు మహాకవులకు నేకకాలమున కలుగుట ఆశ్చర్యకరముగా నున్నది!

కళాపూర్ణోదయమునందు నూతన పాత్రపోషణ యందేగాక స్వాభావిక, యమకాది అలంకారములతో పద్యములు రచించుటయందును మిక్కిలి శ్రద్ధవహించెను. ఈ క్రిందిపద్యములను పరిశీలించినచో సూరనకు అలంకారము లుపయోగించుట యందలి ఇష్టమును, అతని యొక్క ప్రకృతి పరిశీలనా శక్తియు బయల్పడును.

సీ॥ పసిమి పోనెండిన పసుపు బుట్టయుఁ బోలె
పర వెంట్రుకలఁ గద్వారిమువలన
నులిగొన్న చేఁడి పుర్వుల నూలిపట్టి నా
ననురెడు ముసిత విస్పోటముల వలనఁ
గడుఁ బిట్టిపటి బంగరుపూత పొక్కిళ్ళ
వసువు సూపెడి మేఁదవళుల వలన
దునిసి ప్రేలెడు ప్రూకు దునకల దలపించు
బహు వక్షోజలంబనము వలన
తే॥ ఘూకరంపముల బొచ్చున ఘోర వృత్తిఁ
దనరుఘన కాస కుహి కుహి ధ్వనులవలన
భావజాడు వెళ్ళిపోయిన పాడు మేడ
పగిదిఁ గాన్పించు ముదునలి పడఁతి యొకతె.

సీ॥ ఆవులు నాక గొన్నలు మోడ్పు పులులును
బులులచన్ గుడువంగఁ బోవు లేళ్ళు
లేళ్ళ చెర్లాట రక్షింపలేడు హరులును
హరులు గోళ్ళను గోఁక నలరు కరులు,
గరుల కటాళి పైఁబరి నాడు పాములుఁ
బాముల లాలించు బర్హితతులు
బర్హితతుల ప్రక్కఁ బాయని యెలుకలు
నెలుకలఁ బెంచు పిల్లులును గలిగి
తే॥ యపుడు వెఱఁగొనరించె నాయంగ నలకుఁ
గీరభాషిత ఘోషితాఖిల తపస్వి
పటల తారక బ్రహ్మ విభావనంబు
భావిత శుభావనంబు తపోవనంబు.

సూరన పెక్కు కవులకువలె పద్యములు మనోహరముగను, భావగంభీరములుగను రచించుటయే గాక కళాపూర్ణోదయమునందు పద్యరచనయందు చిత్ర కవిత్వమును చెప్పెను. ఈ చిత్ర కవిత్వ

మెటువంటిదో పరిశీలింతము. ప్రథమాగము, ద్వితీయాగమాది బ్రాహ్మణ అనుజులు నల్వురు మదాశయ మహారాజుతో పలికిన పద్యము.

క. "మాయమ్మానను నీవే
రాయలవై కావ దేవరా జేజేజే :
మాయాతుమలానిన యది
పాయక సంతోసమున్న పలమిలసామి,"

ఈ పద్యమును తెనుగునను సంస్కృతమునను చదివి అన్వయింపవచ్చును. తెలుగు పరముగా అన్వయ క్రమము - దేవరా జే. జే. జే. ఇలసామి నీవే రాయలవై కావ ఉన్నపలము సంతోషము పాయకమా యాతుములు ఆనిని యది మా యమ్మానను.

టీక. దేవరా=ఓ రాజా: జే జే జే = జయ జయ జయ యని యాశీర్వచనము (ఎల్లవారి కంటె నుత్కర్షముగల్గి యుండుమని యర్థము.) ఇలసామి= ఓ మదాశయుడా, నీవే, రాయలవై=రాజువై (బహు వచనము గౌరవార్థము). కావన్ = రక్షింపగాన్, మాయాతుమ=మా మనసులను (ద్వితీయార్థమున ప్రథమ) ఆనినయది=ఆశ్రయించినది. ఉన్నఫలము= తక్కిన ప్రయోజనము సహితము. ఆనినయది=(నీవు పాలనము చేయగా మాకు సంతోషమును దక్కిన యెల్ల ప్రయోజనములును సమకూడెనని భావము) మాయమ్మాన=మాతల్లి యాన.మ=మమ(మామకా ఇపుప్రార్థనార్థక రూపాంతరము మీద చెప్పిన యర్థము నిజమని నిర్ధరించుట కీ వాక్యము లోకరీతి ననుసరించి చెప్పబడెను.)

తా. రాజా : నీకు జయమగుగాక : భూమీశా ! నీవు పాలకుడవయి కాపాడుటవలన ఫలమగు సంతోషము మా మనస్సులందు నెలకొనినది మా యమ్మతోడు సుమా !

సంస్కృతమున అన్వయ క్రమము : (హే) సునీవే, ఆయమ్ - మామాన, రాః అలవా ఏకా అవత్ ఏవ. అజేజే రాజే మా ఆయాతు, మలానిన. (హే) పాయక. సంతః యది అనముత్ నపల; మిల. అమీసా.

టీక. సునీవే = శోభనమైన మూలధనముగల రాజా ! ని. శ్రీకట్వక్షుబంధేZ పిసిపీపరిపడేZ పిచ. అమ. ఆయమ్= వచ్చుబడిని, మామాన = గౌరవింపనుము. (వచ్చుబడిని గౌరవించి మూల ధనమును విశేషముగా పెచ్చింపకు మని యాశయము.) రాః = ధనము ని. 'అర్థరై విభనా అపి' అమ అలవా = నాశనము లేనిదియు, ఏకా= ముఖ్యమైనదియు, అవత్ + ఏవ - అవదేవ =(తన్ను రక్షించువానిని) కాపాడునదియు (అగును.) అజేజే = (అజం యజతీతి అజేట్ తస్మైయి) విష్ణుని పూజించెనుని, 'అజశ్శంభో విష్ణుకా బ్రోః కామే భాగే రఘోస్సుతే' నానా. రాజే= రాజుకొరకు మా= లక్ష్మి, ఆయాతు =వచ్చును ని. 'ఇందిరాలోకమా తామా' అమ. మలాని = పాపములు. న = చేరవు (విష్ణునుద్దేశించి (క్రతువులు) చేయు వారికి సకల సందపలు కల్గుననియు పాపములు తొలగుననియు నాశయము.)

పాయక ఓ = రక్షకుడా! సంతః = విద్వాంసులు. యది = (వచ్చిరి) యేని, అనముత్ = సంతోషము లేనివాడవై, నపల = తొలగి పోకుము, మిల = (సంతోషముతో వారిని) కూడికొనుము (విద్వాంసులు వచ్చిన యెడ వారికి విముఖుడవుగాక దర్శన మిమ్మని యాశయము ఏలయన) అమీ=ఈ విద్వాంసులు సా = ఆ లక్ష్మియే, (విద్వాంసుల రాక సంపత్కరమని భావము)

తా :- శోభనమైన మూలధనముగల ఓ రాజా రాబడిని గౌరవించి మూలధనమును విశేషముగా పెచ్చింపకుము. ధనము నాశనములేనిది. ముఖ్యమైనది. మిగుల మిక్కిలి తన్ను రక్షించు వాని కాపాడునది. విష్ణుని పూజించెడు రాజుకొరకు లక్ష్మి వచ్చును. అటువంటివానిని ఎట్టి పాపములును చేరవు. ఓ రక్షకుడా ! విద్వాంసులు వచ్చినపుడు విముఖుడవుగాక వారికి దర్శనమిమ్ము, విద్వాంసులరాక సంపత్కరము సుమా !

ఇంక ప్రథమాగముందు కిరా పూర్ణోదయునితో పలికిన పద్యమును పరిశీలింతము.

క. తా వినువారికి సరవిగ
భావనలో నాను నతభావి సుతేజా
దేవర గౌరవ మహిమన
మా వంసిన కవిత మరగిమాకు సదీశా :"

ఈ పద్యమును మొదటినుండి క్రమముగా చదివిన తెలుగుపరమైన అర్థమును దీనినే త్రిప్పి (చివరి

నుండి) చదివిన సంస్కృత పరముగా వేరొక అర్థమును లభించును. ఈ అర్థములె ట్టివియో పరిశీలింతము.

తెలుగు పరముగా అన్వయక్రమము :

అతివిభాసుతేజా, అధీశా, దేవర గౌరవమహిమన, మా వలసిన కవిత, తాన్, వినువారికి, సరవిగన్, భావనతోన్, మాను, మరిగి, అనున్.

**టీక**

అతివిభాసుతేజా = మిక్కిలిగా వ్యాపించెడు మంచి ప్రతాపముకల, అధీశా = ఓ రాజా! దేవర గౌరవమహిమన = మీ గౌరవాతిశయము చేతనే, మా వలసిన కవిత = మాకు గావలసిన కవిత్వము, తాన్ = అది, వినువారికిన్ = శ్రోతలకు సరవిగన్ = అనుకూల్యము గలుగునట్లు భావనతోన్ = తలపుతో, మాకిన్, మరగి = వశపడినదియై, అనున్ = ఆశ్రయించును.

తా : మిగుల తేజోవంతుడవగు రాజా! తమ గొప్ప మహిమాతిశయము చేతనే మేము కోరునట్టి కవిత్వము వినువారికిఁదగినట్లు మా కలవడును.

ఈ పద్యమును తలక్రిందుగ జదివిన :—

శాధీనకు మాగిరమత, వికసిలవమాన మహిమ
వరగౌరవదే
జాతేసు విభావితినను, నా తోనవ భాగవిరస
కిరి వానువితా.

పద విభాగము : శాధి - ఇన - కుమ్ - ఆగిరి - మత - వికససి - లవమాన - మహిమవర గౌరవదే - జాతే - సువిభో - ఇతినను - నా - అతః - నవభాః - గవి - రస కిరి - నా - అనువితా.

టీక : ఇన = ఓ ప్రభువా ! ని 'ఇనస్సూర్యే ప్రభౌ' అ. కుమ్ = భూమిని, ని. 'గోత్రాకుః పృథివీ పృథ్వీ;' అ, ఆగిరి = పర్వతములున్నంత కాలము, శాధి = శాసింపుము (చిరకాలము భూమిని పాలింపుమని భావము) మత = ఓ సర్వసమ్మతుడా ! వికసని = మిగుల శోభిల్లుచున్నావు. లవమాన = రాముని కుమారుడైన లవునకు వలెఁజితౌనత్యము గల రాజా ! ని. 'మానః స్త్రీ శాంకోపటేదే గర్వే చిత్తోన్నతావపి' నానా. మహిమవరగౌరవదే = గొప్పతనముచే నెక్కువ గౌరవము నిచ్చెడు, సువిభో = మంచిరాజు, ఇతి = ఇట్లు, జాతే = కలుగగా, నను = ఓయి, నా = మనుజుడు, అతః = ఆ రాజుచేయు గౌరవము వలన, నవభాః = నూతనమైన తేజముగలవాడై, రసకిరి = శృంగారాది రసములను వెదజల్లెడు, గవి = వాణి (విద్యయని యర్థము) కలుగగా, అనువితా = స్తోత్రము చేయనివాడా ? (చేయువాడే యని యర్థము)

తాత్పర్యము : ఓ ప్రభువా ! భూమిని పర్వతము లున్నంతకాలము శాసింపుము. ఓ సర్వసమ్మతుడా ! మిగుల శోభిల్లుచున్నావు. రాముని కుమారుడైన లవునకు వలె జితౌన్నత్యముగల రాజా ! గొప్పతనముచే ఎక్కువ గౌరవము నిచ్చెడు మంచిరాజు ఇట్లు కలుగగా, మనుజుడు ఆ రాజుచేయు గౌరవము వలన నూతనమైన తేజము కలవాడై శృంగారాది రసములను వెదజల్లెడు వాణి కలిగి స్తోత్రము చేయును.

ఇట్లు చిత్ర కవిత్వ మునరించుట కొద్దిమంది మహాకవి పుంగవులకు మాత్రమే వలను పడును. అట్టి వారిలో సూరన సుప్రసిద్ధుడు.

సూరన నాగసుతాసనుడై నన్నయ, చిన్నయ సూరాముల వలె వచన రచన గావింప కున్నను ఈయన గావించిన వచన అంత పేలవమైనది కాదు. ముఖ్యముగా చతుర్ముఖుడు తన ప్రణయ చేష్టలను కథగా చిలుకకు చెప్పిట విమ్మట సరస్వతీదేవి ఆ కథ యొక్క అర్థమును చెప్పు ఘట్టమున సూరన గావించిన వచన రచనా మాధుర్యమును చవిచూడవలెనన్న దానిని చదివియే చూడవలయును గాని చెప్పనలవికాదు.

ఈ విధముగా సూరన మణితము, మణిహారము, మణి స్తంభము, మణికంధరుడు ఆదిగాగల మణి పాత్రంచే ఒప్పును తెలుగు సాహిత్యమున మణిహూస వంటి ఈ కళాపూర్ణోదయమును బ్రహ్మ సృష్టముగా తా సృష్టించి తన ప్రతిభను చాటుకొనెను. సూరనకు వలె చిత్రవిచిత్ర కవితారీతులతో, జిగిబిగి వడకల కథాగమనములతో కళాపూర్ణోదయమువంటి గ్రంథమును ఏ సాహిత్యము నందైనను సృష్టించినవారలు 'నభూతో నభవిష్యతి' చదువరుల హృదయములను ఆనందాబ్ధి నోలలాడించు కళాపూర్ణోదయమును రచించిన సూరనకు తెలుగు పాఠకులెంతయో ఋణపడియున్నారు.

---

ఈ వ్యాసము కళాపూర్ణోదయ కావ్యము. కవిత్వతత్త్వ విచారము మున్నగు గ్రంథము లాధారముగా రచింపబడినవి.



3

# నిర్భాగ్యులు

పి. వి. సుబ్బారావు, Final B. Sc.
D. No. 2268.

అప్పుడే తెల్లవారబోతోంది. ప్రాతఃకాంతులు నలుమూలలా అలుముకుంటున్నాయి. పక్షులు కలకలా రావాలతో అరుణోదయానికి సుస్వాగతం పలుకుతున్నాయి. సంధ్యా వందనాది కార్యక్రమాలను ముగించుకుని సావిట్లోకి వచ్చిన 'రామనాథం'గారు 'సూర్యా'న్ని నిద్ర లేపటానికి ఉపక్రమించారు. సూర్యం లేచినట్లేలేచి రామనాథంగారు అవతలకి వెళ్ళగానే తిరిగి ముసుగుతన్నాడు.

* * *

'సూర్యం' 'రామనాథం'గారి ద్వితీయపుత్రుడు, చిన్నతనంలోనే తల్లిని కోల్పోవడంచేత గారాబంగా పెరిగాడు. ఒటి పెంకి ఘటం. చదువుకి వాడికి బారెడు దూరం. ఏదో బొటాబొటీ మార్కులతో క్లాసులన్నీ దాటుకుంటూ స్కూల్ ఫైనల్ కొచ్చాడు.

* * *

రామనాథంగారు మేష్టరు గిరీ వెలగపెడ్తూ నెలకు డెబ్బయిఐదు రూకల ఆరసతో జీవనయాత్ర సాగిస్తున్నారు. రామనాథంగారి పెద్దకొడుకు 'రఘు' బుద్ధిగా చదువుకుని స్కూల్ ఫైనల్ పాసయ్యి ఆర్మీలో జేరతానంటే, పరిస్థితుల్ని ఆకళింపు జేసుకోగలిగిన రామనాథంగారు మనస్ఫూర్తిగా దీవించి పంపారు. సామాన్య సైనికునిగా జేరిన రఘు విద్యావంతుడు, ఉత్సాహవంతుడు కావడంచేత రెండేళ్ళలోనే 'కమిషన్డు సర్వీసు'కు సెలక్టయి సెకండు లెఫ్టినెంట్ అయ్యాడు. తనెలాగో పెద్ద చదువు చదవలేమకదా తమ్ముణ్ణయినా చదివిద్దామని రఘు ఆశ. కాని సూర్యంకు చదువంటే గిట్టక పెద్ద సమస్యయై కూర్చున్నాడు.

సూర్యం ఎలాగో కష్టపడి ద్వితీయ పర్యాయం స్కూల్ ఫైనల్ పరీక్షలో నెగ్గాడు. ఇంక చదువుకు స్వస్తి చెప్దామనుకుంటే అన్నయ్య రఘుమాట కాదనలేక పి. యు. సి లో చేరవలసి వచ్చింది. సూర్యం కాలేజిలో జేరిన తర్వాత మరింత అల్లరి చిల్లరిగా తిరగడం మొదలు పెట్టాడు. సహవాస దోషాన దుర్వ్యసనాలు కూడా అబ్బాయి. దీనితో రామనాథంగారికి మనశ్శాంతి లేకుండా పోయింది. మొదట వద్దనుకున్న సూర్యం సంగతి రఘుకు వ్రాస్తేనే మంచిదనే నిర్ణయాని కొచ్చారు.

* * *

అవి పాకిస్తాన్ భారతదేశంతో సంఘర్షణ సాగిస్తున్న రోజులు. ఉత్సాహవంతుడూ, యువకుడు, అయిన రఘును, సియాల్‌కోట రంగానికి ప్రమోషనుతో బదిలీ చేశారు. అక్కడి వాతావరణం భయంకరనిశ్శబ్దంతో ప్రతిధ్వనిస్తున్నది. 'లెఫ్టినెంట్' రఘు అప్పుడే నైట్‌పెట్రోలింగ్‌కు బయలుదేర బోతున్నాడు. తండ్రి వ్రాసినలెటర్ అందినది అప్పుడే. తమ్ముని ప్రవర్తన గురించి రామనాథంగారు ఆదుర్దాగా వ్రాసిన విషయాలు మనస్సును కలచివేయసాగాయి. మనస్సు సరిగాలేని రఘు పెట్రోలింగ్‌లో అజాగ్రత్తతో శత్రువు కాల్పులకు గురియై అసువులు బాసి వీరమరణంపొందాడు.

* * *

రఘు మరణవార్త రామనాథంగారికి గొడ్డలిపెట్టు అయింది. కాని ఈ సంఘటన సూర్యంలో ఆకస్మిక మార్పును కలుగజేసింది. చిన్నతనం వదిలిన సూర్యం మనస్సు పరిస్థితుల్ని అర్థం చేసుకుంది. సూర్యం రామనాథంగార్ని ఓదార్చాడు. తాను కష్టపడి చదివి అన్నగారి ఆశయాన్ని నెరవేర్చాలనుకున్నాడు. అంతే. ఆ రోజు నుండి సూర్యం పూర్తిగా మారిపోయాడు. ఎప్పుడు చూసినా చదువుతూనే వుండేవాడు. అహో రాత్రులు కష్టపడి చదువుతుంటే ఆరోగ్యం చెడుతుందని రామనాథంగారు హెచ్చరిస్తున్నా వినక "నాకేం దుండుముక్కలాగున్నాను. నాకేమీ ఫర్వాలేదు" అనేవాడు. రఘు మరణంతో కృంగిపోయిన రామనాథం గారికి సూర్యంలోని మార్పు కొంచెం ఆశా కిరణమయింది.

* * *

పి. యు. సి పరీక్షలన్నీ బాగా వ్రాసిన సూర్యం జ్వరంతో నీరసించి మంచం పట్టాడు. జ్వరంలో "అన్నయ్యా నన్ను క్షమించవూ" అని కలవరిస్తూ వుండే రామనాథంగారి మనస్సు విలవిల్లాడి పోయేది. ఎన్ని మందులు వాడినా ఫలితం శూన్యం. సూర్యం పరిస్థితి నానాటికీ క్షీణించ సాగింది. రామనాథంగారి దగ్గరున్న పైకం సూర్యం మందులకు అయిపోయింది.

* * *

ఆ రోజున పి. యు. సి పరీక్షా ఫలితాలు వచ్చాయని సూర్యం ఫస్టు క్లాసులో ప్యాసవడమే కాక యూనివర్శిటీ ఫస్టు వచ్చాడని తెల్సుకున్న రామనాథం గారు ఆనందంతో ఉక్కిరి బిక్కిరవుతూ సావిట్లోకి పరుగిడుతూ వచ్చి "సూర్యం నువ్వు ఫస్టు క్లాసులో ప్యాసయ్యావు. యూనివర్శిటీ ఫస్టుకూడా నీ కష్టం ఫలించింది. నాయనా" అని సూర్యంలో చలనం లేకపోవటంచూసి ఒంటి మీద చెయ్యివేసి కదల్చబోయి, మంచువలె తగిలిన సూర్యం శరీరం మీద పడి గుండెపగిలి మరణించాడు. కంగ్రాట్యులేషన్సు తెలపటానికి వచ్చినసూర్యం కాలేజీలెక్చరర్సు ఫ్రెండ్సు ఈ దృశ్యంచూసి స్థాణువులై కన్నీరు విడచారు. ఎవరినోట విన్నా పాపం నిర్భాగ్యులు అనే మాటే. వీటితో సంబంధం లేదన్నట్లు కాలచక్రం మాత్రం యథాప్రకారం తిరుగుతూనే వుంది.



# “తీగ తెగిన వీణ”


ఎమ్. యు. భాషా

P U. C (M. P)


ప్రసాద్ పక్కమీద అటూ ఇటూ పొర్లాడు. కాని నిద్ర ససేమిరా రానంటుంది. తీయని బాధతో సతమత మవుతున్నాడు. రాత్రి పన్నెండు దాటింది .... లైట్ ఆన్ చేసి సిగరెట్టు ముట్టించి గట్టిగా దమ్ములాగి, ఎడ తెరిపిలేకుండా ఆలోచిస్తున్నాడు.

ఏమీ గోచరించడం లేదు.

ఏం చేయాలో తెలియడం లేదు.

తల భారం తగ్గడం లేదు.

ఏదో ఒకటి చేయకతప్పదు! ఎన్నాళ్ళు తని బాధను భరించగలడు!! అయినా తను ఆఫీసునుండి వస్తూనే ఎందుకామె అలా తన వైపే చూస్తుంది! తను ధైర్యం చేసి చూడాడంటే సిగ్గుతో తలవంచేసుకుంటుంది ముసిముసి నవ్వులు వ్యక్తం చేస్తుంది. ఏవో మధుర మైన పాటలు పాడుతూంది. ఏమి కంఠం! లతామంగేష్కర్‌తో సరితూగే కంఠం!! ఆ పాటలన్నీ తన్ను ఉద్దేశించినట్లే, తన్ను పిలిచినట్లే, తనకోసమే, తనకే అన్నట్లు ఫీలవుతున్నాడు తను. తానుంటున్న మేడ గదికి ఎదురుగా, రోడ్డు అవతలి వైపు మేడ బాల్కనీలోనుండి నిత్యం తన కొరకే నిరీక్షించు తూంది. ఆమె నిరీక్షణే తన కానందం!

పొద్దున్నే తను లేవడం కొద్దిగా ఆలస్యమవు తోంది. తను ముఖక్షాళన చేసికొంటున్నప్పుడు ఆమె తన కురులను సింగారించుకుంటుంది. ఆమెకు రెండు జడలు ఎంత అందంగా ఉంటాయి! దగ్గరగా వెళ్ళి చూస్తే తను తనుగా నిలవగల్డా! ఏమో సందేహమే!!

అసలామె బయటకు రాదేమి? వాళ్ళింట్లో పంపించరు కాబోలు! అయినా బెజవాడలో ఇంట్లోనే ఉడికి చచ్చే అతివ లెవరు? ఏదో షెయిర్‌కి వెళ్ళినట్లు ప్రతి రోజు బేరేజీకైనా రావచ్చే! తను అసలు మితభాషి. ఇతరుల పరిచయం స్వల్పం. అందులో కొత్తకావడం మూలాన ఆ పరిసరాలు సరిగా తెలియవు. తను వచ్చి రెండు మాసాలు దాటినా ఒక పర్యాయంకూడా ఆమెను మేడమీద తప్పనించి మరెక్కడ చూడలేదు. వాళ్ళ నాన్న గజిటెడ్ ఆఫీసర్! అయితే మాత్రం తన ముద్దుల కూతుర్ని పంపిస్తే అరిగిపోతుందా? లేక ఎగిరిపోతుందా? చివరకు సినిమాకైన పంపడల్లేపుంది.

అందరి వ్యక్తిత్వం ఒకలా వుండదుగా! కొందరు తమ పిల్లల్ని అదుపాజ్ఞల్లో వుంచుతారు అయినా వీరి ఇంతలా ఇంతబం బాగులేదు. చివరకు ఏ కాలేజీలో చేర్పించినా ఆమె సుఖపడియ్యేది. అందరిలా నవ్వుతూ యుంటే కాలం ఆనందంగా గడిపేది. తనకే ఆమె పరిచయభాగ్యం కలిగితే మొదట ఈ సలహానే ఇచ్చేయగలడు. ఎంత తల్లిదండ్రులు అదుపాజ్ఞల్లో వుంచినా యింతలా ఆమె జీవితాన్ని పంజరంలో చిలక మాదిరి చేయడం ఘోరం! నేరం కూడాను!!

తనే ఆమె పరిచయాన్ని ఎందు కాశించకూడదు? తన్ను యింతలా ఆకట్టుకొని ఆకర్షించే వనితకన్న వేరొకరి సాంగత్యంలో తనకు ఆనందం ఉంటుందా? తను గ్రాడ్యుయేటు, ఉద్యోగంచేస్తున్నాడు, అందంగా ఉంటాడు.

తను ఇక ఆలసించకూడదు. ఇలాంటి అవకాశాలు మరలా మరలారావు. జారవిడుచుకొని బాధపడంకన్న కర్తవ్యమాలోచించడం సబబు! తను బియ్యే మొదటి సంవత్సరంలో వున్నప్పుడు వాణితో పరిచయమైంది. చివరి సంవత్సరంవరకు తనేం చేయలేకపోయాడు.

చివరకు స్నేహితుల హితవు ప్రకారం సాహసించాడు. తన ప్రేమను వ్యక్తపరుస్తూ ఓ లేఖ వ్రాసి

పంపాడు. పర్యవసానం వాణి యింటికి పిలిపించింది. తను మురిసిపోతూ సంతోషంతో వెళ్ళాడు. వాళ్ళ అన్నయ్య భాస్కర్ ఉరఫ్ దారాసింగ్ గారు చెంప వాయించడం, వాణిపెళ్ళి నిశ్చయమైన విషయం తెలియ పర్చడం ఒకేసారి జరిగాయి. తల తిరిగినట్లయింది. ఆమె స్నేహాన్ని వదలుకున్నాడు. చేతులు కాలిం తరువాత ఆకులు పట్టుకోడం తనకు చిన్నప్పటినుండి అలవాటులా కనిపిస్తోంది తల దిమ్మెక్కినట్లుంది!

ఏదో చేయాలనిపించింది. వెంటనే లెటర్‌ప్యాడ్ తీసి వ్రాయడం మొదలెట్టాడు. ఏమని సంబోధించాలో, ఎలామొదలెట్టాలోనని తికమకపడ్డాడు. చివరకు ఎలాగైతేనేమి ఓ ప్రేమలేఖ తయారు చేశాడు. ఎలా అందించడం అనేదే సమస్యలా తయారైంది. తనగది పూడ్చే సుందరం వాళ్ళింట్లో కూడ పని చేస్తోంది. దానికిస్తే సరి! ఇంతవరకు తన పనిమనిషి గుర్తు రానందుకు తన మందమతికి సిగ్గుపడ్డాడు ప్రసాద్.

ఎలాగో ముసుగుతన్ని తను మరుసటిరోజు చేయబోయే ఘనకార్యం గురించి ఆలోచిస్తూ దాని పర్యవసానంగా ఆమె పరిచయం లభించి పరిణయం వరకు వచ్చినట్లు, తను అందరిలా తన శ్రీమతితో ఇతరులకు అసూయ కలిగేట్టుగా హనీమూన్ వెళ్ళినట్లు తియటి ఊహల్తో నిద్రాదేవి వడిలో జారాడు ప్రసాద్.

* * *

"అమ్మాయిగారూ! మీకు మేడమీద వుంటున్న బాబుగారు ఈ వుత్తరం యిమ్మన్నారండి" అని అంది ఎవరూ లేకుండా చూసి సుందరం.

"నాకే!" అని కంపించిపోయింది లతాదేవి.

ఎలాగో నిభాళించుకొని అంది "నాన్నగార్కి లాగుంది. నీవు పొరబడుతున్నావు?"

"కాదండమ్మాయిగారు, నేను అడిగినా మన యింటివైపుచూసి "ఆ రెండు జడలమ్మాయికి ఇవ్వు, నేనిచ్చానని చెప్పు! పనిలో మరిచిపోకేం." అని మరీ చెప్పి పంపారండి" అని తను పొరపడనట్లు మెత్తగా చెప్పింది.

తనేం చేయాలో లతకు తెలియలేదు. తిరిగి పంపిస్తే నొచ్చుకుంటాడేమో! అసలు ఏమని రాశాడో!! యాంత్రికంగా ఆ కవరు అందుకుంది లత.

సుందరం నవ్వుకుంటూ క్రిందికి వెళ్ళిపోయింది.

అమ్మ వంటగదిలో వున్నట్లుంది. తన ముందున్న మేడ గదివైపు చూసింది. అందంగా అమర్చిన పూలతీగ కదులూ వుంది ఆధారంలేక. అతను గదికి తాళం వేసి ఆఫీసుకు వెళ్ళాడు కాబోలు! తనను గురించి తెలిసికోకుండానే ఇంత సాహసించాడేమి!!

దొడ్లోని పిట్టగోడ ఆనుకొని వణుకుతున్న చేతులతో, అదురుతున్న హృదయంతో, ఆత్రుతనిండిన కండ్లతో ఉత్తరాన్ని త్వర త్వరగా చదువ మొదలు పెట్టింది.

"ప్రియమైన లతా దేవికి,

మీ పరిచయం లేకుండానే మిమ్మల్ని అలా సంబోధించినందులకు మన్నించండి. ప్రతిరోజు మీరు కనిపిస్తూ, మీ గానామృతంతో నా హృదయాన్ని స్వాధీనం చేసికొన్నారు. మిమ్మల్ని తలవని గడియ లేదు. మీరు రెండుజడల్లో ఎంత అందంగా వుంటారో నేను వర్ణించలేను. మీ అందాన్ని ఆరాధిస్తున్నాను. బయట కనిపించితే నా బాధ నివేదించుకోవాలని ఆశించాను. కాని మీరు ఒక పర్యాయం కూడ బయట కన్పించలేదు. మీ స్నేహాన్ని కాంక్షిస్తున్నాను. మీరు ఎక్కడికి వెళ్ళకుండ ఇంట్లోనే ఉంటూ ఒంటరి జీవితాన్ని గడుపు తున్నందులకు నా హృదయం అల్లాడుతోంది. నా ఈ బాధ నివృత్తి కొరకు నా మాటను త్రోసిపుచ్చకుండ రేపు సాయంత్రం బేరేజి వైపుకు వస్తే ఇద్దరం కలసి అందంగా నవ్వుస్తూ ఆనందంగా హృదయాలువిప్పుకొని మాట్లాడుకొనవచ్చు. నా ఈ చిన్న కోరికను త్రోసి పుచ్చకుండ నా హృదయాంతరాల్లోని బాధను తీర్చుతారని ఆశించే, మీ ప్రేమారాధకుడు – ప్రసాద్.

ఉత్తరాన్ని ఎన్నోసార్లు చదువుకుంది లతాదేవి. కన్నె మనసు కోరికల గుఱ్ఱాలపై స్వారీచేసింది.

తన నిజస్థితి గుదురాగా అడుగు వేయబోయి క్రింద పడింది ప్రసాద్ ప్రేమలేఖ లతాదేవి చేతిలోనుండి జారి గాలిలో ఎగిరిపోయింది.

* * *

సాయంత్రం వస్తూనే ప్రసాద్ తన కొఱకు నిరీక్షించే లతాదేవి కొఱకు చూశాడు. ఆమె కన్పించలేదు. కాని అక్కడ ఆమెబంధువులు పలువురు పడుచులు గుమిగూడి వుండటం చూశాడు. తన లేఖ ఇతరుల చేతిలోపడి ఏదైనా వుపద్రవం తెచ్చిందేమోనని బాధపడ్డాడు. శోకవదనంతో సుందరం వచ్చింది.

ఆమె కొఱకే వేచియున్న ప్రసాద్ హృదయం చల్లబడింది.

ప్రసాద్ వైపు చూడకుండానే సుందరం

"అమ్మాయిగారు చనిపోయారండి" అంది.

"ఆఁ" నిర్విణ్ణుడయ్యాడు ప్రసాద్.

"అమ్మాయిగారు బతికినా బావుకొనేదేమీ లేదండి. పాపం అయ్యగార్కి ఒక్కగా నొక్క కూతురు. ఎంతో ప్రేమతో పువ్వుల్లో పెట్టి పెంచారు. కాని దేముడు అన్యాయం చేశాడు. పిలగురిలా నడుస్తూ జీవించే అర్హత ఆమెకు లేదండి! ఆమె కాళ్లు చిన్నప్పుడే పడిపోయాయటండి."

లతాదేవి! తన అందమైన లతాదేవి కుంటిది!!

తీగతెగిన వీణ లాంటిది!!!

ఏదో చటున గుర్తుకొచ్చింది ప్రసాద్‌కి, ఆమె అంచేతే నేమో కదలకుండా ఒకేచోట నిలబడి తన గదివైపు చూస్తూ వుండేది.

హృదయమంతా కలచి నట్లయింది.

అశ్రువులు టప టపా రాలుతున్నాయి ప్రసాద్ నయనాల నుండి.

ఆ వ్యథ తెలియని సుందరం ప్రసాద్‌ని అదోలా చూసి అక్కడనుండి నిష్క్రమించింది. ....









The Cricket Coaching Camp under R.V.S. Rama Rao NIS Coach



Coach R. V. S. Rama Rao and his pupils.



REPRESENTED THE UNIVERSITY

*Standing*: Y. Gopichand, (*Kho-Kho*) D. G. K. Varma, *(Cricket)*, N. S. Prasad, *(Athletics, Hockey)* J. Narender Nath, (*Cricket*), P. Vasudev Rao, (*Kho-Kho*)

*Sitting*: Devarajan, (*Ping-Pong*), P. Bhimeswara Rao, (*Cricket*)

# ఒక్క క్షణం


పి. గోపీమోహనరావు,

(బి. ఎస్‌సి. ఫైనల్) D. No: 240


వంటింట్లో గిన్నెల చప్పుడు
వాకిట్లో కూరలమ్మి గొణుగుడు
వెనుక దొడ్లో పాలమ్మి సణుగుడు
నిదురలేవమని నాకు స్వాగతం చెప్పాయి.

లేద్దామన్పించిందిగాని
'నాన్నా! బలపానికి డబ్బులు'
'ఏమండోయ్ వంకాయలు పుచ్చులు'
ఇలాంటి 'కంప్లెయింట్స్' వినకతప్పదు.

అందుకే - ఇదో ఐడియా
నిద్రరాకపోయినా కళ్లు మూయటం
గాలిలేకపోయినా ముసుగు పెట్టడం
దుప్పటిలోంచే 'వాతావరణం' చూడటం

'ఏమండీ కాఫీకోసం లేవండీ'
'ప్లీజ్! కాస్త కాఫీ మీచేత్తో కలపండి'
అనే పిలుపులు అటుంచి,
'కాఫీపొడి లేదండీ' అంటుంది మా ఆవిడ.

అందుకే —

ఇడ్లీలవాళ్లు మీ కోసం 'రెడీగా ఉన్నారు లేవండీ' అని
మా ఆవిడ దుప్పటి లాగేసినా
"ఒక్కక్షణం" కళ్లుమూసుకొని - తరువాత
మంచంమీాంచి 'జంప్' చేస్తా హుషారుగా

హుషారుగా నిద్రలేచాననుకుంటా గాని
స్వర్గం నుంచివచ్చే 'రెడీమేడ్' సరుకా అది ?

మా ఆవిడ కట్టే చిరిగిన చీరలు
'ఈజీ'గా తోలేస్తాయి నాలోని 'జాలీ'ని

కళ్ళముందు నాట్యంచేసే కటిక దరిద్రం
చూస్తూండగానే కూలిపోయే ఆశాసౌధాలు
గోడలను కావలించుకున్న చెదలు
ఎలా రప్పిస్తాయినాకు 'హుషారు' ?

చాలీచాలని జీతం
శాశ్వతంకాని జీవితం
ఎంత వద్దనుకున్నా
గుర్తుకు రావా నాకు ?

ఆనాంటప్పుడు —
మా ఆవిడ కళ్ళల్లో ఉండే గుంటలు
నా గుండెల్లో ఉండే మంటలు
అవుతాయంటూరా నటనలు ?
గీతలు లేకుండా ఉంటాయా మా నుదురులు?

నాకే మాత్రం తెలియదు
దేముడనే వాడుంటే
ఆయనకు న్యాయం తెలిస్తే
నవ్వుతుంటాములే మేము.

ఎప్పుడో జరుగుతుందేమో అది
ఇప్పుడేమిటి మాకు గతి
దొరకదుగదా ఒక నిధి,
ఇవ్వాళ గడచేదెలా - హతవిధీ !

ఇవన్నీ తల్చుకుంటే
గుండెలు పగిలిపోతాయి
కన్నీళ్లు పొంగిపోతాయి
కళ్ళు ఒకేలా ఉబ్బిపోతాయి

అందుకే —
వీటి నన్నింటినీ మర్చిపోతాను
ఎప్పుడు ? చెప్పానుగా ''ఆ క్షణం'
క్షణం అంటే మీకు కొంచెంసేపేమో
నాకుమాత్రం, చక్కనిస్థాయుగం

# మహాకవి
# షేక్స్పియర్

కె. ప్రసాద్, జి. నారాయణ,
బి. యస్‌సి. ద్వితీయ కక్ష్య.

కవిత్వము లలితకళ లందు అగ్రగణ్యమైనది. కవిత్వము సున్నితమైనది. ఇతరములైన సంగీతము, నృత్యము చిత్రలేఖనము శిల్పము కవిత్వము నుండి జన్మించినవే. మంచి కవిత్వమున సంగీతము దాగియున్నది. అది వినినపుడు ఆనందముచే మైమరచి తలయూగించుచు తాళము వేయుదుము. అట్టి కవిత్వము చెప్పువాడే కవి. అట్టి కవిత్వము పూర్వజన్మ సుకృతముచే నబ్బునని పెద్దలు చెప్పుదురు.

ఏ సాహిత్యమునందైనను కొందరు మహాకవులు గలరు. అందరు కవులు మహాకవులు కాలేరు. మహాకవులను వ్రేళ్ళపై లెక్కింపవచ్చును. తెలుగున నన్నయ, తిక్కన, ఎఱ్ఱన కృష్ణదేవరాయలు, రామకృష్ణుడు, పెద్దన, తిమ్మన, సోమన మొదలగు మహాకవులుగలరు. సంస్కృతమున కాళిదాసు, భవభూతి, దండి, భారవి మొదలగువారు మహాకవులు. అటులనే ఆంగ్లమున షేక్స్పియర్, మిల్టన్, వర్డ్స్‌వర్త్, గోల్డ్‌స్మిత్ వంటి మహాకవులుగలరు. నాటక రచనయందు గాని పాత్రపోషణము నందుగాని షేక్స్పియర్ అగ్రగణ్యుడు.

సామాన్యముగ షేక్స్పియర్ పేరు వినని వారుండరు. "షేక్స్పియర్" పేరు వినగనే హామ్లెట్ మేక్బెత్, ఒథెల్లో, కింగ్‌లియర్, మర్చెంట్ ఆఫ్ వెనిస్ 'ట్వెల్‌ఫ్త్ నైట్' మనస్మృతిపథమున మెదలును. షేక్స్పియర్‌నకు పేరుదెచ్చినది పాత్రపోషణము. ఈతని నాటకములందు పాత్రలలో వాని స్వభావములలో సహజత్వము ఉట్టిపడుచుండును. మన నిత్య జీవితమున ఆ పాత్రలబోలు వ్యక్తులను కలసికొనుచుందుము. అట్టి పాత్రపోషణ, లోతు తెలిసిన మహాకవులకు మాత్రమే సాధ్యమగును. షేక్స్పియర్ నాటకములు స్వకపోలకల్పితములు గావు. వాని మూలములు వేరైనను ఈ నాటకములు చదువుటకు ఆసక్తిదాయకములుగ ఉండును. షేక్స్పియర్ విషాదాంత నాటక రచనయందు సిద్ధహస్తుడు. ఈతని నాయకు లన్ని విధములైన మంచి (నాయకుని) లక్షణములు గలిగియుండియు మానవ సహజములైన యేదోనొక చిన్న లోపముచే తమ జీవితములను విషాదాంతము చేసికొనిరి ఉదాహరణకు ఒథెల్లో అనుమానము చేతను, మేక్బెత్ రాజ్యకాంక్షచేతను, హామ్లెట్ స్థిరచిత్తము లేకపోవుటచేతను తమజీవితములను విషాదాంతము జేసికొనిరి

అక్కడక్కడ షేక్స్పియర్ నాటకములందు లోపములు లేకపోలేదు. అయినను వానిని ఆ నాటకములందలి ఇతరములైన లక్షణములచే పోల్చిచూచిన అల్పమైనవి. ఉదాహరణకు జూలియస్ సీజర్‌నందు, "దిస్ ఈజ్ ది మోస్ట్ అన్‌కైండెస్ట్‌థింగ్" అని వాడినాడు. అది వ్యాకరణము వలన తప్పు. అయినను ఆ రీతిగ వాడుటచే అచట విశాలార్థము గలిగి ఆనందప్రదము సొగసుగనున్నది. కొన్నికొన్ని నాటకములు అందలి విషయము సరిగ తేల్పకయే ముగిసినవి. ఉదాహరణకు 'ట్వెల్‌ఫ్త్ నైట్'. షేక్స్పియర్ నాటకములను నాటకశాలాధిపతులకు నూకలకై వ్రాసెడివాడు. ఆ తక్కువ సమయములందు నాటకములు ముగింపవలయుటచే, షేక్స్పియర్ ఆ నాటకములకు అక్కడక్కడ న్యాయము చేకూర్పలేకపోయినాడు.

మహాకవుల రచనలు సర్వకాలములందు సర్వజనులకు ఇష్టమై వారి జీవితములు ప్రతిబింబించుచుండును. షేక్స్పియర్ ఎలిజబెత్ కాలమున రచించిన నాటకములందు నేటి సమాజపు ఛాయలు ప్రతిబింబించుచున్నది. షేక్స్పియర్ నాటకములందు ప్రతి నాయకుని శీలము గమనార్హము, గర్హనీయము. ఆతని నాటకములు బహుమారమునున్న భారతీయులు చదివి ఆనందించుచున్నారనిన వానియందుగల షేక్స్పియర్ మహాకవిత్వలక్షణమే కారణము—

# 1967 అక్టోబరు 18, వీనస్ - 4.

పి. ప్రేమ్‌చంద్, I. B. Sc, C. B. Z.

1967, అక్టోబరు 18 వ తేదీ ఖగోళ శాస్త్రంలో ఒక ముఖ్య ఘట్టం. ఆనాడు వీనస్ - 4 అనే అంతరిక్ష నౌక శుక్రగ్రహం మీద నెమ్మదిగా దిగి, అక్కడి వాతావరణ పరిస్థితులను గురించిన సమాచారము ఇక్కడి శాస్త్రజ్ఞులకు అందించినది. ఇది రష్యన్ విప్లవం జరిగి అర్ధ శతాబ్దము గడచిన శుభసమయములో రష్యన్ శాస్త్రజ్ఞులచే శుక్రగ్రహానికి పంపబడినది. ఇది ప్రపంచ ఖగోళ శాస్త్ర చరిత్రలో అత్యద్భుతమని పలువురు మేధావులు కొనియాడుచున్నారు. ఈ విధంగా శుక్రగ్రహం మీదకు రాకెట్‌ను పంపిన గౌరవము రష్యన్ శాస్త్రజ్ఞులకు దక్కినది. ఈ శుక్రగ్రహాన్ని గురించి వీనస్ - 4 మనకు చాల క్రొత్త విషయములు తెలిపినది.

సూర్య చంద్రుల తరువాత మిగుల ప్రకాశమానముగా కనబడు గోళము శుక్రుడే మన వాళ్ళచేత వేగుచుక్క అనబడే ఈ గ్రహం సూర్యోదయానికి పూర్వం తూర్పున కన్పించును. ఇది ఎల్లప్పుడు సూర్యుని దరిదాపుల్లో నుండుటచేత మనకు అర్ధరాత్రి వేళ కన్పించదు. ఈ గ్రహం భూకక్ష్యకు లోపల నుండుటయే దీనికి కారణము. గ్రహాలలో శుక్రగ్రహం రెండవది. భూమి మూడవది. భూమికి అత్యంత సమీపములోనికి వచ్చేదిగూడ శుక్రగ్రహమే. మనకు శుక్రగ్రహానికి మధ్యదూరము 2.57 నుంచి 16.01 కోట్ల మైళ్ళ వరకు మారుతూ వుంటుంది. దీనికి గూడ చంద్రుని లాగే అమావాస్య పూర్ణిమ లున్నవి గాని, మానవుల కంటికి గోచరింపవు.

అనేకమంది శాస్త్రజ్ఞులు భూమి శుక్రులను కవల పిల్లలంటారు. నిజానికి ఈ రెండు గ్రహాలకు మిగుల దగ్గర పోలికలు ఉన్నాయి. ఈ రెంటి పరిమాణము దాదాపు సమానమేను, భూమి వ్యాసం 7927 మైళ్ళు అయితే శుక్రగ్రహ వ్యాసం 7700 మైళ్ళు. భూమి బరువులో శుక్రుడు 4/5 వంతు మాత్రమే వుంటాడు. అనగా భూమిమీద 200 పౌనులు తూగే మనిషి అక్కడ 160 పౌనులు మాత్రమే తూగుతాడు. ఈ రెంటికీ ఇన్ని పోలికలుండుటచేత, భూమిమీద లాగ, అక్కడ గూడ అనేక జీవరాసు లుంటాయను కోవడంలో సందేహములేదు.

మన వాతావరణంలో 0.03% మాత్రమే బొగ్గుపులుసు వాయువుండగా శుక్రగ్రహం మీద 98% బొగ్గుపులుసు వాయువేనని వీనస్-4 పంపిన సమాచారము ప్రకారము తెలిసినది. 'SPectrascope' అనే సాధనము నుపయోగించి అక్కడ నీటియావిరి, ఆక్సిజను అసలు లేవని తెలిసి కొంటిరి. నీటి యావిరి లేనిచో ఆ గ్రహం పెద్ద ఎడారియని తెలియుచున్నది.

బొగ్గుపులుసు వాయువు తెరవల్ల ఆ గ్రహంమీద 100% కు మించినవేడి, దానితో భయంకరమైన దుమ్ము తుఫానులు మన భూమిమీద ఎన్నడూ ఎరుగనటువంటి విపరీతమైన గాలి దుమారాలు నిరంతరము శుక్రగ్రహంమీద వస్తుంటాయని తెలియుచున్నది. ఈ దుమారాలవలనే దుమ్ము పైకిలేచి శుక్రగ్రహపు ఉపరితలాన్ని కప్పివైచి మనకు అక్కడి విశేషములు తెలియకుండ జేయుచున్నది. అక్కడ ఎత్తైన పర్వతాలుండే అవకాశమే లేదని తెలియుచున్నది. ఆ గ్రహంమీద oxygen లేదంటే, మొక్కలు పెరగడం

లేదనియు, నీరు, జీవరాసులు లేవనియు అనుకొనే అవకాశము ఏర్పడుచున్నది.

1967, జూన్ 12వ తేదీన వీనస్_4 శుక్రుని దిశలో బయలుదేరింది. 128 రోజులపాటు 22 కోట్ల మైళ్ళు ప్రయాణముచేసి, ఆ గ్రహపు వాతావరణ రాదిపికి, అతి కష్టముతో, పేరాచ్యూట్ సహాయముతో నింపాదిగా దిగి, శుక్రగ్రహపు ఉపరితలము మీదికి దిగినది. గ్రహాన్ని సమీపిస్తూనే పరికరాలు ఆ గ్రహం చుట్టూ విద్యుత్కణ వలయాలు లేవని తెలియ బరచినవి. గ్రహాల అయస్కాంత శక్తే ఇవి ఏర్పడటానికి కారణము. ఈ విషయంలో ఇది కుజుడ్ని, చంద్రుడ్ని పోలినది.

శుక్రగ్రహంపై, పైపొరలలో $40^{\circ}C$ల ఉష్ణోగ్రత యనియు, గ్రహం మీదికి దిగుతున్న కొద్దీ ఉష్ణోగ్రత పెరిగి నేలమీద 280%ల ఉష్ణోగ్రత యున్నదని ఆ అంతరిక్షనౌక తెలియజేసింది. ఇంత అత్యధిక ఉష్ణోగ్రతలో ఆ గ్రహంమీద జీవరాసులు నివసించటానికి అవకాశములేదని నిశ్చయముగా చెప్పవచ్చును.

అక్కడి పీడనశక్తి భూమిమీదకంటె 15 రెట్లు ఎక్కువగా యున్నదని తెలిసినది. అక్కడ అసలు Nitrogen లేదని అక్కడి నేల Quart 3 అను ప్రత్యేక శిలవలెయున్నదని తెలిసినది. శాస్త్రజ్ఞులు పూర్వం ఎన్నడూ ఊహించనటువంటి క్రొత్త విషయాలనెన్నింటినో Venus మనకు అందించినది.

Let us wait and see......



# మోడరన్ యమలోకం

వి. మధుసూదనరావు,

I B Sc. (C. B Z. II)

రంగస్థలము

(తెర పైకి లేచును)

యమలోకంలో ఆధునికంగా అలంకరింపబడి యున్న హాలు. హాలుకి మధ్యగా ఒక టేబులు కుర్చీ వుండును. టేబిలుపైనున్న ట్రాన్సిస్టరు సన్నగా సంగీతము నాలాపించుచుండును. టేబిలుకి ఒక ప్రక్క టెలిఫోన్, కాలింగ్ బెల్, సిగరెట్టు పెట్టెలు, సిగరెట్ లైటర్, యాష్ట్రే ఉండును.

యముడు కుర్చీలో కూర్చొనియుండును. ప్రక్కన మరియొక కుర్చీలో చిత్రగుప్తుడు అతని ముందు గుట్టగా పేర్చబడియున్న చిట్టాపుస్తకములు చూచుచూ కునికిపాట్లు పడుచుండును.

యముడు : ఏయ్ ! చిత్రగుప్తా ఏమిటి కునికిపాట్లు పడుచున్నావ్ !

చిత్రగుప్తుడు : రాత్రంతా చిట్టా వ్రాయటంతోనే నడిపోయిందిసార్.

యముడు : ఈ వేషాలేం కుదరవు. రేపు డిసెంబరు నెలాఖరుకు ఇనస్పెక్షన్. ఆ రోజుకి ఈ ఫైళ్ళన్నీ up to date గా ఉండాలి. ఈ ఫైళ్ళన్నీ check చేసిన తరువాత అవి తగులబెట్టి కొత్త ఫైల్సు తెరువవలసి ఉంటుంది.

చిత్ర : (స్వగతం) ఛీ ! ఏమి బ్రతుకనాది ! నాకన్నా భూలోకంలోని తాలూకాఫీసు గుమస్తా బ్రతుకు నయం.

(ప్రకాశముగా) సార్ : నిన్న సాయంత్రం అనగా భూలోకమునకువెళ్ళిన భటులు అక్కడే ఉండి పోయారు సార్. ఇంతవరకు వారిజాడ తెలియ లేదు.

యముడు : భూలోకానికి ఎందుకు ఎక్కడికి వెళ్ళారు?

చిత్రగుప్తుడు: (చిట్టా తిరగవేసి) ఆ! విజయవాడలో నిన్న జరుగనున్న ఆసినిమా యాక్సిడెంటులో చని పోవలసిన వారి ప్రాణాలు తెచ్చేందుకై వెళ్ళారు.

యముడు: మరి ఎందుకు రాలేదో తెలుసుకున్నావా? భూలోకానికి ట్రంక్‌కాల్‌చేసి తెలిసికోవాలని తెలి యదూ?

(సిగరెట్టు తీసి సిగరెట్ లైటరుతో వెలిగించి గట్టిగా ఒక దమ్ము లాగును)

చిత్ర: ప్రభూ! మన భటులు భూలోకంలో ఏదో టాకీసులో "భూలోకంలో యమలోకం" అనే పిక్చరు ఆడుతోందిట. దానికి వెళ్ళారు సార్!

యమ: రానీ వెధవలను. డ్యూటీమీద వెళ్ళి సినిమాలు చూస్తూ కూర్చుంటారా? రాస్కెల్స్‌ను 4 నెలలు సస్పెండు చేస్తేనేగాని బుద్ధిరాదు.

(మరియొక దమ్ము గట్టిగా పీల్చి) by the by మన లోకంలో తయారయిన ఈ "మహిషాసుర బ్రాండు" సిగరెట్లు బొత్తిగా బాగోవటంలేదు. వీని కంటె భూలోకంలోని కరీం బీడీలు నయం. ఆ వెధవలను వచ్చే టప్పుడు 4 డజన్లు గోల్డ్‌ఫ్లాకు సిగరెట్టు పెట్టెలు తెమ్మని ఫోనుచెయ్యి.

చిత్ర : yes sir!

యముడు : ఆ ఇటుచూడు - వచ్చేనెల I st తారీకుకు మన లోకానికి ఎన్నివేల ప్రాణాలు రావాలన్నావ్!

మన ఇండియా రైల్వే డిపార్టుమెంటు ద్వారాను కొన్ని వేలమంది వస్తారు తరువాత వియత్నాం అమెరికా యుద్ధాల ద్వారా, కొంతమంది వస్తారు. తరువాత మన సైక్లోన్స్ డిపార్టుమెంటు ప్రెసిడెంటు ఈ నెలాఖరులోగా అరేబియా Ocean లో 4 ఓడలు పసిఫిక్ Ocean మరో నాలుగు ఓడలు ముంచుట ద్వారా మరి కొన్ని వేలమందిని పంపగలమని వాగ్దానం చేశారు. మిగతావారు ఏదో విధంగా చేరుతూనే ఉంటారు కదా!

చిత్ర : ఇండియాలో ఇంజనీర్లు కడుతున్న కట్టడాలు కూలడం వల్ల మరికొన్ని వేలమంది చేరగలరని ఒక అనధికార వార్త.

యముడు : ఆ! ఇటువంటి! మన లోకంలో మరీ ఆ భూలోకంలో కన్నా జనాభా పెరిగి పోతున్నది. అందరు స్ట్రైటుగా ఇక్కడికే వచ్చేస్తున్నారు. ఈ లెక్కలు కాస్త తేలేవరకు సృష్టి తగ్గించమని ఆ బ్రహ్మకు చెప్పవస్తాను. ఆ మహిషాసుర వాహనాన్ని సిద్ధం చేయించు.

చిత్ర : క్షమించాలి సార్! మహిషాసురుల వారు ప్రస్తుతం కొంచము అనారోగ్యముగా వుండే రాత్రి మన భటులతో భూలోకంలోని ట్రీటుమెంటు కోసం పశువుల ఆసుపత్రికి పంపాము.

(ఇంతలో యమభటులు ఉత్సాహముగా పరుగెత్తుకొని వత్తురు)

భటులు : సార్! సార్! సార్! వాడెవడో తెలుగువాడట సార్. ఎంత బాగా నటించాడనుకున్నారు. అచ్చు మీలాగే వుండే మీ రకుకొని భయపడి హడలి చచ్చాం సార్. వాడి నటనను మెచ్చి వాడికి ఒక స్టెయిన్‌లెస్ స్టీలు గదచక్కటిది ప్రజెంటు చేశాము సార్! ఆ గదను మేము మీకు ప్రజెంటు చేద్దామని పట్టుకొచ్చేశాం! మీకు నచ్చక పోతే వాడెలాగూ ఇక్కడకు వస్తాడు కాబట్టి అప్పుడు వాడి మొహాన పారవేయవచ్చు సార్!

(నంచిలోనుండి సిగరెట్ పెట్టెలు బయటపెట్టుదురు.)

యముడు : (అందులో ఒక సిగరెట్టు ముట్టించి) అబ్బా! ఏమి ఇంత ఘాటుగా నున్నది (పెట్టెలు పరిశీలించి) ఏమిరా ఈ చార్మినార్ సిగరెట్లు తెచ్చినారు. మీకు గోల్డ్‌ఫ్లాక్ తెమ్మని చెప్పలేదా!

భటులు : ఇవి చౌకగా ఉన్నాయని తెచ్చాం సార్.

యముడు : ఏడవలేకపోయారు. అసలు భూలోకానికి డ్యూటీమీద వెళ్ళి సినిమాలు చూస్తున్నందుకు 4 నెలలు సస్పెండు చేస్తున్నాను. పోండి!

(భటులు నిష్క్రమింతురు.)

(తెర వ్రాలును)

## రెండవ రంగము

(చిత్రగుప్తుడు చిట్టా వ్రాయుచుండును. యముడు ట్రాన్సిస్టరు పెట్టుకొని సిలోన్ సాంగ్స్ వినుచుండును. బయట కోలాహలం వినవచ్చుచుండును.)

యముడు : చిత్రగుప్తా! ఏమి ఆ కోలాహలము?

(చిత్రగుప్తుడు పోయి చూచి వచ్చును. వాని వెనుకనే భటులు వత్తురు.)

యముడు : చిత్రగుప్తా! ఏమి మన భటులందరూ, ఒక్కసారిగా విచ్చేసినారు?

(భటులలో ఒకడు ముందుకువచ్చి) వైకుంఠంలో భటులకంటె, శివలోకంలో భటులకంటే మాకు ఎన్నో రెట్లు పని పెరిగింది. గాని ఆరిన మూడు యుగముల నుండి మా జీతాలు పెరగలేదు. కనుక మాకు నేటినుండి జీతాలు పెంచి, నిన్న సస్పెండు చేసిన మా తోటి భటులను పనిలో ప్రవేశింపనీయని ఎడల మేము స్ట్రైకు చేయుటకు మా యూనియన్ తరపున తీర్మానించాము.

యముడు : ఏమిటది స్ట్రైకుట! స్ట్రైకు! ఆ భూలోకంలో వాళ్ళనుచూచి నేర్చుకుంటున్నారు. వెధవలు పోండి.

(తెర వ్రాలును)

# త్యాగమూర్తి

కె.వి. రాజగోపాల్, (II B.Sc. M.P.C II) 07
ఆర్.ఎమ్.వి. గుప్త, (II B. Sc M.P.C.II) 1 671

"ఏమే, రాజ్యం! పిల్లలంతా ఏరీ?" అంటూ రామయ్య పైఖండువా బల్లమీద వేశాడు. ఎక్కడి నుంచో కల్యాణి పరుగెత్తుకుంటూ వచ్చి, "నాన్నా! మరే, అమ్మ అన్నాయిని కొట్టింది నాన్నా! అదిగో ఆ గదిలో ఏడుస్తున్నాడు." అంటూ చెయ్యి పట్టుకోగానే "ఆ! అమ్మ రవిని కొట్టిందా?" అంటూ ఆ గదివైపు వెళ్ళాడు రామయ్య.

రామయ్య మొదటి భార్య కొడుకు రవి. కల్యాణి, శేఖరులు, రామయ్య రెండవ భార్య కూతురూ, కొడుకూనూ. పన్నెండేళ్ళ రవిని రాచి రంపాన పెడుతుంది రామయ్య రెండవ భార్య రాజ్యలక్ష్మి ఎప్పుడూ.

రవిలో జాలి, దయాగుణాలు ఎక్కువ. ఒకరి బాధను ఏ మాత్రం చూడలేడు. తన చేతిలో ఎంత గొప్ప వస్తువైనా సరే అడిగితే తప్పకుండా ఇస్తాడు. ప్రతివారిని ప్రేమగా పలకరిస్తాడు. ఎవరేపని చెప్పినా ఎదురు చెప్పకుండా చేస్తాడు.

లోపల రవి ఒక మూల దిగులుగా కూర్చున్నాడు. రామయ్య దగ్గరకు వెళ్ళి "బాబూ, ఏడవకు. అమ్మకు నే చెపాగాని రా ఆడుకొందువుగాని రా" అంటూ ప్రేమతో చెయ్యిపట్టుకొని లేవదీశాడు. కల్యాణివైపు తిరిగి "అమ్మ ఎందుకు కొట్టింది అన్నాయిని" అనగానే "నాన్నా, అమ్మకు చెప్పకుండా తనకు పెట్టిన అన్నాన్ని అప్పుడెప్పుడూ మనింటికి వచ్చే కుంటోడికి పెట్టాడు అన్నాయి. అందుకే కొట్టింది నాన్నా" "అట్లాగ" అంటూ బయటకు తీసుకువెళ్ళాడు రామయ్య వ్యథతో.

పాపం! ఏది ఏమైనా, రామయ్య మాత్రం, రెండో భార్య, పడుచు భార్య అయిన రాజ్యలక్ష్మిని ఏమీ అనలేడు. శేఖరు, రాజ్యలక్ష్మి ఇద్దరూ ఒకవైపు. కల్యాణి, రవి మరొకవైపు. ఒకవైపు రవి పడుతున్న బాధను చూడలేక మరోవైపు భార్యనూ ఏమీ అనలేక అడకత్తెర మధ్య చిక్కుకున్న పోక చెక్కవలె నలిగిపోతున్నాడు పాపం రామయ్య!

ఆరోజు సోమవారం బడిలోకి అడుగుపెట్టగానే ఎవరో వెక్కి, వెక్కి ఏడుస్తున్న శబ్దం విని అటు వైపు చూశాడు రవి. వెంటనే వాడి దగ్గరకు వెళ్ళి "ఏరా కృష్ణా! ఎందుకురా ఏడుస్తున్నావ్." అనగానే వాడు మరింతగా ఏడుస్తూ "మరే.... నే నివ్వాళ.... పలకా బలపం తేలా...."

"ఎందుకని"

"డబ్బులేవు.... అందుకని నాన్న కొనిపెట్టలా" అన్నాడు ఇంకా ఏడుస్తూనే "ఆ! సరేలే ఇంకా ఏడవకు నా పలకా బలపం తీసుకో" అన్నాడు రవి. జాలిఉట్టిపడేలా "మరినీకో" అన్నాడు కృష్ణ వికసించని మొఖంతో "నాకు పరవాలేదులే నేను మాష్టారికో చెబుతాను" అంటూ పలకాబలపం బలవంతంగా ఇచ్చాడు. ఇంతలోకే మాష్టారు చండ ప్రచండ రూపంతో వచ్చారు. ఇంకేముంది ఒక్కడు కిక్కురుమంటే ఒట్టు. మరి అంత కోపిష్టి ఆ మాష్టారు. వచ్చి కుర్చీలో కూర్చొని "పలకా బలపం తేని వాళ్ళు - నుంచోండిరా." అన్నాడు బెత్తం ఊపుతూ ఒక్క రవి మాత్రం నిలబడ్డాడు. వెంటనే దగ్గరకు రమ్మని ఇంకేమీ అడగకుండా చేతిలోఉన్న బెత్తంతో పెట పెట కొడుతున్నాడు. అంతా భయం వేసి తెల్లమొహాలు వేసి చూస్తుంటారు. కొన్నాళ్ళక్రితమే బడిలో చేరిన కల్యాణి లేచి భయంతో వణుకుతో" మాటారు గారూ మరే (.... ఉ(.... అ(.... కిట్న ఏడుస్తుంటే అన్నాయ్.... పలకా బలపం ఇచ్చాడు! "అనగానే మొఖం చిట్లించి దెబ్బలుఆపి "ఏమిట్రా" అనగానే, కృష్ణ లేచి జరిగినది, ముక్కుతూ మూలుగుతూ చెప్పాడు. వెంటనే రవి త్యాగ బుద్ధికి

ఆశ్చర్యంతో "ఆఁ అలాగా" అంటూ తను చేసిన పనికి నొచ్చుకుంటూ రవి భుజంమీద చేయివేసి మెచ్చుకొంటూ "మంచిపని చేశావురా" అన్నాడు అన్నాడు. ఇదిచూచి దీన్నింతకూ కారణం కళ్యాణే అన్నట్లు శేఖరు కళ్యాణి వంక చూశాడు. కళ్యాణి తనేదో గొప్పపని చేసినట్లు విజయ గర్వంతో చూసింది.

బడి విడిచిపెట్టగానే అల్లరిచేసుకొంటూ ఇళ్ళకి బయలుదేరారు. అంతా రవి నిశ్శబ్దంగా బయలుదేరాడు. ఇల్లు అల్లంత దూరంలో ఉంది. అదుక్కుతినే వాడికొడుకు వాడి తండ్రిమీద పడి కొడుతున్నాడు. ఏడుస్తూ రవి దగ్గరగా వెళ్ళాడు. వాళ్ళు ఎముకల గూడుల్లా ఉన్నారు. కళ్ళు పూర్తిగా పీక్కుపోయినవి. వాళ్ళ అవతారాలు వాళ్ళ పరిస్థితి చూచి కళ్ళు చెమర్చాయి రవికి. ఆ ముసలివాడ్ని చొక్కా కుట్టించ మని వేధిస్తున్నాడు అతని కొడుకు. అవి చలి రోజులు రాత్రిళ్ళు వీళ్ళు ఎలా ఉంటున్నారో రవికి అనుమానం కలిగింది. వెంటనే రాత్రి సంఘటన గుర్తుకు వచ్చింది. రాత్రి తన్ను దొడ్డిలో విడచిపెట్టి తలుపు వేసుకొంది అమ్మ చొక్కా వున్నాకూడా తనెంతవణికిపోయాడో వెంటనే తన చొక్కాతీసి వాడిమీద పడవేసి "తొడుక్కోరా" అన్నాడు వాళ్ళ కళ్ళు సంతోషంతో, ఆనందంతో, మెరిశాయి. ఆ మెరుపును చూచి రవి ఆత్మసంతృప్తి వర్ణనాతీతం.

వంటిన చొక్కా చేతిలో పలకా బలపం లేకుండా, యింటిలోనికి వచ్చిన రవిని చూడగానే మొఖంచిట్లించి అనుమానంగా చొక్కా ఏదిరా? ఏంచేశావు? చేతిలో పుస్తకమే ఉందికాని పలకఏదిరా? ఏంచేశావు వాటిని? "అందికోవంగా అప్పుడే వచ్చిన శేఖర్ వెంటనే అందుకొని" అమ్మా! మరేఁ వీడు పలకా బలపం ఎవడో ఏడుస్తున్నాడని ఇచ్చేశాడమ్మా. దారిలో చొక్కానే ఒక ముసలాడి కొడుక్కి ఇచ్చాడు "అనగానే "ఏరా భడవా! నీ ఇష్టమొచ్చినట్లు ప్రతీ వరాయివాళ్ళకి దోచి పెట్టడానికి ఇక్కడ డబ్బులు కుప్పలు పోసుకు కూర్చున్నారా?" అంటూ దగ్గరున్న చీపురుకట్ట తీసుకొని ఇష్టమొచ్చినట్లు బాదటం మొదలు పెట్టింది. "అమ్మా. కొట్టకమ్మా ఇంకెప్పుడు ఇవ్వనమ్మా" అని దీనంగా అంటున్నా వినకుండా వళ్ళంతా వాచి నెత్తురు గడ్డలా అయేలా న్నపూహతప్పిపోయేవరకు కొట్టి ఆ గదిలో మూల కీడ్చింది. పాపం! చూచికూడా తనేం చెయ్య లేక కుళ్ళికుళ్ళి ఏడుస్తోంది కళ్యాణి.

ఒక గంట పోయాక రామయ్య బజారు నుంచి ఇంటికి వచ్చి ఏదో పనిమీద ఆ గదిలోకివెళ్ళి ముఖం కందగడ్డలా వాచిపోయి, మూలన పడుకున్న రవిని చూడగానే ఆతృతతో దగ్గరికి వచ్చి చూచి జరిగినదంతా తెలుసుకోగానే అతని హృదయంలో వేయి శూలాలుపెట్టి ఒక్కసారి పొడిచి నట్లయింది. వెంటనే "నాయనా, రవీ!" అంటూ ఎత్తుకున్నాడు. అప్పుడే వచ్చిన కల్యాణిని మంచినీళ్ళు తెమ్మని మంచముపై పరుండ బెట్టాడు. కొద్ది నీళ్ళను చల్లగానే మెలకువ వచ్చింది రవికి. గదిలోనుంచి వచ్చిన రాజ్యలక్ష్మిని చూడగానే రామయ్య కళ్ళు కోపంతో ఎరుపెక్కాయి. పళ్ళు పట పట కొరుకుతూ. "రాక్షసీ! ఈ పసివాడ్ని కొట్టటానికి నీకు చేతులెలావచ్చినవే? నిన్ను నరికి పోగులుపెట్టినా పాపంలేదు. ఫోవే!" అంటూ చేయి ఎత్తి "ఫో ఇక్కడినుంచి" అన్నాడు దగ్గరకురాగానే. ఎప్పుడూ చూడని భర్తకోపంచూచి నిజంగానే హడలిపోయి వంటింట్లోకి వెళ్ళింది ఆమె. రామయ్య పగ రుస్తూ రవిదగ్గరకు వచ్చి ఆవేదనతో "బాబూ" అంటూ దగ్గరకు తీసుకొన్నాడు. వెంటనే రవి ఏడుస్తూ "నాన్నా అమ్మను....కొట్టకు కొట్టకు నాన్నా" అన్న మాటలు వినగానే రామయ్య హృదయం ఎలా అయిపోయిన దాని మాటలలో వర్ణించలేము. అతని కంఠము గాద్గదికంగా ఆర్ద్రతతో "బాబూ" అంటూ ఆనంద భాష్పాలు రాలుస్తూ హృదయానికి హత్తుకున్నాడు.

రామయ్య రవిని, కళ్యాణిని వెంటబెట్టుకొని అలా తోటలకు మాటలు చెబుదామని తీసుకెళ్ళాడు. కబుర్లుచెబుతూ భుజాలమీద చేతులువేసి ప్రక్క ప్రక్కన నడిపించుకొని వెళ్ళుతున్నాడు. ఇంకో ఫర్లాంగుదూరంలో తోటలున్నాయనగా అంతవరకు నిశ్చలంగా ఉన్న ఆకాశం ఒక్కసారి మేఘావృతమై కుండపోతగా వడగళ్ళతో వాన కురియసాగింది. వెంటనే రవి, కళ్యాణిని చెరో భుజాలమీద ఎక్కించుకొని తీవ్రంగా నడక సాగించాడు. ముగ్గురినెత్తిమీద వడగండ్లు విపరీతంగా పడుతున్నవి. నిలబడదామన్నా ఎక్కడా చెట్లులేవు. ఎలాగయితేనేం ఇల్లుచేరారు.

నెత్తిమీదపడ్డ వడగండ్ల వలన ప్రొద్దున కొట్టిన

దెబ్బలవలన రవి శరీరబాధ వర్ణనాతీతం. పాపం పసిపిల్లయైన కళ్యాణికూడ అదే అవస్థలో ఉంది. పీటిదేముంది రాత్రికి తగ్గిపోతుం దనుకొన్నాడు రామయ్య.

మర్నాడు ప్రొద్దున చూడగానే ఇద్దరికీ జ్వరం మండిపోతున్నది. భయమేసింది రామయ్యకు. వెంటనే గ్రామంలో ఉన్న ఒకేఒక్క నాటువైద్యుడి దగ్గరికి పరిగెత్తాడు. ఇంటికివచ్చి చేయచూసిన వైద్యుడు అవస్థపడ్డాడు. ఇంగ్లీషు వైద్యంకూడా తెలుసు అతనికి. తన దగ్గర మంచి మాత్ర ఒకటే వుందని ముందు ఎవరికిమ్మంటే వారికిస్తానని చెప్పాడు వైద్యుడు. రామయ్య మనసులో క్షణకాలం ద్వంద్వ యుద్ధం జరిగింది. వెంటనే వ్యధ స్వరంతో "రవి కివ్వండి" అన్నాడు. ఆ మాట విని గుండె బాదు కొంటున్న రాజ్యలక్ష్మిని లోపలికి పొమ్మన్నాడు. ఏమీ చేయలేక, భర్త కోపానికి ఆగలేక అవతలకు వెళ్ళిపోయింది.

రెండో మాత్ర తెమ్మని తన జీతగాణ్ణి పదిమైళ్ళ దూరంలోనున్న టౌనుకు పంపించాడు రామయ్య. ముందు ఏవో రసం త్రాగించి పదినిముషాల తరువాత నీళ్ళు ఇమ్మని రవి తలగడ దగ్గర ఆ మాత్ర కళ్యాణి తలగడ దగ్గర ఇంకేవో నామకః మాత్రపెట్టి వెళ్లాడు వైద్యుడు. వైద్యునితోబాటే రామయ్యకూడా వెళ్ళాడు.

రవికి శరీరం పూర్తిగా వశం తప్పిపోయిందేగాని మనస్సు మాత్రం పని చేస్తూనే ఉంది. జరిగిన సంభాషణ అంతా విన్నాడు. ఆ చిన్నారి హృదయంలో అనేక భావాలు తలదూర్చినవి. "ఇప్పుడు నేను ఈ మాత్ర వేసుకుంటే తొందరగా నయమౌతుందన్న మాట. అయితే, నేను చనిపోయినా ఫరవాలా, నాన్నే నాకోసం ఏడుస్తాడు. చెల్లికి ఏదైనా అయిపోతే అమ్మా నాన్న అంతా హడలిపోతారు. అందుకని ఇప్పుడు నేనేం చెయ్యాలి." అని కొద్దిసేపు ఆలోచించగనే అతని మనస్సులో ఒకభావం తళుక్కుమంది. వెంటనే కొద్దిగా తలయెత్తి చూశాడు. గదిలో ఎవ్వరూలేరు. కళ్యాణి కళ్ళు మూసుకొని ఉంది. ఆమెకి స్పృహ లేనట్లు ఉన్నది. వెంటనే చప్పుడు కాకుండా తన మాత్ర తీసి ప్రక్కనే ఉన్న ఆమె తలగడ ప్రక్కన పెట్టి ఆమె తలగడ ప్రక్కన ఉన్న రెండవ మాత్రను తన తలగడ ప్రక్కన పెట్టు కొన్నాడు. నలుదెసలా చూశాడు. ఎవ్వరూ లేరు. తృప్తిగా పడుకొన్నాడు. కొద్ది నిముషాలలో రామయ్య వైద్యుని సాగనంపివచ్చాడు. వెంటనే ఎవరి తలగడల దగ్గరవున్న మాత్రలను వారి నోటికివేసి మంచి నీళ్ళు ఇచ్చాడు. దగ్గరే పడకలనానుకుని కూర్చుని పరిచర్యలుచేయ సాగాడు.

ఒకగంట గడిచింది; .... రెండూ మూడు.... నాలుగు గడిచింది. కళ్యాణికి జబ్బు తగ్గుముఖం పట్టింది. కాని రవికి మాత్రం తగ్గలేదు. మరల వైద్యుణ్ణి రామయ్య తీసుకువచ్చాడు. అతను పిల్లల నిద్దరిని పరీక్షించి ఆశ్చర్యపోయాడు. సూక్ష్మగ్రాహియైన వైద్యుడు మాత్రలు ఎవరో మార్చారని వెంటనే గ్రహించాడు. వెంటనే రామయ్యను ప్రక్కకు పిలిచి సంగతి చెప్పాడు. వెంటనే రామయ్య కనుబొమ్మలు ముడిపడి,కళ్ళు ఎరుపెక్కాయి.ఇదిభార్య చేసిన పనేనని అతనికి దృఢనమ్మకం కలిగింది. వెంటనే తీవ్రంగా అడుగులు వేస్తూ వంటింట్లో ఏదో చేసుకొంటున్న ఆమెను జుట్టుపట్టి ఈడ్చుకొస్తూ నానా తిట్లు తిడుతూ "పాపీ! నిజం చెప్పు ఏంచేశావ్ మాత్రలు మార్చింది నీవుకాదూ!" అని గద్దించి అడుగుతూ రవి, కళ్యాణుల దగ్గరకు తెచ్చాడు.

రవి ఆదృశ్యం ఒక్క క్షణం చూశాడు. వెంటనే "నాన్నా" అని పిలిచాడు. ఎవరూ వినలేదు. మరల శక్తినంతా కూడదీసుకొని "నాన్నా" అని అరిచాడు. వైద్యుడు విని "రామయ్యా! రవి పిలుస్తున్నాడని" రవి దగ్గరకు తీసుకొని వచ్చాడు. వెంటనేరవి "నాన్నా! అమ్మని కొట్టకండి! అమ్మకు ఏం తెలియదు. అమ్మ చేయలేదు. నేనే మాత్రలు మార్చాను చెల్లికి త్వరగా జ్వరం తగ్గాలని అలాచేశాను. ఆ మాటలువిని ఆ ముగ్గురి హృదయాలు, రవి హృదయౌన్నత్యానికి, త్యాగశీలానికి వారి కళ్ళు చెమ్మగిల్లినవి. తనుముందు కొట్టిన దెబ్బలూ తిట్టినతిట్లు జ్ఞప్తికి రాగా రాజ్యలక్ష్మి హృదయం పశ్చాత్తాపంతో నిలువునా దహించుకు పోయింది. "నాన్న రవి" అంటూ రెండు చేతులతోను పట్టుకొని "ఏమండీ బాబు సంగతి ఏమిటో వెంటనే చూడండి. నా బాబు బ్రతకాలి" అని తొందరపడ సాగింది. ఈ సంఘటనతో అమ్మ చూపిన ఆదరంతో రవి హృదయం పొంగిపోయింది. వైద్యుడు రవి చేయి చూసి తలవూపి ఆత్మ విశ్వాసంతో చిరునవ్వు నవ్వాడు.

# OLD BOYS' REUNION



Fr. T. A. Mathias addresses the Old Boys.

The Gathering





At Lunch



Drama by the Guntur Branch



Old Boys' Annual Reunion ALC January 1968



Old Boys' Unit, Birla Institute of Technology and Science, Pilani

# పరంజ్యోతి

శ్రీ యస్. నరసింహస్వామి,
బి.ఎ. ఆనర్సు (ఆంధ్ర శాఖ)

ఈ పవనాంకురాలు వహియించు 'సువార్తల' వేమి? "రండు !రం
డో! — పశుశాలలో-ప్రజ! శుభోదయమయ్యె అహో! జనైకర
క్షాపరతంత్రజీవను డఖండధరావరణీయశాంతిసం
స్థాపకు డీత"డంచు - దివి దైవతదుందుభి నిస్వనించునా !

2

చిక్కని పైడిముంగురుల చిట్టికిశోరుని పొత్తులందు పే
రక్కున కెత్తి హత్తుకొని హద్దులు మీరిన గారవంబునన్
చెక్కిలి ముద్దులాడి వికసించిన కోర్కెల పుల్కరించు న
మ్మక్కరుణాస్వరూప—మరియావరకన్యక యౌనె! సన్నుతుల్!

3

దేవుని అంకపీఠి సుఖతృప్తి నెటింగిన బాలు డుర్విపై
నీవరజాతుడయ్యె జననీ! మదమత్సరలోభకోపపా
పావిలమైన లోకమున అర్థసుమాభము ధర్మ మీచిరం
జీవిని పెంచుకొమ్ము! సుధ చిందెడి బుగ్గలు కగ్గకుండగన్.

4

అనరా దుగ్రసముగ్రమేదురపయోదాచ్ఛాదనానచ్ఛదు
ర్దినదుర్ధాంతదురంతకాలము లమందీభూతదోషావృతా
వనికిం దోచిన అంశుమాలి సుతుడై వర్ధిల్లు టర్థించునా
జననీవాణి? పవిత్రమైనది సతిజన్మంబు తథ్యంబుగన్.

5

కుంటికురూపిదుర్మతపుకోటుల కందని వెల్గుబాటపై
ఒంటిగ పోవుమన్న నవయోద్ధ! విశాలదిశాంగణంబునన్
మంటలు క్రుంగి చీకటులు మాసి—అదృష్టము కాచి కమ్మగా
పంటకు వచ్చునా వలపు పర్వి—అనశ్వరవిశ్రుతంబుగన్!

★

# భారతదేశము - అధికార భాషాసమస్య

జి. అనిల్ కుమార్
పి. యు. సి. (బై. పి.) డి. నెం. 416

ప్రస్తుతము భారతదేశం ఎదుర్కొనుచున్న పెక్కు సంకట సమస్యలలో భాషా సమస్యయు నొక్కటి. జాతీయ భాషగా నుండుట కర్హమైన భాష ఏది? విశ్వవిద్యాలయములలో నేభాష నుపయోగింపవలెను? ఇయ్యవి మన సమస్యలు. ప్రభుత్వము కార్యకలాపములు జరుపుటకు, ఒక రాష్ట్రము మరియొక రాష్ట్రము చర్చించుటకు, ఆఫీసర్లు ప్రభుత్వమునకు వ్రాయు పత్రములందు నుపయోగించుటకు నుపయుక్తమగు భాష జాతీయభాష. జాతికంతటికి నొక జాతీయభాష యుండుట అత్యావసరము.

జాతీయభాష దేశాభ్యుదయమునకు, సమైక్యతకు, సౌభ్రాతృత్వమునకు నవసరము. ఒక రాష్ట్రము నందలి ప్రజలు, మరొక రాష్ట్రమున నివసించుటకు, ఒక రాష్ట్రము నందలి విద్యార్థులు, వేరొక రాష్ట్రమున పఠించుటకు జాతీయభాష యవసరము. దీని వలన భారత దేశమంతయు ఒక జాతికిచెందిన దేశమే యను భావములవడును.

జాతీయభాష యున్నయెడల, ఒక రాష్ట్రము నుండి, వేరొక రాష్ట్రమునకు ప్రయాణములు పెరుగును. దేశమున వర్తక వ్యాపారాదులభివృద్ధి చెందును, మతసామరస్యమువలెనే భాషా సామరస్యం అత్యావశ్యకము. ఉదాహరణకు నేనాంధ్ర దేశమునకు గాక భారతదేశమునకు చెందుదును అను తత్త్వమలవడును. దేశసమైక్యతకన్న, యొక పౌరునికి కాంక్షితార్థంబేది? దేశాభ్యుదయముకన్న యీ దేశమునకు వాంఛింప దగినదేది? కనుక జాతీయ భాషవలన గల లాభముల నాలోచించి, దేశమునంతటికి నొక యధికారభాష నేర్పరచుట వివేకవంతమైన కార్యమే కాగలదు.

జాతీయ (అధికార) భాష యుండుట లేనియెడల కూపస్థమండూకంబులవోలె జాతీయతా రాహిత్యము సర్వత్రా వ్యాపించి, ప్రాంతీయత్వ మభివృద్ధి చెంది పరస్పర కక్ష అసూయ మొదలగు వానితో నొక రాష్ట్రము వేరొక రాష్ట్రము కలహించుకొని దేశసమైక్యతకు భంగము కలిగింపవచ్చును. ఒక్క రాష్ట్రము ఆహారము, విద్యుచ్ఛక్తి మొదలైనవి లేకపోవుటచే బాధపడుచున్నను దాని ప్రక్క రాష్ట్రము ఆయా రాష్ట్రమునకు సాయమొనర్పక పోవచ్చును. ఒక రాష్ట్రమున నుత్పత్తి చేయబడిన వస్తువులు వేరొక రాష్ట్రమునకు నెగుమతి చేయబడకపోవచ్చును. ఈ విధముగా అంతఃకలహముతో నున్నచో భారత దేశాభ్యుదయమునకు పాటుపడువారెవ్వరు? మాతృదేశ మెట్లభివృద్ధి చెందును? వీటన్నిటిని కూలంకషముగా పరిశీలించినచో, జాతీయ భాష యుండవలెనని తేటతెల్లమగుచున్నది.

వాస్తవమునకు మన దేశమున భాష కత్యధిక ప్రాధాన్య మివ్వబడినది. ఇది అసమంజసము. అనేక దేశములందును పెక్కు భాషలుగలవు కాని ఆయా దేశములలో భాషాయుతమైన యలజడులు లేవు. కారణమేమి? భాషాసమస్యకింత ప్రాధాన్యత యొసంగుటవలననే మన దేశమున అల్లర్లు, విప్లవములు, బెదరింపులు జరుగుటకు కారణమన్న యతిశయోక్తి కానేరదు.

మనమాలోచింపవలసిన విషయములు పెక్కు గలవు. భాష యేల యేర్పడినది? ఆదికాలమున నొక మానవుడు తోటివారితో తన భావముల వ్యక్తపరచుటకై భాష యేర్పరుపబడెను. అంతయేకాని భాషవలన మనిషి ఏర్పడలేదు. మానవునకు భాషకు

గల రక్తసంబంధము పూజ్యము. కనుక యిది మన భాషయని తలచుట యవివేకమే కాగలదు.

ఇపుడు చర్చించినట్లు, జాతీయ భాష కావలెను. అయినచో జాతీయ భాషగా తగిన భాషయేది? మన దేశమున గల పెక్కు ప్రాంతీయ భాషలలో నేదైన యుంచవచ్చునా? లేక అధిక సంఖ్యాకులు నేర్చుకొన్న హిందీ నుంచవలెనా? కాక పరాయి భాష యయ్యు, మనదేశమున శీఘ్రగతిని వ్యాపించినట్టియు, అంతర్జాతీయ భాష యయినట్టి ఆంగ్లంబుండ నర్హమా? నా యుద్దేశ్యానుగుణము ఆంగ్లంబే దేశభాష కావలెను.

మన కనేకభాషలు గలవు. అట్టి యెడల పరాయి భాష యయిన ఆంగ్లమును యధికారభాషగా యుంచుట యేమి? దాని నభ్యసించుటకు చాల వత్సరములు పట్టును. శ్రమయు నధికము. అయినను ఆంగ్లమే అధికార భాషగా నుండవలెననుట యేల? అను ప్రశ్న ఉదయించును. దానికి పెక్కు కారణములు గలవు. అంతర్జాతీయ భాషయే జాతీయ భాషయగుట మిక్కిలి యదృష్టకరమే యని తలంపవలెను. పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి, వాణిజ్యాభివృద్ధి, వైజ్ఞానికాభివృద్ధి ఆదులలో నేనాటి దేశము అన్ని రంగములలోను ముందడుగు వేయుటకు ఆంగ్లభాష అధికారభాషగా నుండవలెను.

ఆంగ్లమధికార భాషయైనచో కలుగు లాభము లెయ్యవి? విశ్వవిద్యాలయములలో బోధనార్హమగు భాష యాంగ్లమేయను విషయము సువిదితము. ఏలయన ప్రస్తుత మాంగ్లమునందే పెక్కు వైజ్ఞానిక గ్రంథములు గలవు. విజ్ఞానమంతయును ఆంగ్లమునందే గలదు. ఆ విజ్ఞానమునంతను మరియే యితర భాషలోనికి ననువాదము చేయుట దుర్లభము కాకున్నను, ఎంతయో కాలమగును. అట్టియెడ దినదిన ప్రవర్ధమానమగు విజ్ఞానము ననువదించుట యసాధ్యము. ఆంగ్లము అంతర్జాతీయ భాష. అట్టి భాష యే దేశీయ భాషయును అయిన, మన దేశీయులు, యొక రాష్ట్రము నుండి వేరొక రాష్ట్రమునకేగాక, మనదేశము నుండి యితర దేశములకు నేగి యచట వసియింపగలరు. దీనివలన దేశీయత్వము పోయి ప్రపంచమంతటను యన్నదమ్ముల మధ్యనుండు బాంధవ్య మేర్పడు నవకాశము గలదు. ఇంతకన్న కోరవలసినదే మున్నది? ఆంగ్లమే యధికార భాష యయినచో, బాల్యమునుండి నాంగ్లము నభ్యసించుకొన్న విద్యార్థులకు శాస్త్రములు నాంగ్లము లందు పఠించుట సులభమగును. ఇంతియేగాక మన దేశమున యధిక సంఖ్యాకుల కాంగ్లము వచ్చును. కాకున్నను ఆంగ్లముకాక మరే యితర భాష యధికారభాషయయినచో, మన దేశమున కొన్ని ప్రాంతములకు యన్యాయము జరుగగలదు. ఆంగ్లము మన దేశీయ భాష యగుచో, మన వర్తక వాణిజ్యము లభివృద్ధి చెంది, యార్థికముగకూడ నభివృద్ధి చెందునవకాశము గలదు.

ఆంగ్లేతర భాష యొండు అధికారభాషయయిన వచ్చు అనర్థములేవి? పైన పేర్కొనినట్లుగాక జాతీయభాష, విద్యాభాష వేరగుటచే ప్రతివిద్యార్థి రెండుభాష లభ్యసింపవలయును. ఇది యధికభారము. ఆంగ్లము అధికారభాష కాకున్నచో మరే భాష యగును? ప్రాంతీయభాష లన్నిటికన్న విశేషంగా వ్యాపించిన హిందీ కావలెనా? అట్లయిన దాక్షిణాత్యుల కదియొక పెద్దఆఘాతము కానేరదా? హిందీని అధికారభాష చేయుట పాక్షికమే కాగలదు. ఒకే తల్లి (భరతమాత) తనయులైన ఉత్తరహిందూ దేశమునకు హిందీ, ఆంగ్లము వచ్చి, దక్షిణహిందూ దేశమునకు ఆంగ్లమేవచ్చి (హిందీయందు అత్యల్పజ్ఞాన మున్నచో), ఆ తల్లి హిందీనే వారిరువురు పలుకవలెనన్న ఎట్లుండునో, యట్లేహిందీని అధికార భాషచేయుటకూడా హిందీ రానివారు హిందీని నేర్చుకొనవలెనుగదా! కనుక హిందీ యుండరాదు. మరే యితర ప్రాంతీయ భాషయును పైన పేర్కొన్న కారణములచే నధికారభాషగానుండుట కనర్హమైనది. పైన చర్చించిన దానికనుగుణముగా ఆంగ్లమే యధికార భాషగా నుండుట కర్హమైనదని వ్యక్తమగుచున్నది.

ప్రభుత్వము కొలది కాలమునకు ముందుగ త్రిభాషా సూత్రమును చట్టముగా రూపొందించినది. దీనివలన దాక్షిణాత్యులు కేంద్రోద్యోగములకు, హిందీ రానియెడల యనర్హులు. ఈ చట్ట ప్రకారము దాక్షిణాత్యులుమూడుభాషలు (ప్రాంతీయభాష, హిందీ, విద్యాభాషగా హిందీ) నేర్చుకొనవలసి యుండగా, ఉత్తర

హిందూ స్థానములోనివారు రెండుభాషలను నేర్చుకొన్నచో సరిపోవును. ఇది యన్యాయము. అసమంజసము. జనసంఘము మొదలగు పార్టీలు ప్రాంతీయతత్త్వముతో హిందీనే యధికార భాషగా నుండవలెనని ఉత్తరహిందూ స్థానమున ప్రచారముచేసి, ప్రజాభిమానము చూరగొనవలెనను తలంపుతో దేశవిచ్ఛిన్నతకు పూనుకొనుట గర్హింపదగినది. ఇట్లే ప్రతి రాజకీయ పార్టీ భాషా సమస్యను స్వప్రయోజనముల కుపయోగించుకొనుట సహింపరానిది.

గురజాడ అప్పారావుగారు పేర్కొన్నట్లు 'దేశమంటే మన్నుకాదని, మనుష్యులని' గుర్తించి 'సొంత లాభము కొంతమాని' దేశాభివృద్ధికి తోడ్పడుట ప్రతివాని కర్తవ్యము. ఇపుడు కొంత త్యజించి ప్రాంతీయ వ్యామోహము విడిచి, ఆంగ్లము నధికార భాషగా నంగీకరించిన, తరతరాల వారికి అది ఉపయోగింప కలదు.

ఇట్టి సంకట పరిస్థితులలో విద్యార్థుల కర్తవ్యమేమిటి? అల్లరుచేసి, ప్రభుత్వ ఆస్తి పేరునున్న తమ యాస్తులకు నిప్పంటించుకొనుట, చెడగొట్టుకొనుట యుక్తమా? అది విద్యార్థులు చేయవలసిన కర్తవ్యముకాదు. ప్రజలచే నెన్నుకొనబడిన ప్రజాప్రతినిధులు, పెద్దలు పరిష్కరింప వలసిన కార్యమది.

అట్లని మౌనము వహించుటయు యుక్తముకాదు. అట్లయిన దాక్షిణాత్యులైన విద్యార్థులు తమ ఆంగ్ల విద్యాభ్యాసానంతరము చేయు పని యేమున్నది? శూన్యము. కనుక తమ భవిష్యత్తును పూలబాటగా మార్చుకొనుటకు వారుతమఅసమ్మతిని తెలియజేయవలదా? తప్పకతెలియజేయవలెను. కాని శాంతియుతముగా తెలియజేయవలెననుటయె మావిన్నపము. శాంతియుతముగా చర్చించి, ప్రభుత్వమునకు అవసరమైనచో, తమ తీవ్ర అసంతృప్తిని వ్యక్తము చేయవలసినదే!

దేశాభ్యుదయమునకు జాతీయత్వముతో, ప్రాంతీయత్వమును విడిచి, స్వార్థ రాహిత్యముతో, తమ తరువాతి తరాలవారి శ్రేయస్సును కాంక్షించి, దేశభాషయని హిందీని దేశ భాషగా యంగీకరింపక, యాంగ్లమునే మన్నించుట దాక్షిణేయులకేగాక, ఉత్తర హిందూస్థానములోని వారికికూడా శ్రేయస్కరము కాగలదు! ప్రభుత్వము ప్రజల కోర్కెను మన్నించి, ప్రస్తుత త్రిభాషా సూత్రమును సవరించి మరల క్రొత్త చట్టమును చేయుట మంచిది!

(మా కళాశాల ఆంధ్ర సారస్వత సమితి నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పొందినది.)



జనని సంస్కృతంబు సకల భాషలకును
దేశభాషలందుఁ దెనుఁగు లెస్స
జగతిఁ దల్లికంటె సౌభాగ్య సంపద
మెచ్చు టాఁడుబిడ్డ మేలుగాదె.

—క్రీడాభిరామము.



Old Boys' Annual Reunion ALC January 1968



Old Boys' Anantapur Unit

# *Outgoing Students*



III B. Sc. MPC Section II

# *"Outgone" Students*



Old Boys' Agricultural College, Bapatla



Old Boys' Kakinada Unit

# పలిత కేశము

శ్రీ అయ్యగారి నరసింహమూర్తి

ప్రోష్యేపి సోమయాజిత్వే నంబిత్వం నైవము ఞ్చతి' అని గీర్వాణములో నొకసూక్తి. ఒకప్పుడొక పూజారిని అందరు 'నంబి' నంబి' యని పిలిచేవారట అలా పిలవడం ఆయనకు సుతరాము ఇష్టం లేదు. వద్దని చెప్పలేడు. ఏ విధముగనైన ఆ పేరును పోగొట్టుకోవాలి యని యనుకున్నాడు. కొంతకాలం యోచన చేసి చివరకు యజ్ఞం చేస్తే తన నందరూ 'సోమయాజి' యని అంటారుగదాయని తలపోసి తన కింతటి ఆలోచన గలిగినందులకు తన బుద్ధిని తానే యభినందించుకొని ఒక మంచి ముహూర్తమున చాల ధనం ఖర్చుపెట్టి ఆర్భాటంగా యజ్ఞాన్ని పరిసమాప్తి చేసినాడు. ఆ రోజునుండి ఆయని నందరు నంబి సోమయాజులని పిలిచేవారట. 'రామేశ్వరం వెళ్ళినా శనేశ్వరం తప్పలేదన్నట్లు 'నంబిత్వాన్ని ఆయన వదలినా పాపం ఆయన నానంబిత్వం వెన్నంటే తిరగడం ప్రారంభించింది. అందుకనే' చేసుకున్నంత వారికి చేసుకున్నంత 'శివ, శివా!' అన్నారు పెద్దలు.

అలాగే మగవారిలో చాలమంది పెరిగి పెద్దవారై పెండ్లిచేసికొని పుత్ర పుత్రికా పౌత్ర దౌహిత్రాదులతో గలకలలాడుతూ 'తాత; తాతయ్యా; తాతగారూ' అని మనుమలు, ముని మనుమలతో పిలిపించుకొని మురిసిపోతూకూడ బయటివారెవరైనా తాతగారని పిలిచినా మీకు షష్ఠిపూర్తి ఎప్పుడండీ 'అని యడిగినా' అగ్గిలంమీద గుగ్గిలంలా', 'అంతరుడగుడా యతే బహిర్వ్యక్తుం నశక్నోతి' అన్న రీతిని లోలోపల మధనపడుతూంటారు. ముసలితనానికి ముందుగా కనపడే చిహ్నం వెంట్రుకలు తెల్లబడడం. ఈ తెలుపుదనాన్ని జనబాహుళ్యానికి కనబడనీయకుండ తాము పడుచువారమని నలుగురు అనుకోవాలనే తాపత్రయంతో రెండుమార్గాల నవలంబిస్తున్నారు ప్రజలు.

నువ్వులలో బియ్యపుగింజ మాదిరిగా తెల్లదనమున్నపుడు మంగలివాని సహాయంతోగాని స్వహస్త విన్యాసాల ద్వారాగాని దానిని తొలగించివేయడం. ఇక ఆ తెలదనం బియ్యంలోనూ గింజ మాదిరైనపుడు రంగువేయడం రెండవ పద్ధతి.

ఆ మధ్య నొకసారి 'హిందూ' పత్రికలో అనేక పరిశోధనలుచేసి 'గ్రేహెయిర్' మీద ఒక వ్యాసం వ్రాశానొక పాశ్చాత్యుడు. దాని సారాంశం 'చిన్నతనంలో వెంట్రుకలు తెల్లబడటం ఒక జబ్బుగాదని అలా ఉండటం అద్భుతమైన తెలివి తేటలకు నిదర్శనమని' గట్టిగా నొక్కి చెప్పాడు. 'శంఖులో పోసింది తీర్థమే' అయినా. పాశ్చాత్యులు చెప్పిన సిద్ధాంతాలు మనకు వేదముల వంటివైనా మానవుని మానసిక దౌర్బల్యంవలన తరతరాలుగా వస్తూన్న జాడ్యం ఒకసారి అమాంతంగా పొమ్మంటే పోవడం చాల కష్టం గనుకనే ఈ నాడీ రంగులకు బజారులో బోలెడంత గిరాకీ యేర్పడింది.

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ముప్పది సంవత్సరముల పిదప (త్రిదశ ప్రాప్త్యనంతరము) తిలతండుల న్యాయముగా గడ్డం నెరవడం ఆరంభిస్తుంది.

ఒక ఊళ్ళో ఒక పెద్ద ఆసామి. ఆ ఆసామికి ముప్పదియైదు సంవత్సరముల వయసున మెల్ల మెల్లగా గడ్డము నెరవడం ఆరంభించింది. అందరు ఎక్కడ తనను 'మీరప్పుడే ముసలవారై పోతున్నారే' అని అంటారనే ఉద్దేశంతో ఇంటివగ్గర ఏకాంతంగా స్వహస్తంతో బాధనుకూడ లెక్కచేయకుండ కొన్ని రోజులు, మంగలి సహాయంతో కొన్నిరోజులు పలిత కేశాల్ని పారద్రోలేవాడు. అయితేనేమి? మేము మీ కంటె శక్తిమంతులము. మాకు శుక్రాచార్యులవారివరం

ఉండంటూ మఱిమఱిల బయటపడేవి. రోజులుగడిచే కొద్దీ వయసుతోఁబాటు బుగ్గలుకూడ సన్న సన్నగా తెల్లబడడం ప్రారంభించినాయి. ఇంక చేసేదేముంది? ఇంతకుముందు రెండు మూడు రోజులకొకపర్యాయం గడ్డం గీయించుకొనే ఆయన ప్రతీకారచర్యబూనినట్టు ప్రతిఉదయం గడ్డం గీయడ మారంభించారు. ఈస్థితికి వచ్చేటప్పటికి ఆయనకు నలుగురు పిల్లలట. అందుపై యిద్దరకు పెండ్లి అయి, వారికికూడ సంతానం కలిగింది. ఆ పిల్లలాయనను 'తాత! తాత!' అని పిలుస్తూంటే 'పెద్దవారి కేకవచన ప్రయోగం చేయకూడ'దని, 'తాతగార'ని, 'తాతయ్యగారూ' అని పిలవాలంటూ అలా పిలిపించుకొనేవారు. ఆపిలుపులకాయన ఆనంద పరవశులై పోయేవారుకూడ.

ముందుగా ఒక విషయం చెప్పడం మరిచాను. మరేమనుకోకండి! వృద్ధుల బుద్ధులు సంచలించునని గదా భారతవచనము, అదే యిక్కడ జరిగింది. ఆయన నూనూగుమీసాల ప్రాయంనుండీ బొద్దింక మీసాలవలె నోటికి ముక్కుకు అడ్డం వచ్చినంత మేరకు పొడవును కత్తెరకేరవేసే వారేగాని ఒక నాడుకూడ మీసంపై ఒక వెంట్రుకనుగూడ సమూలంగా నూడదీసిన వారుకారు. రెండుచెంపలు మెరుపుఁదీఁగలయ్యేసరికి మేం మాత్రం తక్కువేమిటన్నట్టుల కొద్దికొద్దిగా మీసాలుకూడఁ దెల్లఁబడఁజొచ్చినాయి. ఇక్కడకూడ అరసున్న లేమిటని విసుపోవడంగాని, విసుక్కోవడంగాని చేయకండి. కొంచెం జాగ్రత్తగాఁ బరిశీలనచేస్తే అరసున్నల నిండుదనం మీకే అవగతమవుతుంది, ఆనందపడతారు గూడ. నాటినుంచీ ఆయన గడ్డానికి చేసిన చికిత్సనే మీసాలకుకూడ చేయ నారంభించినారు. కృష్ణపక్షంలో చంద్రుడు క్షీణించినట్టుగా రోజులు గడిచేసరికి తుమ్మెదరెక్కలవంటి మీసం కాస్త మూతినుండి తప్పుకుంది. ఆ ప్రాంతం 'సిసివాలీలా' తయారైంది. (రంగులు వేసుకోవడంఆయనకు ఇష్టంలేకకాఁబోలు ఈపని చేశారు). తుమ్మెద రెక్కలవలె నున్న మీసానికి సంపఁగి దరిచేరినట్లయింది. ఇక్కడీ ఉపమానానికి ఒక ప్రత్యేకత వుంది. దాని నందలు గమనించి గ్రహించాలి కూడ. ఆయన ముక్కు సంపఁగి పూవంత అందంగా ఉండక పోయినా ఆ రేకంత దళసరి గలిగి పొడుగ్గా మాత్రం ఉంటుంది.

ఆసామి యనేకమైన మూలికలతో తయారుచేయబడ్డ తైలాలను వాడతారు గనుక నిన్న మొన్నటి వఱకు తలను గురించిన బాధలేక పోయింది. మీసాని కెప్పుడైతే స్థానం పోయిందో అప్పుడే తలచుట్టు నెఱవడం ప్రారంభమైంది. తన కోపమే తన శత్రువు అని గదా విద్వాంసుల పలుకు. ఏ విషయమైతే గుట్టుగా ఉంచాలని ప్రయత్నిస్తామో ఆ విషయం బయటపడితే సాధారణంగా ఆగ్రహం వస్తుంది ఎవరికైనా. అయితే యిది యెవరూబయట పెట్టిన విషయం గాదు. కాలమే చేస్తోంది. రూపం లేని వ్యక్తుల మీద పగ సాధించట మెట్లా? భగభగ మండే హాలాహలాన్ని ఏదో రకంగా చల్లార్చుకొని మానవుడు సంతోషాన్ని పొందుతాడు. అద్దం పట్టుకుంటే చాలు ఏదో వేదన! అందుచేత ఆసామి నాలుగైదు రోజులకొక పర్యాయం స్నానానికి ముందు అద్దంలో కనబడినంత భాగం దొడ్డిలో పనికిరాని మొక్కలను, పొలాల్లో కలుపుమొక్కలను పెరికి పారవేసినట్లుగా శ్రావణంతో కష్టానికోర్చి అవతల పారవేసేవారు. నెఱుపు ఎక్కువ కావడంతో కందిపిలకను గీసినట్టుగా వారానికి రెండుసార్లు మంగలివానిచే రిబ్బనంత వెడల్పున చుట్టునున్నగా గీయించేవారు.

పూర్వాచారంగల వైష్ణవులు బ్రాహ్మణులు నడినెత్తిమీద పిలకకు సరిపడునంత జుట్టుంచనిచ్చినట్టుగా ఈయన తలపైన నడిమిభాగం (అనగా బ్రహ్మరంధ్రస్థానం) ముక్కాలౌడుం కాయంతమేర పూర్తిగా నెరసిపోవడంచేత ఆసామి దెబ్బతగిలితేగాని, కురుపులు వేస్తేగాని కట్టుకట్టుట కనువుగా ఆ భాగంలో జుట్టును తీసివేసినట్టుగా ఆమేర కాయన నున్నగా గీయించుకుంటారు. మిగిలిన భాగంలో అక్కడక్కడ వెంట్రుకలు కనబడుతున్నా వాని పరిమాణంమాత్రం తగ్గించిగాని, మీసాలకు పట్టిన గతిమాత్రం ఇంకా పట్టలేదు. జుట్టు సంపూర్ణంగా తీయించి గుండుచేయిస్తే అందానికి లోపమనో లేక మనుమలు, మునిమనుమలు "గుండు గుండు గుమ్మంకాయుండు, మళ్ళీవస్తానుండు, మా బాబోసాయుండు" అనిగాని లేక గుండు తాతయ్యగారంటారనో మరే శంకతోనో యింతవరకు వారాపనినిమాత్రం చేయలేదు. ఇకముందుచేస్తారో లేకపోతే వటువులకుపంచశిఖలుపెట్టినట్టుగాశిఖలరూపంలో ఉంచుతారో ఇంకా తెలియరాదు. వారి కార్యాలన్నీ

ఫలితాన్నిబట్టి 'యిది' అని నిర్ణయింప వలసినదేకాని భావనచేయడం సాధ్యంకాదు. నాకేకాదు 'వికటకవి'గా ప్రసిద్ధికెక్కిన 'రామకృష్ణుడు' కూడ ఈ విషయంలో తప్పులో కాలువేస్తాడంటే మీరాగ్రహించుకోరాదు.

వారి కరువది సంవత్సరములు నిండి యిప్పటి కైదు సంవత్సరములైంది. 'అయ్యా! మీరు షష్ఠిపూర్తి యెప్పుడు చేసుకుంటారని యెవరైనా అడిగితే ముసిముసిగా నవ్వుతూ 'నాకప్పుడే యేం షష్ఠిపూర్తండీ! మా ఆఖరాడికి ఇంకా మొన్ననేగదా! పదహేను దాటింది' అంటారు చిన్న పిల్లలవలె. ఈ విషయాన్నే యిద్దరు వ్యక్తులు (వారికి చిరపరిచితులు) భిన్న భిన్న సంవత్సరాలలో అడిగినపుడు ఇద్దరితోకూడ 'నాకేబదియైదేగదండీ' అని అన్నారు. వెనుకటికొక అబ్బాయి వరుసగా రెండు సంవత్సరాలు ఇంటర్వ్యూకు వెళ్ళినాడుట. అక్కడ పరీక్షాధికారులలో ఒకాయనే రెండుసార్లు తారసిల్లినాడట. మొదటిదఫా, 'నీ కెన్నేళ్ళబ్బాయి' అని అడిగితే ఇరువది రెండు అన్నాడుట. మరోదఫా వచ్చినపుడు అడిగితే అప్పుడు కూడ 'ఇరువదిరెండే' అన్నాడుట అపుడాయన నిరుడు ఇరువదిరెండు ఈయేడాదీ ఇరువదిరెండు 'అంటున్నావేమిట'ని ప్రశ్నిస్తే 'మీబోటి పెద్దల దగ్గర అబద్ధమెలా ఆడేది? అదీగాక నాకు ఒకే రసన (నాలుక) ఒకేమాట. మాటమార్చి చెప్పటం నా స్వభావానికి విరుద్ధం' అన్నాడుట బహుశః వీరుకూడ ఆ వుద్దేశంతోనే అలా అని ఉంటారు. (ఒక్క వయసు చెప్పేటప్పుడు మాత్రమే సుమండీ.)

మానవులు ఏళ్ళుదాటినా, శరీరంలో అందులో ముఖ్యంగా ముఖంలో కాలం తీసుకొని వచ్చే మార్పు తప్పకుండా కొట్టవచ్చినట్టు కనబడుతుంది. ఎవరు పేరుపెట్టి చెప్పవలసిన పనిలేదు. అద్దం ముందొక పర్యాయం నుంచుని ముఖం చూచుకుంటే మన అంతరాత్మ మనకా విషయం బోధిస్తుంది. ఏబది యేండ్లు పైబడ్డవారు తలకు, మీసాలకు (ఉన్నవారు) రంగులు వేసికొని తిరిగినంతమాత్రాన వారినెవరూ పడుచువారని అనరు ఇది కేవలం 'పిల్లి కళ్ళుమూసుకొని పాలు త్రాగుతూ ఎవరు చూడడంలేదని' యనుకోవడం వంటిదే. కనుకనే మనవారు చతుర్విధ పురుషార్థాలను చెప్పి యిట్టి పిచ్చిచేష్టలకు లోనుగాకుండా ఉండడం కొరకు ఆయా దశలలో **ఆయా** పురుషార్థములను నెరవేర్చినట్లయితే యైహికాముష్మికములు రెండు మానవుడు పొందగలుగుతాడని చెప్పినారు. (యౌవనే విషయైషిణాం, వార్ధకే మునివృత్తీనాం, యోగేనాన్తే **తనుత్యజాం**).

ఒక విషయం గమనిస్తేచాలు. ప్రతి ఏడు సంవత్సరములకు ప్రతి మానవునిలో శారీరకంగాను మానసికంగాను గూడ మార్పు వస్తుంది. ఈ మార్పు అడ్డగిస్తే అడ్డుపడేది కాదు. వృద్ధులకు శరీరం ముడతలు పడినా తలపూర్తిగా నెరసినాకూడ చూడడానికి వారి శరీరాలు చాల అందంగా కనబడతాయి. వయసుకుతగిన ప్రకృతి సిద్ధమయిన అలంకరణ చూడముచ్చటగా ఉంటుంది.

కాలంకాని కాలంలో ఏదైనా ప్రాప్తిస్తే రంగులు మొదలైన వానితో బాధపడితే అదొక రకంగా ఉంటుంది గాని, వయసు మళ్ళి జీవితంలో కావలసినవి నెరవేరికూడ లేనిపోని తాపత్రయాలకు లోనై అందవిహీనంగా తయారవడం ఎంత అవివేకమో ఊహించండి. క్రొత్తలో మీసం తీసివేస్తేనే కొంత అవకరంగా ఉంటుంది. తల పూర్తిగా గుండు చేయించినా లేక ఉన్నదున్నట్లు ఉన్నా బాగుంటుంది గాని, పేలుతిన్న తలలాగానో, వేసవిముందు గోదావరిలో మేటవేసిన ప్రదేశములలాగో తలను తయారు చేస్తే చూడడానికెంత అవకరంగా ఉంటుందో చెప్పవలసిన పనిలేదు.

ఇటువంటి వారిని చూచే కాబోలు వయసు మళ్ళినా శారీరక పటుత్వం తగ్గినా వాంఛలు మాత్రం ఎప్పుడు యౌవన దశలోనే ఉంటాయని మన గీర్వాణములో ఏనాడో చెప్పినారు. నేటివారి ఆంగ్లభాషా వ్యామోహంవలె ముసలి వారికీ పడుచుదనపు వ్యామోహం ఎందుకో? మనుషులలో, నడతలోనేగాక ఆపాదమస్తకం ముసలితనమును వ్యక్తం చేస్తూంటే అటు మీసాలకు, ఇటు తలకు రంగు పులుముకున్నా తిరిగియౌవనం ప్రాప్తిస్తుందా! వెర్రిపిచ్చిగాని ఊరకే అన్నారా మన పెద్దలు 'ముసలి వారికి పిల్లచేష్టలుంటాయని'.

# చెప్పండి చూద్దాం!

పి. శేషశాయి

P. U. C.

(1) ఒక గడియారము ఒక గంట నుండి 6 గంటలు కొట్టుటకు పట్టిన కాలము 5 సెకనులయిన, ఒక గంటనుండి 12 గంటలు కొట్టుటకు పట్టిన కాలమెంత ?

జవాబు : 11 సెకన్లు

(2) ఒక గజము పొడవు, ఒక గజము వెడల్పుగల గుడ్డ ఖరీదు 1 రూ॥ అయిన అర్ధగజము పొడవు, అర్ధగజము వెడల్పుగల గుడ్డఖరీదెంత ?

జవాబు : పావులా. (0-25 పై.)

(3) ఒక్కొక్క వరుసకు 4 చొ॥న 10 మొక్కలను 5 వరుసలలో నెట్లు ఉంచవలెను. పటములో చూపుము.

జవాబు :



(4) Prove that, 15 - 6 = TEN

జవాబు :




వీనినుండి 6 గీతలు (2, 3, 4, 9, 11, 13) ను తీసివేసిన "TEN" మిగులును.

(5) A and B are born to the same father and mother. A is the brother of B, but B is not the brother of A. what is the relationship between them ?

ANS : B is the sister of A.



Old Boys in Hyderabad, with Fr. T. A. Mathias

## FAREWELL

*I have got my leave. Bid me farewell,*
*my brothers! I bow to you all and*
*take my departure.*
*Here I give back the keys of my door –*
*and I give up all claims to my house.*
*I only ask for last kind words from you.*
*We were neighbours for long, but I*
*received more than I could give. Now*
*the day has dawned and the lamp*
*that lit my dark corner is out. A*
*summons has come and I am ready*
*for my journey.*

— *Rabindranath Tagore*
*"Gitanjali"*





... *Where a lamp burns in the temple of art*

*( V. Muralidhar & K. B. H. )*

# దివ్య రేఖ

శ్రీ కాపూరి పూర్ణచంద్రరావు,
ఎం. ఎ., బి. ఒ. ఎల్., ఆంధ్ర శాఖ.

1. శ్రీకరమైన ఆత్మపద చింతన సేయఁగనీని రాగరో
షాకర మానసంబున మహాత్తర శాంతగుణంబు నింపి వా
సాకులతం దపోనిరతి నంతముజేసి ముముక్షులైన వా
రీకృతిఁజూడ నర్హులు జయింప భవ ప్రతిబంధకావళిన్ !

* * *

2. ఆకసమందు సూర్యుఁడు నిరంతరమున్ బ్రభలీనుచుండ మే
ఘాకులమై తమస్సు విరియంబడునట్లుగ నాత్మతత్త్వమున్
జేకురనీక అడ్డమయి నిల్చిన దజ్ఞత దానిఁ బుచ్చగా
నే కనిపించు నాత్మజవినిర్మల నిత్య సుఖ ప్రదీధితుల !

* * *

3. మద మోహంబులు ద్వేషరాగములు కామ క్రోధ సంఘంబులం
దుదయంబయ్యెఁ బ్రపంచ మియ్యది సదా యున్నట్లు భాసించు నె
మ్మది నజ్ఞానము గప్పియుండ నది యేమాత్రమ్ము లేకున్నచో
నిది మాయంబగు స్వప్నరాజ్యసమమై, యుష్టార్థకద్యోతమై !

* * *

4. అమల సువర్ణమొండె వివిధాభరణాకృతి దృశ్యమానమై
అమరిన రీతి భావనుల యల్లికలో వివిధ స్వరూప లో
కము స్ఫురియించు చున్నదిః నగల్కరగించిన స్వర్ణరూపమే
కమె కనిపించు నట్టులు జగంబు చెడంగ నొకండె నిష్ణవా!

* * *

5. అవకాశాన ఘటంబులన్నిలుప నాయా భాండ మధ్యంబులం
దవకాశంబు పృథగ్విభాగముఁబు వేరై తోచు చందంబునన్
వివిధోపాధి గతాత్మ భావమొకడై వేర్వేరుగాఁదోఁచుఁదా
జీవరన్ సచ్చిదఖండభావపరమశ్రీఁజెంది రాజిల్లెడున్ !

* * *

6. తెలియఁగలాఁడ నేననెడి తెల్వి లభించుఁ బరాత్మ కాంతిరే
ఖలు ప్రసరించి దీపథవికాసము నొందఁగ మానసంబునన్
బలుకులవేల ? బుద్ధికి మనంబునకుం దలపింప శ[illegible] తా
నలవడ దాత్మజాత కిరణావళి తోడుగ గూడియుండకన్

* * *

7. తనకుఁ దానుగ నాత్మ పొల్గొనదు క్రియల
బుద్ధియెఱుఁగదు తనకుఁ దాబోధనంబు
వెంటినడుమ నాత్మ ప్రభారేఖ తనరు
జీవమను పేర వ్యక్తియై వెలుగునదియు.

* * *

8. శేముషీమానసేంద్రియ స్నిగ్ధమగుచు
దేహయంత్రము తానన్నియూహఁజేసి
జీవమన్నది భ్రమచేత పొవృచుంటి
మాయమంటి వింటుంటి నంచునుదలంచు !

* * *

9. తలపఘటాది వస్తు సముదాయము దీపపుఁ గాంతులందునన్
వెలయఁగఁజాలునెట్టులో ! మనీషయు మానస మింద్రియంబులున్
వెలయఁగఁజాలునట్లె ; ప్రభవించిన ఆత్మ మరీచివీచికా
వలి ; ప్రకృతి స్వభావ జడభావ విముక్త విశేషభావనన్

* * *

10. కాదు మనస్సు నేను మతికాదు మనీషయునేను దేహమేఁ
గాదు దశేంద్రియంబులును గానను పద్ధతి దేహభాగముల్
భేదముగాఁదలంచుచు చలింపకముందున కూహసేయ ని
ర్వాదముగాఁ బరాత్పర విభాగము తానయి వెల్గునెవ్వడున్

* * *

★



Hockey – Inter Collegiate and Zonal Winners

Basket ball – Inter Collegiate runners-up





Kho-kho – Inter Collegiate Winners



Cricket – Inter Collegiate and Zonal Champions



Volley ball Inter collegiate Champions.



College Captains and Vice-captains.

# భారతదేశము - అధికారభాషాసమస్య

కె. శ్రీధరరావు

పి. యు. సి. డి. నెం. 180

ఆధునిక కాలమున నుజ్వలమైన విజ్ఞాన సంస్కృతులతో నభ్యుదయ బాటను పురోగమించుచున్న ప్రపంచమునం దేదేశమైన నగ్రస్థానము వహింప వలెనన్న, నా దేశము వైజ్ఞానికముగా, సాంస్కృతికముగా నన్ని రంగములందు, తన సహజ సంస్కృతి ఉట్టిపడునటు గణనీయమైన పురోభివృద్ధి సాధింపవలెను. దేశ సుసంపన్నమునకు, పురోభివృద్ధికి ప్రజల విజ్ఞాన, వివేకములు, ముఖ్యముగా ప్రజల సమైక్యత యత్యంతావశ్యకము. అత్యంత ప్రాధాన్యత గల దేశ సమైక్యతా కార్యమందు దేశ జాతీయభాషకు లేక అధికార భాషకు ప్రాముఖ్యమైన పాత్ర గలదు.

మనుష్యజన్మము భువిపై నుద్భవమైన నాటినుండి మనుష్యుడు సాంఘిక జీవిగనే ప్రవర్తిల్లుచు, తన యభిప్రాయములను, భావనలను తన తోటి మానవులకు 'భాష' యను సాధనము ద్వారా వ్యక్తము చేయుచు జీవనయాత్ర గడుపుచున్నాడు. మానవుని పురోభివృద్ధికి, సాంఘిక గౌరవమునకు 'భాష' యత్యంత యుపయోగము. ఆ విధముగనే నొక దేశమునకు గూడ యేకైక భాషయొకటి యుండుట సమంజసము. జాతీయ భాషలేక దేశ యధికార భాషకు నిర్దిష్టమైన నిర్వచనం లేకపోయినను, దేశమునందలి వివిధ ప్రాంతీయులు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుకొనునట్టియు, దేశము నందు వివిధ వర్తక వ్యాపారము లందుపయోగింపబడునదియు, ప్రభుత్వ కార్యకలాపము లందుపయోగింపబడునదియగు భాషను జాతీయ భాష లేక దేశ యధికార భాషగా పేర్కొనవచ్చును.

నేడు సంపూర్ణ స్వాతంత్ర్యము నముపార్జించిన భారత దేశమునందును నొక యధికార భాష యావశ్యకమై యున్నది. భారతదేశమునకు స్వాతంత్ర్యము సిద్ధింపగనే దేశాభిమానము, స్వాతంత్ర్య పిపాస హృదయములలో నుర్రూతలూగుచున్న దేశ నాయకులు స్వజాతీయ భాషయైన 'హిందీ'ని అధికార భాషగా యొనర్ప సంసిద్ధులై, రాజ్యాంగమున అధికార భాష స్థానమున 'హిందీ భాష'ను లిఖించిరి. కాని నాడును, నేడును దక్షిణ భారతీయులు మనదేశ నాయకుల యధికార భాషా వైఖరిపట్ల విముఖత్వము జూపుచున్నారు. నేడు దక్షిణ భారతీయుల విముఖత్వము అత్యంత తీవ్రమై యనేక క్లిష్టతర సమస్యలతో సతమతమగుచున్న భారతదేశమునందు ప్రధాన సమస్యగా అధికార భాషాసమస్య స్థానము నాక్రమించినది.

ప్రాచీన భారత చరిత్ర పుటల తిరుగవేసిన, దేశమున కంతటను యధికార భాషగా ఏ భాషయునుండినట్లు కాన్పించదు. ప్రాచీన భారతము చిన్న చిన్న రాజ్యములుగా విభజింపబడి యుండుటవలన, నాడు ఏకైక భాషగా దేనిని ఉపయోగించి యుండరు. అందుచేతనే దేశైక్యత గూడ క్షీణించి, దేశము విదేశీయుల చేతుల పాలైనది కాబోలు! కాని యాంగ్ల పరిపాలనాకాలమున నాంగ్లము జాతీయ భాషగా వ్యవహరింపబడినది. దేశమున చాలామంది ప్రజల కాంగ్లము పరిచయమై, దేశైక్యతనందు విశేషమైన పాత్ర వహించినది. కాని స్వాతంత్ర్యము సిద్ధించిన తర్వాత రాజ్యాంగమున హిందీ భాష నధికార భాషగా చిత్రించిరి. నాడు దక్షిణ భారతమున కల్లోలము చెలరేగగా, నాటి దేశ ప్రధాన మంత్రియైన పండిట్ జవహర్‌లాల్ గారు దక్షిణ

భారతీయులకు భాషా విషయమున ఏ విధమైన లోపము, అన్యాయము జరుగకుండునట్లు వాగ్దానము గావించిరి. హిందీ భాషను పదిహేను సంవత్సరముల యనంతరము (అనగా 1965నుండి) దేశమున ప్రవేశపెట్టుటకు నిశ్చయించిరి. కాని 1965 ఫిబ్రవరి యందుగూడ హిందీకివ్యతిరేకముగా భీషణమైనయుద్యమములు చెలరేగగా, నాటి ప్రధానమంత్రి యైన లాల్ బహాదూర్ శాస్త్రీగారు నెహ్రూగారివలె దక్షిణ భారతీయులకు హామీ నిచ్చిరి. కాని 1967వ సంవత్సరమున హిందీని యధికార భాషగా ఒనర్చుటకు బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టగా దేశమున ఉత్తర దక్షిణ ప్రాంతములందు విపరీతమైన యాందోళనలు చెలరేగినవి. నిజముగ అత్యంత ప్రాముఖ్యము నీయవలసిన సమస్య లనేకములుండగ భారత ప్రభుత్వము, ప్రజలు భాషాసమస్యయందు జోక్యము కల్గించుకొను టత్యంత విచారకరము.

నేడు ప్రతి రాష్ట్రము తమ ప్రాంతీయభాషను రాష్ట్ర అధికార భాషగను, హిందీని దేశభాషగను గుర్తించునట్లు శాసనము గావింపబడినది. హిందీభాష తెలియని రాష్ట్రములందు, రాష్ట్రము, రాష్ట్రముమధ్య కార్యకలాపముల కొరకు కొంత కాలము వరకును సంధానభాషగా ఆంగ్లము నుపయోగింపవలెను. ఈ చట్ట మాంగ్లభాషా వ్యతిరేకులైన ఉత్తర భారతీయులకును, హిందీ భాష వ్యతిరేకులైన దక్షిణ భారతీయులకు నత్యంత అసంతృప్తి కరముగ రూపొందె. భారతదేశము ఉత్తర, దక్షిణ భారత దేశములుగా విభజింప బడునాయను సందేహము కలుగునట్లు దౌర్జన్యకాండలు జరుగుచున్నవి. నేటి దేశ పరిస్థితులు చక్కబడవలెననిన భాషా సమస్య వెంటనే శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరింపబడవలసియున్నది.

మన ప్రభుత్వము హిందీని దేశభాషగా నొనర్చుటకు ముఖ్య కారణము హిందీ భారతదేశమున నన్నియే యితర భాషలతో పోల్చి చూచినను వాటికంటే యెక్కువైన ప్రాంతములో వ్యవహరింపబడుచున్నది. మరియు హిందీ భాష స్వజాతీయ భాష. సంపూర్ణ స్వాతంత్ర్య దేశమైన భారతదేశము స్వజాతీయభాషనురాజభాషగా ఒనర్చుటయుచితము. హిందీ భాష చాల తేలికయైనభాష. హిందీ తెలియని దక్షిణ భారతీయులైనను చాలసులభముగ నేర్చుకొనగలభాష. హిందీని దేశభాషగానొనర్చిన స్వజాతీయ భాషయను యుద్దేశ్యముతో దేశ ప్రజలందైక్యతవృద్ధి నొందును, భారతదేశముగూడ తన సహజభాషయు, సంస్కృతులతో ఇతర దేశముల గౌరవప్రాప్యమగును.

కాని హిందీని దేశభాషగా ఒనర్చిన పెక్కునష్టములుగూడ గలవు. దేశము సుసంపన్నమై, యభివృద్ధి సాధింపవలెనన్న ప్రపంచ దేశములతో ననేక సంబంధ బాంధవ్యము లేర్పరచుకొనవలెను. ప్రపంచ భాషగాని హిందీభాష యందుల కనర్హము. నూటయాబది సంవత్సరములుగా ఆంగ్ల భాషను రాజభాషగా స్వీకరించుచున్న భారతదేశము, నేడు ఒక్కసారిగా హిందీ భాషను దేశ భాషగా నొనర్చి కార్యకలాపములు సాగించుట వలన దేశీయాభివృద్ధి కుంటుపడు నవకాశముగలదు. ముఖ్యముగా నేడు దక్షిణ భారతదేశమున హిందీభాష వ్యతిరేకముగ ఘోరకృత్యములు జరుగుచున్నవి. దక్షిణ భారతీయులు హిందీని రాజభాషగా ఒనర్చుట కించుకగూడ నంగీకరింపక, యవసరమైన, పెద్ద విప్లవమును సాధించుటకే సిద్ధముగ నున్నారు.

ఆంగ్ల భాషను దేశభాషగా ఒనర్చుట వలన కలుగు లాభములను పరిశీలించిన, ముఖ్యముగా ఆంగ్లము ప్రపంచ భాషయగుటవలన దేశ పురోభివృద్ధికి మిక్కిలి తోడ్పడగలదు. మనదేశ స్వాతంత్ర్య పోరాటమునందు ప్రజల సమైక్యతయందు ప్రధాన పాత్రను వహించినదియు నాంగ్లమే. నిజముగా పరిశీలించిన దేశము నందలి యుత్తర, దక్షిణ ప్రాంతీయులకుగూడ మిగుల పరిచితమైనది. మన దేశమున పునరుజ్జీవనము కల్గించి నదియు నాంగ్లమే.

కాని, ఆంగ్ల భాషను దేశ భాషగా నొనర్చిన యుత్తర భారతీయులు దేశ విభజనకై సంసిద్ధులుగా నున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఉత్తర, దక్షిణ భారతీయులకు సంతృప్తికర మగునట్లుగా మరియొక భాషనేదైన ప్రవేశపెట్టవలసినబాధ్యత ప్రభుత్వముది.

సంస్కృతము అందులకు సర్వ విధముల యర్హమై యున్నది. భారత దేశ ప్రాచీనమైన యుజ్జ్వలమైన యౌన్నత్యమునకు కారణము సంస్కృతము. సంస్కృతమునకు భారత దేశము పుట్టినిల్లు. సంస్కృత వాఙ్మయమత్యంత విశాలమైనది. ఆంగ్లము వలె శాస్త్ర పరిశోధనల గావించుట కత్యంతము వీలైనది. హిందీ, తెలుగు, అరవము మొదలగు భాషలన్నియు సంస్కృతమునుండి యుద్భవించినవియే. గాన సంస్కృత మభ్యసించుట కత్యంత కష్టముకాదు.

అందుచే ప్రజా ప్రభుత్వమైన మనదేశము శాంతియుతముగ భాషా సమస్యను పరిష్కరింపవలసి యున్నది. ప్రజల ప్రభుత్వము సమ్మతిసహకారముతో హిందీ, యాంగ్లము, సంస్కృతమును దేశ భాషగా ఒనర్చుటకు గల యవకాశములను పరిశీలించి, మొక నాటి భారత యసమాన తేజో వికాసమునకు కారణమైన సంస్కృతము నధికారభాషగా నొనర్చి, దేశ సమైక్యత కవిఘ్నమైన భంగము గల్గకుండ, దేశ సర్వతోభివృద్ధి ప్రపంచ మానవుల కల్యాణమును నెరవేర్పగలరని నాయాకాంక్ష. నేటియువంటి పరిస్థితులందు మన యుత్తమ భారత నాయకుడైన లాల్ బహాదూర్ శాస్త్రిగారి పలుకులను స్మరించుట యత్యంత శ్రేయోదాయకము :

"....భారత దేశ కీర్తి ప్రతిష్ఠలను, స్వాతంత్ర్యమును కాపాడవలసిన వివిధ ప్రాంతీయులమైన దేశాభిమానులము. దేశ క్లిష్ట సమస్యల పట్ల సమైక్యంగా శాంతి సహజీవన పద్ధతులలో పరిష్కరించే యేకైక జాతీయులం."

( వ్యాస రచన పోటీలో ద్వితీయ బహుమతి పొందినది )

విద్య యొసఁగును వినయంబు వినయమునను
బడయు పాత్రత పాత్రత వలనధనము
ధనము వలనను ధర్మంబు దానివలన
నైహికాముష్మికసుఖంబు లందు నరుఁడు

— చిన్నయ సూరి

* * *

రాజుల్ మత్తులు వారిసేవ నరకప్రాయంబు వారిచ్చు నం
భోజాక్షీచతురంతయానతురగీభూషాదు లాత్మవ్యథా
బీజంబుల్ తదపేక్ష చాలుఁ బరితృప్తిం బొందితిన్ జ్ఞానల
క్ష్మీజాగ్రత్పరిణామ మిమ్ము దయతో శ్రీకాళహస్తీశ్వరా !

— ధూర్జటి

# సుభాషితనిధి

గ్రహీత:
శ్రీ యస్. నరసింహస్వామి,
బి. ఏ. (ఆనర్సు)

ఒరు లేయవి యొనరించిన
నరవర! యప్రియము తన మనంబున కగుఁదా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్

* * *

పరుల ధనమునకు విద్యా
పరిణతికిం దేజమునకు బలమునకు మనం
బెరియఁగ నసహ్యపడు న
న్నరుఁడు దెవులు లేని వేదనంబడు నధిపా!

* * *

ధనమును విద్యయు వంశం
బును దుర్మతులకు మదంబుఁ బొనరించును స
జ్జనులైనవారి కడఁకువ
యును వినయము నివియు తెచ్చు నుర్వీనాథా!

* * *

చెల్లియుండియు సైరణసేయు నతఁడు
పేదవడియును నర్థికిఁ బ్రియముతోడఁ
దనకుఁగల భంగి నిచ్చునతండుఁ బుణ్య
పురుషులని చెప్పి రార్యులు బుధవరేణ్య!

* * *

ఎదిరికి హితమును బ్రియమును
మది కింపును గాఁగఁ బలుకు మాటలు పెక్కై
యొదవినను సెన్నయటుగా
కిది యది యన కూరకునికి యెంతయు నొప్పున్

— (తిక్కన)

* * *

పరదూషణములు సేయక
దరిద్రు లగు వారియందు దయగలిగి ఆప
త్పర పీడితులకు దిక్కై
పరఁగెడు పురుషుండు సుగుణబంధుఁడు డెందున

— (మా న స)

* * *

ఏ భయంబుల నెచ్చోట నెనయు లేదు
నరున కెప్పుడు విద్యా ధనంబ ధనము
చోర బాధాదికము చేతఁ జూఱవోవు
ధనము ధనమౌనె యెన్ని చందములఁ దలఁప

— (శ్రీనాథుడు)

* * *

జరయు మృతియు లేని జనునట్లు ప్రాజ్ఞుండు
ధనము విద్యఁ గూర్ప దలఁపవలయు
ధర్మ మాచరింపఁదగు మృత్యుచేఁ దల
వట్టి యీడ్వఁబడిన వాఁడుఁబోలె

* * *

పరువంబు కలిమి దొరతన
మరయమి యనునట్టి వీనియందొకఁ డొకఁడే
పొరయించు ననర్థము నాఁ
బరఁగినచో నాల్గుఁ జెప్పవలయునె చెపుమా

— (చిన్నయసూరి)

* * *

తమకార్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థప్రాపకుల్ సజ్జనుల్
దమ కార్యంబు ఘటించుచున్ బరహితార్థ వ్యాపృతుల్ మధ్యముల్
దమకై యన్యహితార్థ ఘాతుకజనుల్ దైత్యుల్ వృథాన్యార్థ భం
గము గావించెడు వార లెవ్వరో యెఱుంగన్ శక్యమే యెరికిన్

— (ఏనుగు లక్ష్మణకవి)

***

జయన్తి తే సుకృతినో
రససిద్ధాః కవీశ్వరాః
నాస్తి తేషాం యశఃకాయే
జరామరణజం భయమ్.

# लाल बहादुर 'शास्त्री'

बि. दिनकर
.U C. (C. B. Z)

देश भक्ति का पाठ
जिसने हमें पढाया है;
जिसने अपने कार्यों से
देश का भविष्य बनाया है

सबको सन्तुष्ट बनाया है
जिसने विजय ज्योति जलाकर भारत में
जो भारत का लाल है
जो भारत का वीर है ।

जो कांटों में पैदा होकर भी
भारत का प्रधान बना है;
सत्य, प्रेम और साहस से,
जिसने वैरी को भगाया है ।

जिसने कष्ट बदल दिये सुख में
वैरी को ललकारने[1] में;
जो बहादुर कहलाया ।
वही लाल भारत का "शास्त्री" है

---

# गान्धी जयन्ती

सि. के. वाचस्पति
बी. काम. प्रथमवर्ष

अक्टोबर दो को भारत में
बापू ने अवतार लिया।
सत्य, अहिंसा, दया, प्रेम का ही
केवल उपदेश दिया॥

चरखा लेकर गान्धीजी ने
किया देश का है उद्धार।
सत्याग्रह से ली आजादी
गूँज उठा तब जय-जयकार॥

उठो मनायें पुण्य जयन्ती
सत्य प्रेम का भाव उठे।
जय-जय के नारों से देखो
अंबर धरती गूँज उठे॥

बोलेंगे हम सदा सत्य ही
नहीं द्वेष करें।
हिंसा और बुरे कामों से
जीवन में हम सदा डरें॥

# वसन्त

यम. शिवरामकृष्ण
III B. Sc. M. P. C. T,

आने लगा वसंत अभी अभी
गाने लगी कोकिल अभी अभी
लहराने लगे खेत अभी अभी
मुस्कुराने लगी प्रकृति अभी अभी ॥

घूँघट खोलने लगीं कलियाँ अभी
हर फूल से भौंरा ढोले अभी अभी
बौराने लगे रसाल अभी अभी
गाने लगे कवि कण्ठ अभी अभी ॥

आया नव जीवन का प्रतीक वसन्त
आया नवीन सन्देश लिये है वसन्त
आया रंजित उषा लेके प्यारा वसन्त
आया मिट्टी को सोना बनाने वसन्त ॥

टेसू, पलास, अनार खिलने लगे
बेला, गुलाबी, चमेली मुस्कुराने लगे
मधूक पुष्प भी हवा में नाचने लगे
लोग सभी वसन्तोत्सव मनाने लगे ॥

---

# अणु शक्ति

पी. वी. शेषशार्यी
बी. काम. तृतीय वर्ष

आधुनिक युग विज्ञान का युग है। विज्ञान के द्वारा यातायात के साधनों का आविष्कार किया गया है। विज्ञान का एक महत्वपूर्ण आविष्कार अणुशक्ति है। यह मानव जाति के लिए विज्ञान का वरदान है। संसार ने पहली बार इस अणुशक्ति की करतूत तब देखी जब 6 आगस्त 1945 को अमेरिका ने हिरोषिमा और नागसाकी नगरों पर अणुबम फेंककर उन दोनों नगरों का ध्वंस कर दिया था।

आखिर यह अणु क्या है और इस में इतनी शक्ति कैसे आयी है? अणु का मतलब है "कण"। अणु से महाशक्ति की उत्पत्ति हो रही है। ये अणु हर जगह पाये जाते हैं। हमारे शरीर में, भोजन में, कपडो में, यहाँ तक कि साँस में भी यह अणु है। धीरे-धीरे अणुशक्ति का रहस्य संसार के दूसरे शक्तिशाली राज्यों को भी मालूम हो गया! इस शक्ति के द्वारा राज्यों को भी मालूम हो गया। इस शक्ति के द्वारा हिमालय जैसे अभेध्य और दुर्गम पर्वत मालाओं को भेद कर गमन के योग्य बना सकते है। इस बम के प्रयोग भी प्रशांत महासागर में कभी-कभी हो रहे हैं।

हाँ, अणुशक्ति के द्वारा कई अनर्थ भी हैं। हम जानते हैं कि पिछले महायुद्ध में जपान के हिरोशिमा पर जब अमेरिका ने अणुबम फेंका था तो लाखों व्यक्ति मारे गये। किंतु इस दुनिया को बनाना और मिटाना मनुष्य में है। इसके लिए विज्ञान को दोषी ठहराना भूल है। दोष है मनुष्य का, जो मानव से देवता बनने का प्रयत्न छोडकर दानव बनने की कोशिश कर रहा है।

---

# क्या आप जानते हैं

सेकरण कर्ता -

कंभपाटि लक्ष्मीनरसिंहा राव

2 बी. एस. सी.

### खून के लाल कण —

खून की एक बून्द में पचास लाख हैं। रेक आदमी में तीन लीटर का खून है। इस में पन्द्रह लाख करोड (1500000000000) लाल कण हैं। अगर इन सबको एक के बाद दूसरा रखते जाय उन की लंबाई दस लाख पाँच हजार (10,5000) किलोमीटर होगी। इस से भूमि की तीन बार परिक्रमा हो सकती है।

### बहुत सांद्र पदार्थ —

सिरियस नामक नक्षत्र की एक सापेक्ष सांद्रता 60,000 है। अर्थात् इसका एक घन सेंटीमीटर का वजन 60 किलोग्राम होता है। परमाणु में न्यूटान, प्रोटान, एलेक्ट्रान आदि होते हैं। ये बहुत छोटे हैं। लेकिन इनके बीच में दूर के बिना रख सकें तो उसका एक सेंटमीटर का वजन एक करोड टन का होगा।

### बडे नक्षत्र —

आद्रा या बेटेलजियस नामक नक्षत्र सूरज से चार करोड गुने बडा है। और 3200 गुने प्रकाशवान है। अगस्त्य नक्षत्र सूरज से अस्सीहजार प्रकाशवान है।

करोडों नक्षत्रों का एक नक्षत्र परिवार बनता है। हमारा नक्षत्र परिवार आकाश गंगा है। इस में 2,00,00,00,00,000 ($2\times10^{11}$) तारे हैं। एक तरफ से दूसरी तरफ तक इसकी दूरी 9,00,000 कांति वर्ष (लगभग 9,46,08,00,00,00,00,00,000 किलोमीटर है)।

# हिन्दी

अ. हनुमय्या

पी. यू. सी.

भारत बहुत बडा देश है। इस में कई प्रांत है। हर एक प्रान्त की अपनी प्रांतीय भाषा है। प्रांतीय भाषाओं का अपना विशिष्ट साहित्य एवं संस्कृति है। भारत की 14 मुख्य भाषाएँ है। संस्कृत भारत की अति प्राचीन भाषा है। यही भारतीय भाषाओं का आधार है। उर्दू एक खिचडी है। यह किसी प्रांत की खास भाषा नहीं है। उत्तर के सभी प्रांतों में तथा आन्ध्र प्रदेश में संस्कृत और उर्दू को हम नहीं गिन रहे है। इन दोनों का प्रभाव हिन्दी पर विद्यमान है। अन्य भाषाएं प्रांतीय भाषाएँ हैं। हिन्दी प्रादेशिक भाषा भी है।

आधुनिक काल में भारत की राज-भाषा अंग्रेजी है। मुगल काल में फारसी इस जगह पर थी। पर फारसी और अंग्रेजी कभी राष्ट्र-भाषा का स्थान न ले सकीं। "केवल राजभाषाएँ थीं और अंग्रेजी अभी तक हैं। भारत में तीन तरहकी भाषाएँ स्थित हैं। राज भाषा, राष्ट्र-भाषा और प्रांतीय भाषा साहित्यक भाषा है। हिन्दी भी साहित्यक भाषा है। तेलुगु, कन्नड, मलयालम, तमिल, बंगाली, मराठी, आदि भाषाओं की अपनी विशिष्ट संस्कृति तथा साहित्य है। पर ये भारतीय भाषाएं हैं। भारतीय भाषाओं में एवं साहित्यों में एकता है, पर मूल में पार्थक्य हैं। एकता में अनेक रूपता बरावर छिपी रहती है। इन सभी भाषाओं का विकास और पारस्परिक सहयोग देश की चेतना के विकास के लिये तथा भारत में एकता की भावना को स्थिर रखने के लिये आवश्यक है। भारत की एकता को सुदृढ रखने के लिये वह आवश्यक है कि संपूर्ण देश में एक ऐसी भाषा भी हो जिसे सब भारतीय समझ सकें। इस से भारत के विभिन्न भागों का एक दूसरे से साँस्कृतिक और सामाजिक आदान-प्रदान सीधे रूप में होगा।

"एक राष्ट्र-भाषा हिंदी हो,
एक हृदय हो भारत जननी ॥"

अंग्रजी अखिल भारतीय भाषा का स्थान नहीं ले सकती। वह पराई भाषा है। भारतीय जीवन एवं संस्कृति की स्पष्ट छाप उस में नहीं झलकती। यह सच है कि अंग्रजी साहित्य सुसंपन्न भाषा है। इस देश पर लगभग 150 बरस शासन में करते रहने पर भी केवल चार प्रतिशत भारतीय उसे सीख चुके हैं। भारत समाजवादी गणतन्त्र राज्य है। इस में इसका महत्व कम हो रहा है।

हिन्दी भारत की राष्ट्र-भाषा है। यह करीब एक हजार वर्षों से विकसित होती आ रही है। उसे ऐतिहासिक एकत्व की देन प्राप्त है। राष्ट्र-भाषा करोडों जनता की वाणी है। इस पर प्राचीन भारतीय संस्कृति का स्पष्ट प्रभाव है। इसे बीस करोड से ज्यादा लोग बोल रहे हैं। दो तिहाई भारतीय जनता इसे समझ सकती है। इसकी शब्द-राशि अनन्त है। इसका साहित्त सबल सुदीर्घ एवं लोक रंजक है। इसकी लिपि सुन्दर लोकप्रिय, आसान तथा यथा संभव वैज्ञानिक है।

भारत के संविधाब के अनुसार इस देश में 14 राष्ट्रीय भाषाएँ हैं और देव नागरी लिपि में योग्यता प्रचलन पर निर्भर हैं। प्रचलन के कारण योग्यता बढती है। सरकारी कारोबार में हिन्दी का व्यवहार धीरे-धीरे होना चाहिये। देश में अंग्रेजी का स्थान भारतीय भाषाएँ लेती जायँगी। प्रत्येक राज्य की मातृभाषा उस राज्य में शिक्षा का माध्यम बनेगी। हिंदी पर भारतीय भाषाओं का प्रभाव पडता है। हिंदी पुष्ट बनती जा रही है।

अभी तक भारत की राजभाषा अंग्रेजी है। यह निश्चय है कि अखिल भारतीय राज-भाषा के रूप में उसका स्थान नागरी लिपि में हिन्दी लेगी। विदेशों से संधि कानून निर्माण दूतावासों से पत्र व्यवहार, सुप्रीम कोर्ट का काम काज, सरकारी खरीते तथा दफ्तरी काम-ये सब हिन्दी में होंगे। यह परिवर्तन धीरे-धीरे इस ढंग से होना चाहिये कि कहीं किसी तरह की असुविधा उत्पन्न न हो। इस दृष्टि से 1965 ते बाद भी भारतीय राज-भाषा के रूप में हिन्दी के साथ साथ अंग्रेजी का व्यवहार जारी है।